ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్

: fb.com/vaartha Digital

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

30-5-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 118 పేజీలు: 10+4 వెల: 6.50

పిఒకె ప్రజలు మనవాళ్లే.. గ్రేట్ ఇండియా మా సంకల్పం -రక్షణ మంత్రి రాజ్‌నాథ్ 5


ప్రెసిడెంట్ ట్రంప్‌నకు న్యూయార్క్ కోర్టు షాక్

## ఉత్తమ చిత్రం కల్కి

## ఉత్తమ నటుడు అల్లు అర్జున్

### ఉత్తమ నటి నివేదా థామస్








### గద్దర్ (2024) అవార్డులను ప్రకటించిన తెలంగాణ ప్రభుత్వం

**హైదరాబాద్, మే 29, ప్రభాతవార్త:** తెలంగాణలో సినీ అవార్డుల వేడుక స్టార్ట్ అయ్యింది. చిత్ర పరిశ్రమకు సంబంధించి గద్దర్ అవార్డులను ప్రకటించారు. 2024 సంవత్సరానికి గాను సినీ రంగంలోని వివిధ విభాగాలకు సంబంధించి హైదరాబాద్ మసాబ్ ట్యాంక్ లోని సమాచార భవన్‌లో గద్దర్ అవార్డుల జ్యూరీ ఛైర్ పర్సన్, సీనియర్ నటి జయసుధ తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ దిల్ రాజుతో కలిసి గురువారం అవార్డుల జాబితాను ప్రకటించారు. ఇవి గద్దర్ పేరుపై >>2

ఉత్తమ మొదటి చిత్రం: కల్కి
ఉత్తమ రెండో చిత్రం: పొట్టేల్
ఉత్తమ మూడవ చిత్రం: లక్కీ భాస్కర్
ఉత్తమ నటుడు: అల్లు అర్జున్
ఉత్తమ నటి: నివేదా థామస్
ఉత్తమ దర్శకుడు: నాగ్ అశ్విన్



### మా సైన్యం మేల్కొనేలోపే భారత్ మాపై విరుచుకు పడింది

పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్

**బాకు(అజర్‌బైజాన్), మే 29:** పాకిస్తాన్, పివోకేల్లో భారత సైన్యంచేసిన దాడులకు ప్రతిదాడులుచేయాలని మా సైన్యం మేలుకునేలోపే భారత్ బ్రహ్మోస్ క్షిపణులతో కీలక సైనిక స్థావరాలే లక్ష్యంగా >>2

## సొంతపార్టీ వాళ్లే ఓడించారు..



వెన్నుపోటు నా లక్షణం కాదు

కెసిఆర్ మాత్రమే నాకు నాయకుడు

ట్విట్టర్‌కి మాత్రమే పరిమితం కావొద్దు..

వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పనులు చేయండి

కెటిఆర్ టార్గెట్‌గా కవిత సంచలన వ్యాఖ్యలు!

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే29:** బిఆర్‌ఎస్‌లో సంక్షోభం ప్రారంభమైంది. బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌పై ఆ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్రగా విరుచుకుపడ్డారు. ఏది ఉన్నా తాను సూటిగానే మాట్లాడతానని స్పష్టం చేస్తూ తాను వెన్నుపోటు రాజకీయాలు చేయనని పేర్కొన్నారు. తాను అంతర్గతంగా ఇచ్చిన ఫీడ్‌బ్యాక్ ఎలా లీకైందని ప్రశ్నించారు. కట్టడి చేయమంటే పెయిడ్ సోషల్ మీడియాలో విమర్శిస్తున్నారని మండిపడ్డారు. ఈ మేరకు గురువారం మీడియా చిట్‌చాట్‌లో ఆమె సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను కెసిఆర్ లాగే నేనున ఏదైనా సూటీగానే మాట్లాడతానని, తిక్క తిక్కగానే ఉంటానని తెలిపారు. పార్టీని నడిపించే సత్తా మీకు >>2

# దేశభద్రత విషయంలో రాజకీయాలా?

ఇందిరా గాంధీని మోడీ స్ఫూర్తిగా తీసుకోవాలి

యుద్ధం చేయాలంటే ధైర్యం, యుద్ధతంత్రం తెలిసుండాలి

కాంగ్రెస్ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తే.. చతికిల పడిన బిజెపి

భారతీయుల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెడతారా?

జైహింద్ ర్యాలీలో కేంద్రంపై సిఎం రేవంత్ ఘాటు విమర్శలు




బాచుపల్లిలో గురువారం నిర్వహించిన జైహింద్ ర్యాలీలో సిఎం రేవంత్, మంత్రులు ఉత్తమ్, పొన్నం, శ్రీధర్‌బాబు, పిసిసి చీఫ్ మహేష్ కుమార్, విజయశాంతి తదితరులు



బాచుపల్లి సభలో మాట్లాడుతున్న సిఎం రేవంత్

**హైదరాబాద్ (దుండిగల్, నిజాంపేట), మే 29 ప్రభాతవార్త:** దేశభద్రత విషయంలో రాజకీయాలకు చోటు లేకుండా అందరం ఏకమవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఆపరేషన్ సింధూర్‌ను భారత సైన్యం విజయవంతంగా నిర్వహించిదన్నారు. రాజకీయాలకు అతీతంగా ఆపరేషన్ సింధూర్‌కు సంపూర్ణ మద్దతు తెలిపామన్నారు. ఎఐసిసి పిలుపు మేరకు టిపిసిసి ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బాచుపల్లిలో జైహింద్ ర్యాలీ >>2

## నకిలీ విత్తన విక్రేతలపై కొరడా

జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

జిల్లా అధికారులతో డిప్యూటీ సిఎం భట్టి, మంత్రులు కోమటిరెడ్డి, తుమ్మల, పొంగులేటి

**ఖమ్మం, బ్యూరో, ప్రభాతవార్త:** జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని డిప్యూటీ సిఎం మల్లు భట్టి వక్రమార్క పిలుపునిచ్చారు. తెలంగాణ కోసం ప్రజలు వీరోచితంగా పోరాడి సాధించుకున్నారని అందుకే రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాలు, పట్టణాలు, జిల్లా కేంద్రాలు, నగరాలలో ఈ వేడుకలను పండుగలా నిర్వహించాలన్నారు. గురువారం ఖమ్మం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా అధికారులతో సమీక్షా సమావేశాన్ని డిప్యూటీ సిఎం మల్లు భట్టి వక్రమార్క, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జ్ మంత్రి, రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు, రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం ఎంపి రామసహాయం రఘురాం రెడ్డి, ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలోని ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు, జిల్లా కలెక్టర్లతో కలిసి సమీక్షించారు.ఈ సమీక్ష లో డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. నకిలీ విత్తనాలు అమ్మేవారి పై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. నకిలీ విత్తనాల కారణంగా రైతులు పెట్టే లక్షల రూపాయల పెట్టుబడి, వారి కష్టం వృధా అవుతుందని అన్నారు. నకిలీ విత్తనాలు అరికట్టేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి అవసరమైన సహకారం తీసుకోవాలని డిప్యూటీ సీఎం తెలిపారు. నకిలీ విత్తనాలు అమ్మే వారికి పుట్టగతులు లేకుండా చేయాలని పేర్కొన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలో రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు చేసి రైతులకు చెల్లింపులు కూడా పూర్తి చేశామన్నారు. 5 లక్షల రూపాయలతో పేదలకు ఇండ్లు కట్టించే పథకం దేశంలో ఎక్కడా లేదని, ఒకేసారి 3 వేల 500 ఇండ్లు మంజూరు చేయడం చాలా సాహసోపేతమైన నిర్ణయమని తెలిపారు. 22 వేల 500 కోట్లతో 4 లక్షల 50 వేల ఇండ్లు ప్రభుత్వం మంజూరు చేస్తుందని, లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తి పారదర్శకంగా జరగాలని అన్నారు. మనిషికి భూమికి ఉన్న అనుబంధం గత ప్రభుత్వం ధరణి పేరుతో చాలా ఇబ్బందులకు గురిచేసిందని అన్నారు. భూ భారతి చట్టంతో ప్రజలకు ఉన్న భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం తెలిపారు. ప్రజలకు భూ భారతి చట్టంపై అవగాహన కల్పిస్తూ మండలాల్లో అవగాహన >>2




గురువారం ఖమ్మంలో అధికారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న డి.సిఎం భట్టి

చిక్కుల్లో కమల్.. బెంగళూరులో కేసు నమోదు 5



### ఫోన్‌ట్యాపింగ్ కేసు: మూడు రోజుల్లో భారత్ రావాలి

ప్రభాకర్ రావును ఆదేశించిన సుప్రీంకోర్టు

తాత్కాలిక ముందస్తు బెయిల్ మంజూరు చేసిన ధర్మాసనం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే29:** తెలంగాణలో తీవ్ర సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన ఆరోపణలు ఎదుర్కొంటున్న ఐపీఎస్ అధికారి, రాష్ట్ర ఇంటెలిజెన్స్ బ్యూరో (ఎస్ఐబీ) మాజీ చీఫ్ టి. ప్రభాకర్ రావుకు సుప్రీంకోర్టులో గురువారం స్వల్ప ఊరట లభించింది. ఈ కేసులో ఏ1 నిందితుడిగా ఉన్న ఆయన దాఖలు చేసుకున్న ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం, ఆయనకు తాత్కాలికంగా ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. జస్టిస్ బి.వి. నాగరత్న, జస్టిస్ సతీష్ చంద్ర శర్మలతో కూడిన ధర్మాసనం ఈ మేరకు >>2

## వరి సాగులో తెలంగాణ నెం. 1

అర్హులైన పేదలకే ఇందిరమ్మ ఇళ్లు

ఉమ్మడి కరీంనగర్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

పెండింగ్ ప్రాజెక్టులు సత్వరమే పూర్తి: మంత్రి ఉత్తమ్

ఉమ్మడి కరీంనగర్ జిల్లా కలెక్టర్లతో సమీక్షలో పాల్గొన్న మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం



కరీంనగర్‌లో గురువారం జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి ఉత్తమ్. చిత్రంలో మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ తదితరులు

**కరీంనగర్,ప్రభాతవార్త:** గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనూ పండని విధంగా అత్యధికంగా దేశ చరిత్రలోనే తెలంగాణ వరి సాగులో నంబర్ వన్ గా నిలిచిందని రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి, కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. కాళేశ్వరం, సుందిళ్ల, అన్నారం,మేడిగడ్డ బ్యారేజీలో నుంచి చుక్క నీరు రాకున్నా అధికారుల సహకారం ప్రభుత్వం చేపట్టిన పకడ్బందీ చర్యల వల్ల అత్యధికంగా వరి సాగైందన్నారు. ప్రజా సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాలను పకడ్బందీగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్లు, భూభారతి, ధాన్యం కొనుగోలు, వానాకాలం పంటల >>2



## ప్రభుత్వ బడుల్లో యేటా తగ్గుతున్న విద్యార్థులు!



2021లో 30 లక్షల మంది ఉండగా.. 2024లో 26 లక్షలకు పడిపోయింది

ఉచిత మధ్యాహ్న భోజనం, ఫ్రీ బుక్స్, యూనిఫామ్స్ ఇస్తున్నా తగ్గుతున్న వైనం

శిక్షణ పొందిన ఉపాధ్యాయులున్నా ప్రభుత్వ బడులకు రాని పిల్లలు

ఫీజులు ఎక్కువ ఉంటున్నప్పటికీ ప్రైవేటులోనే చేరుతున్న విద్యార్థులు

**హైదరాబాద్, మే 29, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఏడాది కేడాది విద్యార్థుల సంఖ్య తగ్గుతూ వస్తోంది. గత 11 ఏళ్లుగా ప్రభుత్వ బడుల్లో చేరుతున్న విద్యార్థులు తగ్గుతూ వస్తుండటం ఆందోళన కలిగిస్తోంది. గత మూడేళ్లల్లో చూసుకుంటే 2021లో 30 లక్షల మంది చేరగా.. అదికాస్త 2024 నాటికి అదికాస్త 26 లక్షలకి పడిపోయింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల కోసంసంక్షేమ పథకాలను ఎన్నింటిని అమలు చేస్తున్నప్పటికీ గవర్నమెంట్ స్కూల్స్‌లో చేరడానికి సుముఖత చూపడం లేదు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ స్కూల్స్ సుమారు 30వేల వరకు ఉండగా వాటిలో 26 లక్షల మంది చేరితే.. అదే ప్రైవేటులో మాత్రం 10వేల పాఠశాలలు ఉంటే వాటిల్లో మాత్రం ఏకంగా 34 లక్షల మంది చేరారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులందరికీ ప్రభుత్వం ఉచిత మధ్యాహ్న భోజనం అమలు చేస్తోంది. అందులోనూ సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనాన్ని అందిస్తున్న రాష్ట్ర సర్కార్ వారంలో మూడుసార్లు కోడిగుడ్డును సైతం అందిస్తోంది. మధ్యాహ్న భోజనంతోపాటు విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలను >>2

## దేశాభివృద్ధిలో బెంగాల్‌కూ భాగస్వామ్యం

రాష్ట్రంలో పలు ప్రాజెక్టులను ప్రారంభించిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,మే 29:** అభివృద్ధిచెందిన దేశంగా భారత్ శరవేగంగా రూపాంతరం చెందుతోందని, బెంగాల్ భాగస్వామ్యం కూడా ఇందుకు అత్యవసరమని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. ఈ లక్ష్యంతోనే కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి మౌలికవసరులు సమకూర్చడంలో పెట్టుబడులు కీలక పాత్రపోషిస్తాయన్నారు. బెంగాల్ అభివృద్ధి భారత్ భవిష్యత్తుకు దిక్సూచి వంటిదన్నారు. నగరంలో సిటీగ్యాస్ పంపిణ ఈప్రాజెక్టు >>2



అలీపుర్దువార్‌లో సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేస్తున్న ప్రధాని మోడీ



మాజీ ప్రధాన మంత్రి చౌదరి చరణ్ సింగ్ వర్ధంతి సందర్భంగా న్యూఢిల్లీలో గురువారం కిసాన్ ఘాట్ వద్ద నివాళులర్పిస్తున్న ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్

## నకిలీ విత్తన విక్రేతలపై కొరడా

>> కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. సమీక్ష లో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జ్ మంత్రి, రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖల మంత్రివర్యులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. నకిలీ విత్తనాలపై తీసుకుంటున్న చర్యలు వెంటనే పత్రికలు, మీడియా ద్వారా ప్రజలకు తెలియజేయాలని అన్నారు. పైలెట్ ప్రాజెక్టు క్రింద మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులను ర్యాండమ్ గా చెక్ చేయాలని, అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇళ్లు చేరాలని మంత్రి సూచించారు. సమీక్షలో వ్యవసాయ, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఎరువులు, విత్తనాల కొరత రాకుండా జిల్లాలో పటిష్టమైన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత కలెక్టర్లపై ఉంటుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ అసైన్మెంట్ భూములలో పొజిషన్ లో ఉన్న నిరుపేదలకు పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వ ఆలోచన ఉందని, వీటికి సంబంధించి ప్రతిపాదనలు ఉంటే సమర్పించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పెట్టుబడి సొమ్ము లేకపోతే మహిళా సంఘాల ద్వారా రుణాలు మంజూరు చేయాలని మంత్రి తెలిపారు. జూన్ 10 లోపు పైలెట్ ప్రాజెక్టు క్రింద మంజూరు చేసిన ఇండ్లు గ్రౌండింగ్ పూర్తి కావాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు కోసం అవసరమైన ఇసుక లబ్దిదారులకు టోకెన్ ద్వారా ఉచితంగా అందించాలని అన్నారు. ఈ సమావేశంలో కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాఘమయితో పాటు ఉమ్మడి జిల్లా కలెక్టర్లు ముజమ్మిల్ ఖాన్, జితేష్ వి పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

## యేటా తగ్గుతున్న విద్యార్థులు!

>> అందిస్తోంది. వాటికితోడు గత రెండేళ్లుగా ఉచితంగా నోటుబుక్స్‌ను కూడా అందిస్తోంది. ఇవే కాకుండా గవర్నమెంట్ స్కూల్స్‌లో చదివే విద్యార్థులకు ప్రతి ఏడాది రెండు జతల యూనిఫామ్స్ అందిస్తోంది. అయినప్పటికీ విద్యార్థులు ప్రభుత్వ స్కూల్స్ కాకుండా.. ప్రైవేటు స్కూల్స్‌లోనే ఎక్కువ మంది చేరుతున్నారు. రాష్ట్రంలో కొనసాగుతున్న ప్రభుత్వ బడుల్లో శిక్షణ పొందిన ఉపాధ్యాయులు కొనసాగుతున్నారు. అయినప్పటికీ ప్రభుత్వ బడులకు రావడానికి విద్యార్థులు ఇష్టపడటం లేదు. రాష్ట్రంలో ఉన్న 10వేల ప్రైవేటు పాఠశాలల్లో తర్ఫీదుపొందిన అధ్యాపకులు లేకపోయినప్పటికీ అక్కడ చేరడానికే విద్యార్థులు ఇష్ట పడుతున్నారు తప్ప.. సర్కార్ బడుల వైపు చూడటం లేదు. ప్రైవేటు పాఠశాలలు ఇష్టానుసారంగా ఫీజులను వసూలు చేస్తున్నప్పటికీ.. అక్కడ సరైన సౌకర్యాలు కల్పించకపోయినప్పటికీ.. ప్రైవేటు స్కూల్స్‌లో తమ పిల్లలను చేర్పించడానికి తల్లిదండ్రులు చేర్పించడానికి చూస్తున్నారు. తప్ప ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించడానికి ముందుకు రావడం లేదు. ప్రతి ఏడాది ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచుకోవడం కోసం పాఠశాల విద్య శాఖ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. అయినప్పటికీ ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకంతో చేరడానికి విద్యార్థులు రావడం లేదు. ప్రభుత్వ స్కూల్స్‌లో ఇంగ్లీష్ మీడియం లేకపోవడంతో చేరడం లేదని భావించిన సర్కార్.. గవర్నమెంట్ స్కూల్స్‌లో ఇంగ్లీష్ మీడియంను ప్రారంభించారు. ఇంగ్లీష్ మీడియను ప్రారంభించిన తరువాత కూడా విద్యార్థుల సంఖ్యలో తేడా లేదు. ప్రభుత్వం చెబుతున్న లెక్కల ప్రకారం ప్రభుత్వ స్కూల్స్‌లో చదివే విద్యార్థిపై ఏడాదికి రూ. లక్ష ఖర్చు చేస్తున్నట్టు చెబుతోంది. అయితే ఇంత ఖర్చు చేసి ఉచితంగా మధ్యాహ్నం పౌష్టిక భోజనం అందిస్తూ, ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోటుబుక్స్, యూనిఫామ్‌లు అందిస్తున్నప్పటికీ ఎందుకు విద్యార్థులు చేరడం లేదనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అదే ప్రైవేటు పాఠశాలల్లో 1వ తరగతి రూ. 50వేల నుంచి 10వ తరగతి వరకు వచ్చే సరికి కొన్ని కార్పొరేట్ రెసిడెన్షియల్ స్కూల్స్‌లో రూ. 2 లక్షల వరకు ఫీజులు వసూలు చేస్తున్నాయి.. ఇంటర్నేషనల్ స్కూల్స్‌లో అయితే ఎల్‌కేజీకి లక్షల్లో ఫీజులు వసూలు చేస్తుండగా.. అక్కడ విద్యార్థులు చేరుతున్నారు తప్ప.. ఉచితంగా విద్యను అందిస్తూ సొంత భవనాల్లో కొనసాగుతున్న ప్రభుత్వ స్కూల్స్‌లో మాత్రం విద్యార్థులు చేరడానికి ఇష్ట పడటం లేదు. 2020-21 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ స్కూల్స్‌లో 30,154 ఉండగా వాటిలో 30,78,189 మంది విద్యార్థులు చేరారు. అదే సంవత్సరంలో ప్రైవేటు పాఠశాలలు 11,238 ఉంటే వాటిలో 28,67,895 మంది చేరారు. ఇక 2022-23 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ స్కూల్స్ 30,178 ఉంటే వాటిలో 28,80,809 మంది చేరగా.. 10,478 ప్రైవేటు స్కూల్స్‌లో 30,17,877 మంది చేరారు. 2023-24లో 30,143 ప్రభుత్వ పాఠశాలల్లో 26,36,630 మంది చేరగా.. ప్రైవేటులో ఉన్న 10,832 స్కూల్స్‌లో 34,05,430 మంది చేరారు. ఇక 2024 -25 విద్యా సంవత్సరంలో రాష్ట్రంలో ఉన్న 30,143 ప్రభుత్వ పాఠశాలల్లో 26 లక్షల మంది చేరితే.. ప్రైవేటులోని 10వేల స్కూల్స్‌లో 36 లక్షల మంది చేరారు.

## భారత్ మాపై విరుచుకుపడింది

>> దాడులుచేసిందని ప్రధాని షెహబాజ్‌షరీఫ్ అంగీకరించారు. వాస్తవానికి మే 10వతేదీ తెల్లవారుజామున భారత్‌పై దాడులుచేసేందుకు తమయసైన్యం సిద్ధం అయిందని, అంతలోపే భారత క్షిపణులు మా స్థావరాలపై విరుచుకుపడ్డాయన్నారు. భారత్ దాడులను ధీటుగా తిప్పికొట్టాలని ముందురోజు రాత్రే నిర్ణయించుకున్నామని, పదో తేదీ తెల్లవారుజామున ప్రార్థనలు ముగిసిన వెంటనే 4.30 గంటలకు దాడులుచేసేందుకు మాసైన్యం సిద్ధపడిందని కానీ మా ప్రణాళిక అమలుకు కొన్ని గంటలముందే బ్రహ్మోస్ క్షిపణులతో భారత్ విరుచుకుపడిందని పాక్‌ప్రధాని అన్నారు. రావల్పిండి ఎయిర్‌పోర్టుసహా అనేక కీలకప్రాంతాలే లక్ష్యంగా దాడులుచేసిందని అన్నారు. అజర్‌బైజాన్ పర్యటనలో భాగంగా ఒక కార్యక్రమంలో ప్రసంగించిన షరీఫ్‌దాడుల ప్రణాళిక గురించి ఆర్మీచీఫ్‌మునీర్ తనకు ముందస్తుగానే తెలియజేసారని చెప్పారు. భారత దూకుడుతత్వం ఘర్షణను మరింతపెంచిందని షరీఫ్ విమర్శించారు. భారత్ దాడులుచేస్తే దేశాన్ని రక్షించుకోవడం తప్పితే మరో మార్గం లేదన్నారు. కాల్పుల విరమణకు ఆర్మీచీఫ్ మునీర్ సలహా ఇచ్చారని, ఈ ఘర్షణ మరింత ముదరకూడదనే ఉద్దేశ్యంతో తానుకూడా అందుకు అంగీకరించానని అన్నారు. పాక్‌సైన్యం హెడ్‌క్వార్టర్ ఉన్న రావల్పిండిలోని నూర్‌ఖాన్, చక్వాల్‌లోనిమురీద్, జాంగ్‌జిల్లా షోర్కోట్‌లో ఉన్న రఫీకి వైమానిక స్థావరాలతోపాటు ఇతర ప్రావిన్సుల్లో భారత్ దాడులుచేసిందని అన్నారు. ఆపరేషన్ సింధూర్‌సమయంలో పాకిస్థాన్‌కు ప్రపంచదేశాల మద్దతు లేకుండాపోయింది. కేవలం తుర్కియే,చైనా, అజర్‌బైజాన్, ఇరాన్‌లు మాత్రమే మద్దతు ప్రకటించాయి.

## మూడు రోజుల్లో భారత్ రావాలి

>> ఉత్తర్వులు జారీ చేసింది. మూడు రోజుల్లోగా ప్రభాకర్ రావు భారతదేశానికి తిరిగి రావాలని, ఇక్కడికి వచ్చిన తర్వాత దర్యాప్తునకు సంపూర్ణంగా సహకరించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. అంతేకాకుండా, ప్రభాకర్ రావు భారత్ తిరిగి వచ్చేందుకు వీలుగా ఆయన పాస్‌పోర్ట్‌ను కూడా మంజూరు చేయాలని ఆదేశించింది. ప్రస్తుతం ఆయనపై ఎలాంటి కఠినమైన చర్యలు చేపట్టవద్దని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది.

## బెంగాల్‌కూ భాగస్వామ్యం

>> ఒక పైప్‌లైన్‌ప్రాజెక్టు వంటిదని, ఇంటింటికీ ప్రభుత్వ పథకాల డెలివరీ వంటిదని మోదీ అన్నారు. బెంగాల్‌లో గురువారం అనేక ప్రాజెక్టులను ఆయన ప్రారంభించారు. భారత్‌లో చౌకధరలకే స్వచ్ఛ ఇంధనం సులువుగా లభిస్తుందన్న వాదనకు మరింత మద్దతు పెరుగుతోందని ప్రధాని పేర్కొన్నారు. నగరంలో గ్యాస్ పంపిణీ నెట్‌వర్క్‌ను మరింత విస్తరించేందుకుగాను ఆలిపుర్‌ద్వార్‌లో సిజిడి ప్రాజెక్టు నిర్మాణానికి భూమిపూజచేసారు. ఈ ప్రాంతంలో సాంస్కృతి వారసత్వం పరిఢవిల్లుతున్నదని, ప్రాచీన కాలంనాటి సాంప్రదాయాలు ఇక్కడ మనకు కనిపిసానతయన్నారు. భూటాన్‌తో ఆలిపుర్ద్వార్ సరిహద్దును పంచుకుంటున్న దన్నారు. అస్సాం కూడా మరోవైపు సరిహద్దుతో ఉందని, ప్రకృతి అందాల గని జల్పాయిగురి, కూచ్‌బెహార్ వారసత్వ సంపద వంటివి ఈ ప్రాంతంలో కీలకమన్నారు. ఈ ప్రాంతం సందర్శించడం తనకు లభించిన అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. బెంగాల్ అభివృద్ధి భారత్ భవిష్యత్తుకు పునాది వంటిదని అన్నారు. ఈ ప్రయాణంలో ఇపుడు కీలక ప్రాజెక్టులతో మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు. సిటీగ్యాస్‌ప్రాజెక్టు గ్యారా ఆలిపుర్ద్వార్, కూచ్‌బెహార్‌లలో 2.5 లక్షల కుటుంబాలకు ఇంటింటికీ గ్యాస్ అందుతుందని, ఎల్పీజీ సిలిండర్లకొనుగోలు ఇక ముగుస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. ప్రభుత్వ రవాణాలో కూడా ఇపుడు సిఎన్‌జీ కీలకంగా మారిందని అన్నారు. దీనివల్ల కాలుష్యం తగ్గుతుందని, సంపూర్ణ ఆరోగ్యం సమకూరుతుందని, ఆర్థిక భారం కూడా తగ్గుతుందని మోదీ అన్నారు. ప్రధానమంత్రి ఉజ్వలయోజన కింద మిలియన్లకొద్దీ నిరుపేద మహిళల జీవితాల్లో వెలుగులు నింపామన్నారు. పొగచూరు పొయ్యిలనుంచి వారికి విముకినత లభించిందన్నారు. 2014లో కేవలం 14 కోట్ల ఎల్పిజి కనెక్షన్లుమాత్రమే ఉన్నాయని, ఇపుడు అవి 31 కోట్లకు పెరిగాయన్నారు. ఎల్పీజీ పంపిణీదారులు కేవలం 14వేలమంది మాత్రమే ఉండేవారని ఇపుడు 25 వేలకుపైగా పంపిణీ ఏజెన్సీ లున్నాయన్నారు.

### వారం - వర్జ్యం

తేది : 30-05-2025, శుక్రవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
జ్యేష్ఠ మాసం, ఉత్తరాయణం,
గ్రీష్మ ఋతువు, శుక్ల పక్షం
చవితి రా.9.29
పునర్వసు రా.9.34
వర్జ్యం తె.5.27-7.02
దు.ఉ.8.10-9.45, 2) మ.12.32-1.24
శుభసమయం : ఉ.7.15-7.50
రాహుకాలం - ఉ.10.30-12.00

### వార్తాఫలం

**మేషం:** బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. శ్రమ పెరుగుతుంది. ఖర్చులు.

**వృషభం:** నూతన ప్రయత్నాలు ఫలిస్తాయి. కుటుంబంలో శుభకార్యాలు జరుగుతాయి. వస్తు, వస్త్రాలు కొనుగోలుచేస్తారు.

**మిథునం:** ఆస్తి వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. పనులు సకాలంలో పూర్తి చేస్తారు.

**కర్కాటకం :** బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు. సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు.

**సింహం:** వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి. ఉద్యోగాలలో పదోన్నతులు, పదవీయోగం.

**కన్య :** దూర ప్రాంతాల నుండి శుభవార్తలు అందుకుంటారు. ఆర్థిక పరిస్థితి అనుకూలిస్తాయి.

**తుల :** సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది. దూరప్రాంతాల నుండి విలువైన సమాచారం అందుకుంటారు.

**వృశ్చికం:** ప్రముఖులతో పరిచయాలు పెరుగుతాయి. కుటుంబ బాధ్యతలు పెరిగినా సమర్థవంతంగా నిర్వహిస్తారు.

**ధనుస్సు:** వ్యవహారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే.

**మకరం:** ఋణపత్తిడులు ఎదురై చికాకులు పెడతాయి. ఆకస్మిక ప్రయాణాలలో నూతన పరిచయాలు పెరుగుతాయి.

**కుంభం:** వృత్తి, వ్యాపారాలలో ఒడిదుడుకులు ఎదురై చికాకులు పెడతాయి. ధన వ్యయం.

**మీనం:** బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. ఆరోగ్యం పట్ల మెలుకువ అవసరం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# దేశభద్రత విషయంలో రాజకీయాలా?

>> నిర్వహించారు. వివిఎస్ఆర్ కళాశాల నుండి కెజిఆర్ కన్వెన్షన్ వరకు జరిగిన ర్యాలీ అనంతరం ఏర్పాటు చేసిన సభలో సిఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కొడంగల్‌లో కుట్ర చేసి తనని ఓటమి పాలు చేస్తే 14 రోజుల్లో మల్కాజిగిరి పార్లమెంటు సభ్యుడిగా గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఎంపిగా విజయం సాధించిన తదనంతరం తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించారు. ఇప్పుడు ముఖ్యమంత్రిగా మీ ముందుకువచ్చానని గుర్తు చేసుకున్నారు. పెహల్‌గామ్‌లో ఉగ్రదాడులు జరిగినట్లు తెలియగానే ఎంతో భాదపడ్డాము. ఉగ్రమూకలు అంతం చేయడంలో కేంద్రానికి సహకరిస్తామని పేర్కొన్నాము. దేశ భద్రత విషయంలో రాజకీయాలు సరికావు అని రాహుల్‌గాంధీ, ఖర్గే తెలిపారు. ఆపరేషన్ సిందూర్‌కు మద్దతుగా నెక్లెస్‌రోడ్డులో ర్యాలీ నిర్వహించాము. ఉగ్రవాదులను, వారికి సహకరిస్తున్న పాకిస్థాన్‌కు తగిన గుణపాఠం చెప్పాలని రాజకీయాలకు అతీతంగా సంపూర్ణ మద్దతు తెలియజేశాము. నాలుగు రోజుల తరువాత ఏం జరిగిందో తెలియదన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంఫ్ యుద్ధాన్ని ఆపానంటూ వెల్లడించారు. యుద్ధానికి ముందు అఖిల పక్షం సమావేశం నిర్వహించిన ప్రధాని..కాల్పులు విరమించినప్పుడు అఖిల పక్షాన్ని ఎందుకు పిలవలేదని ప్రశ్నించారు.

**యుద్ధం చేయాలంటే ధైర్యం ఉండాలి..**

యుద్ధం చేయాలంటే ధైర్యం..యుద్ధతంత్రం తెలిసుండాలన్నారు. గుండెల్లో ధైర్యం ఉన్న నాయకుడే యుద్ధాన్ని గెలిపిస్తారన్నారు. అమెరికా ఒత్తిడి తలొగ్గి యుద్ధాన్ని ఆపేశారా అని ప్రశ్నించారు. ట్రంఫ్ వ్యాఖ్యాలపై ప్రధాని నోరు ఎందుకు విప్పలేదు. భారతీయుల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెడుతారా అంటూ మండిపడ్డారు. ఉగ్రమూకలకు స్థావరాలు కల్పిస్తూ, ఉగ్రవాదాన్ని పెంచిపోషిస్తున్న పాకిస్థాన్‌కు తగిన గుణపాఠం చెప్పేందుకు భారత త్రివిధ దళాలకు పూర్తి స్వేచ్ఛను ఇవ్వాలన్నారు. పాక్ ఆక్రమిత కాశ్మీర్‌ను వెంటనే స్వాధీనం చేసుకోవాలని ప్రధాని మోదీతో తాము తెలిపామన్నారు.

**ఇందిరాగాంధీని స్ఫూర్తిగా తీసుకోండి....**

భారత మాజీ ప్రధాని ఇందిరాగాంధీని ప్రధాని మోదీ స్ఫూర్తిగా తీసుకోవాలని సిఎం అన్నారు. భారతదేశం వైపు కన్నెత్తి చూసిన కనుగుడ్లు పీకేస్తామని చైనాకు ఇందిరమ్మ వార్నింగ్ ఇచ్చారు. గతంలో యుద్ధం ఆపాలని ఇందిరమ్మను నాటి అమెరికా అధ్యక్షుడు బెదిరింపులకు పాల్పడిన ఏమాత్రం తలొగ్గని ధీశాలి. 1967లో చైనా, 1971లో పాక్‌ను ఓడించిన అపరకాళి ఇందిరాగాంధీ అన్నారు. యుద్ధం చేయండి అని మోదీకి ధైర్యం చెప్పి పంపితే ఎందుకు వెనకడుగో వేశారో కమలం నేతలే చెప్పాలి.

**సమాధానం చెప్పక కాంగ్రెస్‌ను విమర్శిస్తున్నారు..**

పాకిస్థాన్‌తో యుద్ధం చేయక..కాల్పుల విరమణకు సమాధానం చెప్పలేని ప్రధాని మోదీ కాంగ్రెస్‌ను విమర్శిస్తున్నారు. దేశ భద్రత విషయంలో దేశమంతా ఏకమై మద్దతునిస్తే చతికల పడిన భాజపా రాజకీయ కుట్రలకు పాల్పడుతుంది. దేశం కోసం కాంగ్రెస్ అనేక త్యాగాలు చేసింది. ఎన్నో ధైర్యమైన నిర్ణయాలు తీసుకుంది. దేశభద్రతను అడ్డుపెట్టుకొని రాజకీయాలు చేయదన్నారు. తిరంగా ర్యాలీ తీసిన సైనికులకు, కేంద్రానికి అండగా ఉన్నాము. పాకిస్థాన్ నుండి వచ్చిన ఉగ్రవాదులు మనవాళ్ళను 20మందికి పైగా వారి కుటుంబసభ్యులు చూస్తుండగా నిర్దాక్షిణ్యంగా చంపితే భాజపా నాయకులు ఏం చేశారు. రాష్ట్రాలన్ని తిరుగుతూ రాహుల్‌గాంధీని, కాంగ్రెస్ పార్టీని తిడుతున్నారు. చైనా, పాకిస్థాన్‌లకు గతంలో గట్టి గుణపాఠం చెప్పిన కాంగ్రెస్‌ను విమర్శించే అర్హత భాజపాకు లేదన్నారు. ఉపన్యాసాలు, గొప్పలు చెప్పడం తప్పా పాకిస్థాన్‌తో యుద్ధం చేసే ధైర్యం భాజపాకు లేదన్నారు.

**జైహింద్ యాత్ర దేశం కోసం...**

కాంగ్రెస్ పార్టీ చేపట్టిన జైహింద్ యాత్ర రాజకీయాల కోసం కాదు..పార్టీ కోసం కాదు..మనదేశం కోసం అన్నారు. తలతోక లేని వాళ్లు కాంగ్రెస్ ఏం చేసిందని అంటున్నారు. కాంగ్రెస్ దేశానికి స్వాతంత్రం తీసుకువచ్చింది. దేశానికి రాహుల్‌గాంధీ నాయకత్వం అవసరం అన్నారు. రాహుల్‌గాంధీ ప్రధానిగా ఉంటే పాకిస్థాన్‌ను ఓడించేవాడు. రాహుల్‌గాంధీ ప్రధానిని చేయడమే తమ లక్ష్యమని సిఎం పేర్కొన్నారు. కార్యక్రమంలో టిపిసిసి అధ్యక్షులు మహేశ్‌కుమార్‌గౌడ్, ఏఐసిసి ఇన్‌చార్జ్ మీనాక్షీనటరాజన్, మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్‌గౌడ్, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్సీలు విజయశాంతి, అద్దంకి దయాకర్, మాజీ కల్నల్ రోహిత్‌చౌదరి, మేడ్చల్ ఇన్‌చార్జ్ హరివర్ధన్‌రెడ్డి, కుత్బుల్లాపూర్ ఇన్‌చార్జ్ హన్మంత్‌రెడ్డి, మాజీ ఎంపిలు, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్‌లు, రాష్ట్ర నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉత్తమ నటుడు అల్లు అర్జున్

>> ఇస్తున్న మొదటి సినిమా అవార్డ్స్. ఉత్తమ చిత్రంగా ప్రభాస్ కల్కి గద్దర్ ఫిలిం అవార్డు దక్కించుకోగా, ఉత్తమ నటుడిగా పుష్ప 2 సినిమాకు గాను అల్లు అర్జున్ పొందారు. ఈ ఫిలిం అవార్డ్స్ లో బెస్ట్ ఫిలింగా మొదటి సినిమా కల్కి కాగా రెండో సినిమా పొట్టేలు, మూడవ ఉత్తమ సినిమాగా దుల్కర్ సల్మాన్ నటించిన లక్కీ భాస్కర్ చోటు సంపాదించుకుంది. డెబ్యూ సినిమా గా కమిటీ కుర్రోళ్ళు మూవీ గద్దర్ వార్డు దక్కించుకుంది. ఇక బెస్ట్ డైరెక్టర్ గా కల్కి సినిమాకు నాగ్ అశ్విన్ ఫిలిం అవార్డు దక్కించుకోగా, బెస్ట్ లీడింగ్ యాక్టర్ గా పుష్ప 2 సినిమాకు అల్లు అర్జున్ పేరు ప్రకటించారు. ఇక 35 చిన్న కథ కాదు సినిమాకు గానూ ఉత్తమ నటిగా నివేదా థామస్, బెస్ట్ సపోర్టింగ్ యాక్టర్ గా ఎస్ జె సూర్య, బెస్ట్ సపోర్టింగ్ నటిగా శరణ్య ప్రదీప్ కి అవార్డు దక్కింది. ఇక రజాకార్ సినిమాకి బెస్ట్ మ్యూజిక్ డైరెక్టర్‌గా భీమ్స్ సిసిరోలియోకి అవార్డు దక్కింది. బెస్ట్ ప్లే బ్యాక్ సింగర్ గా సిద్ శ్రీరామ్ నిజమైనా చెబుతున్న జనేజనా పాటకి గానూ దక్కింది. ఇక పుష్ప 2 సినిమాకి శ్రేయ ఘోషల్ కు బెస్ట్ ఫిమేల్ సింగర్ గా చోటు దక్కింది. బెస్ట్ కమెడియన్ గా సత్య, వెన్నెల కిషోర్ మత్తు వదలరా 2 సినిమాకు దక్కింది. స్పెషల్ జ్యూరీ అవార్డుగా దుల్కర్ సల్మాన్ రెండో అవార్డుగా అనన్య నాగళ్ళ, మూడో అవార్డు సుజిత్ అండ్ ప్రదీప్ కి, నాలుగో జూరీ అవార్డు ప్రశాంత్ రెడ్డి, స్పెషల్ జూరి మెన్షన్ గా మత్తు వదలరా 2 సినిమాకి హీరోయిన్ ఫరియా అబ్దుల్లాకు అవార్డు దక్కింది. అలాగే ఉత్తమ గీత రచయితగా చంద్రబోస్, ఉత్తమ పుస్తకం (రెంటాల జయదేవ్) మన సినిమా పుస్తకం, ఉత్తమ కథా రచయిత పాలడుగు శివ, రజకార్ చిత్రానికి ఫీచర్ హెరిటేజ్ విభాగంలో అవార్డు, ఉత్తమ బాలల చిత్రంగా 35 ఇది చిన్న కథ కాదుకు సినీ అవార్డు లభించింది. ఇక ఇండస్ట్రీ రికార్డ్ గా నిలిచిన కల్కి సినిమా, పుష్ప 2 సినిమాలకు గద్దర్ అవార్డులలో స్థానం దొరకగా అనూహ్యంగా వెంకీ అట్లూరి దర్శకత్వంలో దుల్కర్ సల్మాన్ హీరోగా వచ్చిన లక్కీ భాస్కర్ సినిమా ఎక్కువ విభాగాల్లో తెలంగాణ గద్దర్ సినిమా అవార్డుల లో స్థానం దక్కించుకోవడం విశేషం. నంది అవార్డులను గద్దర్ తెలంగాణ ఫిలిం అవార్డుగా మార్చిన సంగతి అందరికీ తెలిసిందే. కాగా తెలుగు సినీ పరిశ్రమను ప్రోత్సహించేందుకు తెలంగాణ ప్రభుత్వం గద్దర్ అవార్డులను కళాకారులకు ఇవ్వనున్నట్లు గతంలోనే ప్రకటించింది. దీనికి సంబంధించి ఇప్పటికే విధివిధాలను ప్రకటించిన ప్రభుత్వం, ఈ గద్దర్ అవార్డుల జ్యూరీగా సీనియర్ నటి జయసుధను నియమించింది. ఈ అవార్డుల నిమిత్తం ఈ కమిటీ మార్చి 13 నుండి దరఖాస్తులను స్వీకరించింది. దాదాపు 1,248 నామినేషన్లను పరిశీలించి అనంతరం అవార్డు గ్రహీతల పేర్లను ప్రకటించారు.

**ఈ పురస్కారాన్ని తన అభిమానులకు అంకితం చేస్తున్నా: అల్లు అర్జున్**

ప్రముఖ నటుడు అల్లు అర్జున్ ప్రతిష్ఠాత్మకమైన గౌరవాన్ని సొంతం చేసుకున్నారు. "పుష్ప 2: ది రూల్" చిత్రానికి ఆయన ఉత్తమ నటుడిగా ఎంపికయ్యారు. తనకు గద్దర్ అవార్డు రావడంపై అల్లు అర్జున్ స్పందించారు. తెలంగాణ ఫిల్మ్ అవార్డ్స్ 2024లో భాగంగా ఈ పురస్కారం తనకు దక్కిందని అల్లు అర్జున్ ఖిఎక్స్‌ఖి వేదికగా వెల్లడించారు. ఈ సందర్భంగా అల్లు అర్జున్ ఆనందం వ్యక్తం చేశారు. "ఈ చిత్రానికి గాను ఉత్తమ నటుడి అవార్డును అందుకోవడం గౌరవంగా భావిస్తున్నాను" అని ఆయన పేర్కొన్నారు. ఇంతటి ప్రతిష్ఠాత్మకమైన గౌరవాన్ని అందించినందుకు తెలంగాణ ప్రభుత్వానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ అవార్డు దక్కడం వెనుక చిత్ర బృందం యొక్క కృషి ఎంతో ఉందని అల్లు అర్జున్ అన్నారు. "ఈ క్రెడిట్ అంతా నా దర్శకుడు సుకుమార్‌కి, నా నిర్మాతలకు, మొత్తం పుష్ప బృందానికి చెందుతుంది" అని ఆయన వివరించారు. సినిమా విజయం కోసం అహర్నిశలు శ్రమించిన ప్రతి ఒక్కరినీ ఆయన ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. చివరగా, ఈ పురస్కారాన్ని తన అభిమానులకే అంకితమిస్తున్నట్లు అల్లు అర్జున్ ప్రకటించారు. "ఈ అవార్డును నా అభిమానులందరికీ అంకితం చేస్తున్నాను. మీ నిరంతర మద్దతు నన్ను ఎప్పుడూ ఉత్తేజపరుస్తూనే ఉంటుంది" అని ఆయన పేర్కొన్నారు.

**గద్దర్ ఫిల్మ్ అవార్డుల విజేతలకు జూనియర్ ఎన్టీఆర్ అభినందనలు**

ప్రముఖ సినీ నటుడు జూనియర్ ఎన్టీఆర్ గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డ్స్ 2024 విజేతలందరికీ హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ ఏడాది నుంచే తెలంగాణ ప్రభుత్వం ఈ అవార్డుల కార్యక్రమాన్ని ప్రారంభించడం నిజంగా సంతోషాన్ని కలిగించే విషయమని ఆయన అన్నారు. ఇలాంటి కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన తన ఖిఎక్స్‌ఖి ఖాతాలో రాసుకొచ్చారు.



గువహతిలో గురువారం భారీ వర్షంతో రహదారిపైకి భారీగా చేరిన వరద నీటిలో రాకపోకలు సాగిస్తున్న వాహనాలు

# సొంతపార్టీ వాళ్లే ఓడించారు..

>> లేదు. నాకు నీతులు చెబుతున్నారా? వరంగల్ మీటింగ్ సక్సెస్ అయ్యిందని చెప్పుకుంటున్న వాళ్లను చూసి జనం నవ్వుకుంటున్నారు. ఏమైనా పార్టీ ఫోరమ్ లోపల మాట్లాడాలి అన్నారు. నేను బయటే మాట్లాడతాను, నాకు వెన్నుపోటు రాజకీయాలు తెలియదు, ఏది ఉన్నా నేను ముక్కుసూటిగానే మాట్లాడతాను అని కవిత వ్యాఖ్యానించారు. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా చేయాల్సిన పనులు చేయాలి. కేవలం ట్వీట్లకే పరిమితం అయితే ఎలా? అని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌పై సంచలన వ్యాఖ్యలు చేశారు. తనను, కేసీఆర్‌ను విడదీసే కుట్ర చేస్తున్నారని కవిత ఆరోపించారు. తన తండ్రిని, తన కుటుంబాన్ని వదిలి ఎందుకు వెళ్తానని? ప్రశ్నించారు. తాను ఎవరి నాయకత్వం కింద పనిచేయనని, కేసీఆర్ మాత్రమే తన నాయకుడని చెప్పారు. దామోదర్ రావు, గండ్ర మోహన్‌రావును ఎవరు పంపారో తనకు తెలియదని, వాళ్లు ఎవరికి దగ్గరో తెలుసు కదా అన్ని అన్నారు. కొత్త పార్టీ ఎందుకు? ఉన్న పార్టీని బాగా చూసుకుంటే చాలన్న ఆమె, ఎంతోమంది నేతలు వస్తుంటారని, తనకు కేసీఆర్ మాత్రమే నాయకుడని, హీరో అని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ తన పార్టీ అని, పార్టీ కోసం గట్టిగా పోరాడతానన్నారు. కేసీఆర్ మళ్లీ సీఎం అవుతారు, అందులో ఎలాంటి అనుమానం లేదని ధీమా వ్యక్తం చేశారు. గంపగుత్తగా బీఆర్ఎస్‌ను బీజేపీకి అప్పగించాలన్న ప్రయత్నం జరుగుతోంది. జైలులో ఉన్నప్పుడే ప్రతిపాదన వస్తే నేను వ్యతిరేకించాను అని చెప్పారు. 101 శాతం బిజెపిలో కలిపే ప్రయత్నం చేస్తున్నారని.. తాను ఉంటే బిఆర్ఎస్ ను బిజెపిలో కలపడం కుదరదని.. కొంతమంది తనను కెసిఆర్‌కు దూరం చేయాలని చూస్తున్నారని మండిపడ్డారు. బీజేపీలో బీఆర్ఎస్ విలీనం కాకుండా స్వతంత్రంగా ఉండాలన్నదే నా అభిమతం అని స్పష్టం చేశారు. నన్ను పార్టీ నుంచి బయటకు ఎవరు పంపుతారు? అంత సీన్ లేదు. అని పేర్కొన్నారు. లీకు వీరులను ఎండగట్టమంటే గ్రీకు వీరుల్లా నాపై ప్రతాపం చూపుతున్నారు. కాంగ్రెస్, బీజేపీపై మాట్లాడాలి కానీ, నాపై దాడి చేస్తే ఎలా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్‌తో నేను మాట్లాడాను అన్నది శుద్ధ అబద్ధం అని చెప్పారు. నేను కాంగ్రెస్‌తో 2013లోనే మాట్లాడాను, అప్పటి నుంచి ఇప్పటి వరకు మాట్లాడలేదు. కాంగ్రెస్ మునిగిపోయే నావ అని సెటైర్లు వేశారు. బిజెపి వాళ్లు కట్టిన అసుపత్రి ఓపెనింగ్‌కు వెళ్లిన వాళ్లు బిఆర్ఎస్ పార్టీలో ఉన్నారని కవిత వ్యాఖ్యానించారు. దేశం వెలుపల ఐటీ సెల్‌లు పెట్టి, తనపై పోరాడుతామంటే ఎలా? అని ప్రశ్నించారు.దొంగల్ని పట్టుకోమంటే చేతగాక తనపై ప్రతాపం చూపితే ఎలా? అని అడిగారు. కేసీఆర్‌కు నోటీసులు ఇస్తే, కేవలం ఎక్స్‌లో పెట్టి వదిలేస్తే ఎలా? అన్న ఆమె,పార్టీ తమదని ప్రతి ఒక్కరూ పోరాడితేనే ఫలితం ఉంటుందన్నారు. కేసీఆర్ ఎలాంటి తప్పు చేయలేదని, ఆయన కింద ఉన్నవారు ఆలోచించుకోవాలని సూచించారు. ఇంటి ఆడబిడ్డ గురించి ఎలా పడితే అలా మాట్లాడిస్తే అది మర్యాదేనా?. లిక్కర్ కేసు వచ్చినప్పుడు ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తా అంటే కేసీఆర్ వద్దని వారించారు. ఎంపీగా పోటీచేస్తే పార్టీ నేతలే కుట్ర పూరితంగా ఓడించారు. అదే జిల్లాలో ప్రొటోకాల్ ఉండాలని కేసీఆర్ నాకు ఎమ్మెల్సీ పదవి ఇచ్చారు. నేను పదవుల కోసం ఏనాడూ పాకులాడలేదు. కడుపులో బిడ్డను పెట్టుకొని ఉద్యమంలో సైనికురాలిలా పని చేశానని చెప్పారు.తెలంగాణ ప్రాజెక్టులను వ్యతిరేకించలేదని చంద్రబాబు చెప్పడం హాస్యాస్పదమని అన్నారు. తెలంగాణకు అన్యాయం చేసేలా గోదావరి బనకచర్ల చేపడుతున్నారని ఆరోపించారు. ఎన్డీఏలో ఉన్నందున కేంద్రం ఏమీ అనదని ముందుకెళ్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.రేవంత్‌రెడ్డితో భేటీ తర్వాతే చంద్రబాబు గోదావరి బనకచర్ల చేపట్టారని తెలిపారు. అందరూ కలిసి రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. బీఆర్ఎస్‌లో తనకు నీతులు చెబుతున్న నాయకులు, స్పందించాలని డిమాండ్ చేశారు. తాను రాసిన లేఖలను కవిత చదివి ఎప్పటికప్పుడు చించేసేవారని, ఈ లేఖ ఎందుకు లీక్ అయిందని ప్రశ్నించారు. లేఖలో తాను చేసిన సూచనల్లో ఒక్కటైనా తప్పుగా ఉందా? అని ప్రశ్నించారు. కడుపులో విషం పెట్టుకొని బయటకు నవ్వుతూ ఉండనన్న ఆమె, కేసీఆర్‌ను నడిపించేంత పెద్దవాళ్లు అయ్యారా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు.తనపై కుట్రలు జరుగుతున్నాయని కవిత చెప్పడం బిఆర్ఎస్ పార్టీలో పాతుకుపోయిన విభేదాలు, నాయకత్వ సంక్షోభాన్ని చూపించేలా ఉన్నాయి. బీఆర్ఎస్‌ని బీజేపీలో కలిపేందుకు కొందరు పార్టీ అగ్రనేతలు కుట్రలు చేస్తున్నారని, తాను ఈ కుట్రలకు అడ్డుపడుతున్నందుకే తనను బయటకు పంపే కుట్రలు చేస్తున్నారన్నట్లుగా కవిత వ్యాఖ్యలు ఉన్నాయి.

# తెలంగాణ నం.1

>> సాగు సన్నద్ధతపై గురువారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఆడిటోరియంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ,ఉమ్మడి జిల్లా కలెక్టర్లు ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమీక్ష సమావేశంలో రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుదిళ్ళ శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు, రామగుండం ఎమ్మెల్యే ఠాకూర్ మక్కన్ సింగ్,ఎమ్మెల్సీలు మల్కా కొమరయ్య చిన్నమైలు అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, భూభారతి,వరి ధాన్యం కొనుగోళ్లపై దాదాపు నాలుగు గంటల పాటు మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ లో ఎస్సారెస్పీ నీటి విడుదల ప్రణాళికలో స్థానిక ఎమ్మెల్యే, ఎంపిలను భాగస్వామ్యం చేస్తామన్నారు. ఎస్సారెస్పీ ప్రాజెక్టు సామర్థం సిల్ట్ కారణంగా తగ్గిందని, రాష్ట్ర ప్రభుత్వం పాలసీ ప్రకారం ఎస్సారెస్పీ రిజర్వాయర్ పూడికతీత, డీ సిల్టేషన్ ఆధునిక పద్ధతుల్లో పూర్తి చేసి పూర్వపు సామర్థం తీసుకొని వస్తామని అన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా కాలువలు, తూములు, ఒటి మరమ్మత్తు పనులు ఓ అండ్ పి క్రింద పూర్తి చేయాలన్నారు. అందుకు సంబంధించి సాగునీటిపారుదల శాఖ అధికారులు తక్షణమే ప్రతిపాదన రూపొందించాలని వాటికి సంబంధించిన నిధులు వెంటనే మంజూరు చేస్తామని తెలిపారు.కరీంనగర్ జిల్లా సర్వతో ముఖాభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేస్తానని,మంత్రులు శ్రీధర్ బాబు పొన్నం ప్రభాకర్ సాకారంతో ముందుకు వెళ్తానని ప్రకటించారు. సింగరేణి భూముల సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. యాసంగి సీజన్‌లో తెలంగాణ రాష్ట్రంలో 60 లక్షల ఎకరాల్లో 130 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండిందని, స్వతంత్ర భారతదేశంలో ఎక్కడ కూడా ఇంత పెద్ద ఎత్తున ధాన్యం సాగు జరగలేదన్నారు. దేశంలో వరి పండిస్తున్న రాష్ట్రాల్లో తెలంగాణ మొదటి స్థానంలో ఉందన్నారు. ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా జరిగిందన్నారు. ప్రభుత్వ పాలన దక్షత కారణంగా దేశంలోనే అత్యధికంగా వరి పంట మన తెలంగాణ రాష్ట్రంలో సాగు జరిగిందని, అదే స్థాయిలో భారీ ఎత్తున కొనుగోలు కూడా చేశామని అన్నారు. ఎన్.డి.ఎస్.ఏ నివేదికను రాష్ట్ర ప్రభుత్వం తూచా తప్పకుండా పాటిస్తామన్నారు. రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ గతపాలకుల హయాంలో రైస్ మిల్లుల వద్ద తూకం పేరుతో రైతులు అనేక ఇబ్బందులు గురయ్యారని , ప్రస్తుతం ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో ఎక్కడ ఇబ్బంది రాలేదన్నారు. మలక్ పేట, సూరమ్మ, మోతే నారాయణ పూర్, గౌరవెల్లి, దేవాదుల వంటి ప్రాజెక్టు పనులు వేగవంతం పూర్తి చేయాలని కోరారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లాలోకి భూపాలపల్లి హనుమకొండ సిద్దిపేట జిల్లాలు వస్తాయని ఆయా జిల్లా కలెక్టర్లను సైతం ఉమ్మడి జిల్లా వారి సమీక్ష సమావేశాలకు అధికారులు ఆహ్వానించాలని పేర్కొన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గ పరిధిలోని గౌరవెల్లి ప్రాజెక్టు భూసేకరణ కోసం 75 కోట్ల అవసరమని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి దృష్టికి కలెక్టర్ తీసుకొచ్చారు. అదేవిధంగా చొప్పదండి నియోజకవర్గం లోని నారాయణపూర్ ప్రాజెక్టు భూసేకరణ కోసం 23 కోట్ల నిధులు అవసరమని కలెక్టర్ పేర్కొన్నారు.

## ఎస్సీ హాస్టల్‌లో విద్యార్థులతో టాయిలెట్లు శుభ్రం చేయించడం దారుణం

### బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండేటి శ్రీధర్

**హైదరాబాద్, మే 29, ప్రభాతవార్త:** కామారెడ్డి, భిక్నూరు ఎస్సీ గురుకుల పాఠశాలల్లో విద్యార్థులను టాయిలెట్లు శుభ్రం చేయమని పాఠశాల ఆదేశాలు ఇవ్వడం దళితుల పట్ల ఉన్న వివక్షకు పరాకాష్ట అని బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ అన్నారు. గురువారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. విద్యార్థులు టాయిలెట్లు కడుక్కుంటే తప్పేంటి? అనే అభిప్రాయాన్ని ఎస్సీ గురు కులాల సెక్రటరీ వ్యక్తపరచడం అత్యంత దారుణంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆ అధికారిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. గతంలో ఆదిలాబాద్‌లో అనేక ఏళ్లుగా సాగు చేస్తున్న భూములను లాక్కొనే ప్రయత్నం చేసిన కొంతమంది అధికారుల ప్రయత్నాలను ప్రశ్నించిన రైతులను అరెస్టు చేయడం అప్రజాస్వామికం. ఆ రైతులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బిఆర్‌ఎస్ ప్రభుత్వ కాలంలో కొంతమంది రైతులకు బేడీలు వేసే స్థితికి వెళ్లింది. ప్రజా వ్యతిరేకతతో ఆ ప్రభుత్వం అధికారాన్ని కోల్పోయింది. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే దిశలో దూసుకెళ్తుందని, ఎస్సీ ఓట్లతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు కండ్లు ఉన్నా చూడలేని ప్రభుత్వంగా మారింది. దళితుల సమస్యలను పట్టించుకోడం లేదన్నారు.

# అంగన్‌వాడీ టీచర్లకు రూ. రెండు లక్షల రిటైర్‌మెంట్ బెనిఫిట్స్

### త్వరలోనే ఆశా వర్కర్లకు జీతాల పెంపు

### పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క

**కొత్తగూడెం, మే 29, ప్రభాతవార్త:** తొలి బడి అమ్మవడి మలి బడి అంగన్వాడీ బడి అని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ, శిశు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖల మంత్రి ధనసరి సీతక్క అన్నారు. అనంతరం మంత్రి కొత్తగూడెం క్లబ్ నందు ఏర్పాటుచేసిన ఇందిరమ్మ అమృతం పథకం ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఐసిడిఎస్ వారు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను మంత్రి పరిశీలించి వేస్ట్ నుండి బెస్ట్ గారు రూపొందించిన కళాకృతులను చూసి అభినందించారు. ఆడపిల్లలకు శక్తినిద్దాం.. ఆరోగ్య తెలంగాణను నిర్మిద్దాం అనే నినాదంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన ఇందిరమ్మ అమృతం పథకాన్ని మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోలిక బలరాం నాయక్, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, మహిళా, శిశు సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ అనిత రామచంద్రన్, మహిళ, శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ కాంతి వెస్లీ మరియు ఐటిడిఏ పిఓ రాహుల్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ కౌమార బాలికల్లో రక్తహీనతను నివారించేందుకు ఇందిరమ్మ అమృతం పేరిట ఈ పథకాన్ని అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో ప్రయోగాత్మకంగా భద్రాద్రి కొత్తగూడెం, కొమురం భీం ఆసిఫాబాద్,జౌ జయశంకర్ భూపాలపల్లి జిల్లాలలో ఈ పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ పథకం ద్వారా మూడు జిల్లాల్లో 50 వేల 269 మంది బాలికలకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. ఏజెన్సీ ప్రాంతాలలో ఆడపిల్లలు సరైన పౌష్టికాహారం లేక అనేక రకాల జబ్బులు మరియు పౌష్టికాహార లోపం తలెత్తుతుంద న్నారు. వాటిని 14 నుండి 18 సంవత్సరాల లోపు బాలికలకు ఈ ఇందిరమ్మ అమృతం పథకం ద్వారా మిల్లెట్స్‌తో కూడిన చిక్కీలను నెలకు రెండు ప్యాకెట్లు అందించడం జరుగుతుందన్నారు. ఆడపిల్లను ఎదగనిద్దాం, బతకనిద్దాం, గౌరవిద్దాం.. వారిని ప్రోత్సహించి లక్ష్యాలను సాధిద్దాం అని మంత్రి పిలుపునిచ్చారు. అంగన్‌వాడి కేంద్రాలన్నింటిని ప్రీ ప్రైమరీ పాఠశాలలుగా మార్చడం జరిగిందని, పిల్లలందరికీ నర్సరీ పాటలతో పాటు ఆహారం అందించడం జరుగుతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అంగన్వాడీ కేంద్రా లలో పిల్లలు ఆడుకోవడానికి 57 రకాల ఆట వస్తువులను అందుబాటులో ఉంచామన్నారు. త్వరలోనే గర్భిణీ స్త్రీలు కింద కూర్చోకుండా అన్ని అంగన్వాడి కేంద్రాలలో బల్లలను ఏర్పాటు చేస్తామ న్నారు. జిల్లాలో మహిళ, శిశు సంక్షేమ శాఖ వారు తయారుచేసిన వేస్ట్ నుండి బెస్ట్ చాలా ఆకర్షించిందని వాటిని రాష్ట్రవ్యాప్తంగా చూపెడతా మన్నారు. అంగన్వాడీ టీచర్లకు రిటైర్మెంట్ బెనిఫిట్ రెండు లక్షల రూపాయలు అందించడానికి ఆమోదం తెలుపుతూ బుధవారం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సంతకం చేశారని తెలిపారు. త్వరలో ఆశా వర్కర్ల జీతాల పెంపు, రెగ్యులైజేషన్ చేస్తామని తెలిపారు. మిషన్ వాత్సల్య పథకం కింద తల్లిదండ్రులు లేని పిల్లలకు అండగా ప్రభుత్వం నెలకు 4 వేల రూపాయలను అందజేస్తున్నట్లు మంత్రి తెలిపారు. కార్యక్రమంలో జడ్పీ సిఇఒ నాగలక్ష్మి, సిపిఓ సంజీవ రావు, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత లేనినా, జిల్లా అధికారులు, అంగన్వాడి టీచర్లు, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ఇందిరమ్మ అమృతం పథకాన్ని ప్రారంభించి మాట్లాడుతున్న మంత్రి సీతక్క

## ఎమ్మెల్సీ కవిత మాట్లాడింది నిజమే!

### బిజెపి ఎమ్మెల్యే రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్(గన్‌ఫౌండ్రి), మే 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వాడి వేడిగా కొనసాగుతున్న రాజకీయ వేడిపై గోషామహల్ నియోజకవర్గం బిజెపి శాసన సభ్యుడు టి.రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. బిఆర్‌ఎస్‌లో వాడి, వేడి రాజకీ యాలు చోటు చేసుకుంటున్న సమ యంలో ఎమ్మెల్యే రాజాసింగ్





ఎమ్మెల్సీ కవిత మాట్లాడినది నిజమే అని పెద్ద ప్యాకేజీ దొరికితే కలి పోతా రని వ్యాఖ్యలు చేశారు. ప్యాకేజీ వచ్చిందంటే మా వాళ్లు కూడా బిఆర్ఎస్‌కి వెళ్లి పోతారని రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు చేయడం పట్ల బిజెపి పార్టీలో చర్చ కొనసాగుతుంది. కవిత చేసిన వ్యాఖ్యలు సంచలనం రేపుతున్నాయి. బిఆర్‌ఎస్‌ను బిజెపిలో కలిపేందుకుగాను ప్రయత్నిస్తున్నారని, అందుకు అడ్డుగా ఉన్న తనను తొలగించేందుకు ప్రయత్నిస్తున్నారని కవిత ఆరోపించారు. అయితే కవిత కామెట్లపై ఆఫ్ ది రికార్డు బిఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చేసిన వ్యాఖ్యలు నిజమేనని తాను భావిస్తున్నానంటూ తెలిపారు. ముఖ్యంగా బిజెపికి చెందిన కొంతమంది నేతలు పెద్ద ప్యాకేజీ లభిస్తే బిఆర్‌ఎస్‌లోకి వెళ్లేందుకు కూడా సిద్ధంగా ఉంటారని వ్యాఖ్యలు చేయడం పట్ల బిజెపి పార్టీలో ఎవరు ఆ పెద్ద నాయకులు వారని చర్చిం చుకుం టున్నారు. ప్రతి ఎన్నికల్లో మా వాళ్లు కుమ్మక్కైపోతారు. అందుకోసమే బిజెపికి ఎంతో నష్టం జరిగిందని రాజాసింగ్ అన్నారు. ఇప్పటి వరకు తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేకపోయిం దన్నారు. ఎందుకు ఈ విషయాన్ని సీరియస్‌గా ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. అందుకే కార్యకర్తలు, నాయకులు కాని పాపం నోరుమూసుకుని కూర్చుంటున్నారని ఆయన వాపోయారు. తరుచుగా సంచలన వ్యాఖ్యలు చేయడంతో రాజాసింగ్ వార్తలో నిలుస్తున్నారు.



గౌరవెల్లి ప్రాజెక్టును పరిశీలిస్తున్న చాడ వెంకటరెడ్డి

## గౌరవెల్లి ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయాలి

### సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి

**అక్కన్నపేట, మే 29, ప్రభాతవార్త :** గౌరవెల్లి రిజర్వాయర్‌ను వెంటనే పూర్తిచేసి హుస్నాబాద్ ప్రాంత రైతుల, ప్రజల చిరకాలవాంఛను తీర్చి సాగునీరు అందించాలని.. భూసేకరణచేసి ఎడమకాలువ నిర్మాణం చేపట్టాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి అన్నారు. గురువారం సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్, పార్టీ నాయకులు, రైతులతో కలిసి సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ప్రాంతంలోని గౌరవెల్లి రిజర్వాయర్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఐ పార్టీ పోరాట ఫలితంగా అప్పటి సిఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో గౌరవెల్లిలో రిజర్వాయర్‌కు శంకుస్థాపన చేయించామని గుర్తుచేశారు. 17 యేళ్లు గడుస్తున్న నేటికి రిజర్వాయర్ పనులు పూర్తి చేయడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయన్నారు. కెసిఆర్ సిఎంగా ఉన్న సమయంలో పూర్తి చేయాల్సిన ప్రాజెక్టును రీడిజైనింగ్ పేరుతో ప్రాజెక్టు ఎత్తు సామర్థ్యాన్ని పెంచి కాలయాపన చేశారని తెలిపారు. వెంటనే రిజర్వాయర్ పనులు పూర్తి చేసి రైతులను ఆదుకోవాలన్నారు.

**పార్టీకి పూర్వవైభవం తీసుకరావాలి**

సీపీఐ పార్టీకి వందేళ్ల సుదీర్ఘ చరిత్ర ఉందని నిరంతరం ప్రజల కోసం ప్రజా సంక్షేమానికి పోరాటాలు నిర్వహిస్తుందని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి అన్నారు. గురువారం హుస్నాబాద్‌లోని అణబేరి, సింగిరెడ్డి అమరుల భవన్‌లో జరిగిన అక్కన్నపేట మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన జిల్లా కార్యదర్శి మంద పవన్‌తో కలిసి పాల్గొని మాట్లాడారు. పార్టీని మరింత బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.

## ఉపాధి హామీ పనుల్లో ట్రాన్స్‌జెండర్లు

### ఉత్తర్వులు జారీ చేసిన పంచాయతీరాజ్ శాఖ

**హైదరాబాద్, మే 29, ప్రభాతవార్త:** దివ్యాంగులు, ట్రాన్స్‌జెండర్లకు ఉపాధి హామీ కింద 100 రోజుల పని కల్పించాలని పంచాయతీరాజ్ శాఖ ఉత్తర్వులు ఇచ్చింది. నర్సరీలు, నీళ్లు పెట్టడం, వనసేవకులు ఇతర పనులు చేసే వెసులుబాటు కల్పించాలని సూచించింది. సెంట్రల్ గవర్నమెంట్ ఆదేశాలకు అనుగుణంగా వీటిని అమలు చేయాలని సూచించింది. ట్రాన్స్‌జెండర్లకు ఒకే చోట పని కల్పించాలని ఆదేశించింది. నీతి ఆయోగ్ ప్రకారం వెనుకబడిన జిల్లాలైన కొత్తగూడెం, భూపాలపల్లి, ఆసిఫాబాద్‌లో రాష్ట్ర, జాతీయ సగటు కంటే ఎక్కువ పని దినాలు కల్పించాలని పేర్కొంది. ఆదిలాబాద్ జిల్లా నార్నూర్, మహబూబాబాద్ జిల్లా గంగారం, ములుగు జిల్లా కన్నాయిగూడెం, నారాయణపేట జిల్లా నర్వ, నిర్మల్ జిల్లా పెంబిలను ఆకాంక్షిత మండలాలుగా, భూపాలపల్లి జిల్లాలోని మల్హర్, నాగర్ కర్నూల్‌లోని పదర, ఆసిఫాబాద్‌లోని వాంకిడి, సిర్పూర్ టి, భద్రాద్రిలోని కర్కగూడెం, అన్నపురెడ్డిపల్లి, ఆలపల్లిలను సమూహ సౌకర్య మండలాలుగా గుర్తించింది. వీటి పరిధిలో రాష్ట్రస్థాయి సగటు కంటే ఎక్కువ పనిదినాలు కల్పించాలని ప్రభుత్వం సూచించింది. ఉత్తర్వుల ప్రకారం.. దివ్యాంగులు చేయడానికి వీలైన, అందుబాటులో ఉన్న పనులను మాత్రమే కేటాయించాలి. ట్రాన్స్‌జెండర్లకు ప్రతి గ్రామంలో పనులు కల్పించాలి. ఇద్దరి కంటే ఎక్కువ మంది ఉంటే వారందరికీ ఒకేచోట పనులు కేటా యించాలని ఉత్తర్వుల్లో పేర్కొంది.

## గద్దర్ ఫిల్మ్ అవార్డుల ప్రకటనపై మెగాస్టార్ చిరంజీవి సంతోషం

### అవార్డుల సంప్రదాయాన్ని పునరుద్ధరించిన సిఎం రేవంత్‌కు కృతజ్ఞతలు

### విజేతలకు ప్రభుత్వ గుర్తింపు ఎంతో విలువైందని వ్యాఖ్య

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 29:** తెలంగాణ ప్రభుత్వం తాజాగా ప్రకటించిన గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్ 2024 పట్ల సినీ ప్రముఖుల నుంచి హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. అగ్ర కథానాయకుడు చిరంజీవి ఈ అవార్డుల ప్రకటనపై తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. గురువారం ఎక్స్ (ట్విట్టర్) వేదికగా అవార్డులు అందుకున్న ప్రతి ఒక్కరికీ ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. సినిమా అవార్డుల సంప్రదాయాన్ని తిరిగి ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా చిరంజీవి తన సందేశంలో, "గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డ్స్‌కు ఎంపికైన ప్రతి ఒక్కరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు. రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు నిజంగా ఎంతో విలువైనది. సృజనాత్మక రంగంలో ఉన్న ప్రతి నటుడికి, సాంకేతిక నిపుణుడికి ఇది ఎంతో ప్రేరణనిస్తుంది" అని పేర్కొన్నారు. ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న ఈ అవార్డుల సంప్రదా యాన్ని తెలంగాణ ప్రభుత్వం పునరుద్ధరించడం గొప్ప ప్రోత్సాహాన్ని అందిస్తుందని తెలిపారు. ఈ నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, సంబంధిత శాఖ మంత్రులకు, అధికారులకు, అవార్డుల కమిటీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## దళితులు, గిరిజనులపై బిఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ తీరు

### బిజెపి ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్. కుమార్

**హైదరాబాద్, మే 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలో దళితులు, గిరిజనుల పట్ల బిఆర్‌ఎస్ పార్టీ వ్యవహరించిన విధంగానే కాంగ్రెస్ పార్టీ సైతం అదే పరిపాలన కొనసాగిస్తుందని బిజెపి ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్. కుమార్ అన్నారు. గురువారం బిజెపి రాష్ట్ర కార్యా లయంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. దళితులు, గిరిజనులను ఓటు బ్యాంకుగా చూస్తున్నారని, వారికి కల్పించాల్సిన హక్కులు, సంక్షేమాన్ని అందించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. దళితులు, గిరిజనులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని మండిపడ్డారు. వేల కోట్లతో బ్రహ్మాండంగా పాఠశాలలు నిర్మిస్తామని ప్రకటించిన ప్రభుత్వం, చేతల్లో మాత్రం ఏమీ చేయలేదన్నారు. ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్నచందంగా రాష్ట్రంలో కిరాయికి తీసుకున్న పాత భవనాల్లోనే గురుకుల హాస్టళ్లు కొనసాగుతున్నాయని, కొత్త విద్యాసంవత్సరం మరికొన్ని రోజుల్లో ప్రారంభం కానున్నా, హాస్టల్ విద్యార్థులకు సంబంధించిన బిల్లులు, పుస్తకాలు, యూనిఫాంలు పంపిణీ చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం స్కాలర్‌షిప్‌లు పంపినప్పటికీ, వాటిని విద్యార్థులకు అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమవుతుందన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాలకు చెందిన పిల్లలను చదువు కోసం గురుకుల విద్యాలయాలకు పంపితే అక్కడ అధికారులే వారికి చీపుర్లు చేతిలో పెట్టి, టాయిలెట్లు, రూములను విద్యార్థులే శుభ్రం చేసుకోవాలని ఆదేశిస్తున్నారని అన్నారు. అభంశుభం తెలియని విద్యార్థులతో మలినాలను కడిగించడమన్నది దారుణం. ఇది అమానవీయ చర్య అన్నారు.

స్వాతంత్రం రాకముందు మలినాలను దళితులు తీసుకెళ్లే వ్యవస్థ ఉండేదని, కానీ ఇప్పుడు అదే పద్ధతిని కొనసాగించడం దారుణం అన్నారు. దళితుల కోసం ప్రవేశపెట్టిన బడ్జెట్ నుంచి ఎంత మేర నిధులను ఖర్చు చేశారన్న విషయంపై కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే శ్వేతపత్రాన్ని విడుదల చేయాలి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖ మంత్రిగా ఉన్న నేపథ్యంలో, గురుకులాల్లోని పరిస్థితులపై సమీక్ష జరపాలని డిమాండ్ చేశారు. గురుకుల హాస్టళ్లను బిజెపి ఎస్సీ మోర్చా తరఫున ప్రత్యక్షంగా సందర్శించి, విద్యార్థుల వసతి, సౌకర్యాలపై నివేదిక తయారుచేసి జాతీయ ఎస్సీ కమిషన్‌కు, మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు.

## గొప్ప రాజనీతిజ్ఞుడు మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు

### 1999 నాటి నంది నాటకోత్సవాలు తిరిగి జరగాలని కోరుకుంటున్నా: విశ్రాంత ఐఎఎస్ అధికారి డాక్టర్ కె.వి.రమణాచారి

**హైదరాబాద్ (చిక్కడపల్లి), మే 29, ప్రభాతవార్త:** గొప్ప రాజనీతిజ్ఞుడు నందమూరి తారక రామారావు అని పూర్వ ప్రభుత్వ సలహాదారు, విశ్రాంత ఐఎఎస్ అధికారి డాక్టర్ కె.వి.రమణాచారి అన్నారు. చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో కిన్నెర ఆర్ట్ థియేటర్స్, కిన్నెర కల్చరల్ అండ్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో పూర్వ ముఖ్యమంత్రి, నటసార్వభౌమ డాక్టర్ నందమూరి తారకరామారావు 102వ జయంతి సందర్భంగా ప్రముఖ రంగస్థల, సినీనటులు, దర్శకులు తుర్లపాటి రాధాకృష్ణమూర్తికి 'ఎన్టీఆర్ రంగస్థల' పురస్కార ప్రదానోత్సవ సభ నిర్వాహక సంస్థ కార్యదర్శి మద్దాళి రఘురామ్ ఆధ్వర్యంలో జరిగింది. ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ ఓలేటి పార్వతీశం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రమణాచారి మాట్లాడుతూ 1982లో తెలుగుదేశం పార్టీ స్థాపించిన సమయంలో ఎన్టీఆర్ 47 మంది న్యాయవాదులు, 25 మంది వైద్యులు, 8 మంది ఇంజనీర్లు, 28 పీజీ విద్యార్థులు, 128 గ్రాడ్యుయేట్లు వంటి విద్యావంతులకు ఎమ్మెల్యేలుగా అవకాశం ఇచ్చి గెలిపించుకుని చరిత్ర సృష్టించారన్నారు. 1999 సంవత్సరంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నసమయంలో నాటకం నుంచి వచ్చిన ఎన్టీఆర్ అని ఆ పేరుతో సమాచార శాఖ కమిషనర్ హోదాలో తాను ప్రతిపాదించిన నాటకోత్సవాల నిర్వహణపై ఆ నాటి సిఎం చంద్రబాబు రెండో మాట తప్పకుండా మే 28న ప్రతి సంవత్సరం ఎన్టీఆర్ పేరిట నాటకోత్సవాలు ప్రభుత్వం ప్రారంభించడం జరిగిందన్నారు. రామారావు అనుగ్రహంతో, చంద్రబాబు ఆశీర్వాదంతో, 1999న ప్రారంభమైన ఆ ఉత్సవాలు నాటక కళాకారులకు ఎక్కడా లేని ఉత్సాహాన్ని దశాబ్దం కంటే ఎక్కువగా నిర్వహించడం జరిగిందన్నారు. తెలుగు నాట నంది నాటకోత్సవాలు తిరిగి జరుగుతాయని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ మనసున్న మనిషి అని అన్నారు. రాముడు అంటే ఎన్టీఆర్, ఎన్టీఆర్ అంటే రాముడు అని అన్నారు.



ప్రముఖ రంగస్థల నటులు తుర్లపాటి రాధాకృష్ణమూర్తికి 'ఎన్టీఆర్ రంగస్థల' పురస్కార ప్రదానం చేస్తున్న విశ్రాంత ఐఎఎస్ అధికారి డాక్టర్ కె.వి.రమణాచారి

వైవిధ్యభరితమైన పాత్రలను నిర్వహించిన వ్యక్తి దేశంలో, ప్రపంచంలో ఎక్కడా లేరన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఐఎఎస్ అధికారి ముక్తేశ్వరరావు, ప్రముఖ రంగస్థల నటులు యు.సుబ్బరాయశర్మ, డి.రామకోటేశ్వరరావు, సుబ్బారావు తది తరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎన్టీఆర్ నటించిన చిత్రాల నుంచి గాయనీ గాయకులు డాక్టర్ ఎ.నాగేశ్వర రావు, కె.రాజేంద్రప్రసాద్, అమీన్‌పాషా, వి.ఎ.లక్ష్మి, మణిశాస్త్రి నిర్వహించిన సినీ సంగీత విభావరి అందరిని అలరించింది.

## వరల్డ్ పారాఅథ్లెటిక్స్ గ్రాండ్‌ప్రిలో కండక్టర్ కుమారుడి సత్తా

### రెండు పతకాలను గెలుచుకున్న అకీరానందన్

### సివిల్స్ ర్యాంకర్ సాయిశివానిని సన్మానించిన ఆర్‌టిసి ఎండి విసి సజ్జనార్

**హైదరాబాద్, మే 29, ప్రభాతవార్త:** మొరాకోలో ఇటీవల జరిగిన వరల్డ్ పారా అథ్లెటిక్స్ గ్రాండ్ ప్రిలో కూకట్‌పల్లి డిపోకు చెందిన కండక్టర్ బానోత్ మోహన్ కుమారుడు అకీరా నందన్ సత్తా చాటాడు. 400 మీటర్ల పరుగు పందెంను 53.07 సెకన్లలో పూర్తి చేసి అగ్రస్థానంలో నిలిచి స్వర్ణ పతకం సాధించాడు. 200 మీటర్ల పరుగులోనూ కాంస్య పతకాన్ని సొంతం చేసుకున్నాడు. వరల్డ్ పారా అథ్లెటిక్స్ గ్రాండ్ ప్రిలో మెరిసిన కండక్టర్ కుమారుడు అకీరా నందన్‌ను టీజీఎస్ఆర్టీసీ ఎండి విసి సజ్జనార్ అభినందించారు. హైదరాబాద్ బస్ భవన్‌లోని తన చాంబర్‌లో గురువారం అకీరా నందన్‌ను ఆయన సన్మానించారు. తన కుమారుడిని క్రీడల్లో రాణించేలా ప్రోత్సహిస్తోన్న కండక్టర్ మోహన్ దంపతులను ప్రశంసించారు. భవిష్యత్‌లో మంచిగా ప్రాక్టిస్ చేసి మరిన్ని అంతర్జాతీయ వేదికలపై అత్యుత్తమంగా రాణించాలని అకీరా నందన్‌కు సూచించారు. సివిల్స్-2024లో ప్రతిభ కనబరిచి 11వ ర్యాంకు సాధించిన వరంగల్‌కు చెందిన ఇట్టబోయిన సాయి శివానిని విసి సజ్జనార్ అభినందించారు. తన తల్లి దండ్రులు రాజు, రజితతో కలిసి సాయి శివానిని ఆయన గురువారం బస్‌భవన్‌లో సత్క రించారు. సివిల్స్ ర్యాంకర్ సాయి శివాని మేనమామ ప్రకాశ్ రావు ఆర్‌టిసిలో డిఎం హోదాలో విధులు నిర్వర్తిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే హైదరాబాద్‌లోని బస్ భవన్‌లో గురువారం సాయిశివాని తన కుటుంబ సభ్యులతో మర్యాదపూర్వకంగా ఆర్‌టిసి ఎండి విసి సజ్జనార్‌ను కలిశారు. సాధారణ కుటుంబానికి చెందిన సాయి శివాని.. సివిల్స్‌లో చిన్న వయసులోనే అత్యుత్తమ ర్యాంకు సాధించి యువతకు స్ఫూర్తిగా నిలిచారని సజ్జనార్ కొనియాడారు. ఈ డిజిటల్ యుగంలో స్మార్ట్ ఫోన్ ముట్టుకోకుండా, సోషల్ మీడియా జోలికి వెళ్లకుండా అనుకున్న లక్ష్యాన్ని ఆమె సాధించారని ప్రశంసించారు. విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసి ఉన్నతంగా రాణించాలని ఆమెకు సజ్జనార్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు ముని శేఖర్, వెంకన్న, సీటీఎం (కమర్షియల్) శ్రీధర్, సీపీఎం ఉషాదేవి పాల్గొన్నారు.



## రైతుల ఆశీర్వాదంతో పనిచేస్తోన్న కేంద్ర ప్రభుత్వం

### పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ఎస్.ప్రకాష్‌రెడ్డి

**హైదరాబాద్, మే 29, ప్రభాతవార్త:** రైతుల ఆశీర్వాదంతో కేంద్ర ప్రభుత్వం పని చేస్తుందని బిజెపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ఎస్.ప్రకాష్‌రెడ్డి అన్నారు. గురువారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం గత 11 సంవత్సరాలుగా అనేక వరాలు ప్రకటించిందని తెలిపారు. 2014 మేనిఫెస్టోలో బిజెపి చాలా స్పష్టంగా చెప్పిందని, తాము అధికారంలోకి వస్తే రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఇప్పుడు రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేసే ప్రక్రియలో భాగంగా ప్రతి సంవత్సరం రైతుల పంటల ఉత్పత్తులకు మద్దతు ధర పెంచుతూ వస్తుందన్నారు. ఎంఎస్పీ జాబితాలో లేని పంటలకు సైతం లాభసాటి ధరలు వచ్చేలా కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రైతుల పెట్టుబడి ఖర్చు తగ్గించడం, ప్రతి ఎకరానికి ఉత్పత్తిని పెంచడం, పండే పంటకు లాభసాటి ధర ఇవ్వడంలో భాగంగానే ప్రతి సంవత్సరం 23 పంటలకు ఎంఎస్‌పి పెంచడం, లాభసాటి ధరలు వచ్చేలా కృషి చేస్తుందన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది రైతులకు కేంద్ర ప్రభుత్వం తీపి కబురు అందించిందన్నారు. 2025-26 ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్‌కు సంబంధించి 14 రకాల పంటలకు కనీస మద్దతు ధరను (ఎంఎస్‌పి) పెంచుతూ నిర్ణయం తీసుకుంది. పెంచిన ధరల ప్రకారం, సాధారణ రకం వరి ధాన్యం కనీస మద్దతు ధర క్వింటాల్‌కు రూ. 69 పెరిగి రూ. 2,369కి (81 శాతం పెరుగుదల) చేరిందని, అదే విధంగా ఏ గ్రేడ్ రకం వరి ధాన్యం ధర క్వింటాల్‌కు రూ. 2,389గా పెంచిందన్నారు. కేంద్రం ఇస్తున్న మద్దతు ధర వల్ల తెలంగాణ రాష్ట్రంలో సుమారుగా 1 కోటి 50 లక్షల వ్యవసాయం సాగు జరుగుతుందని, అందులో 50 లక్షల ఎకరాలు పత్తి పంట సాగు జరుగుతుందన్నారు. లాభసాటి ధర కల్పించే లక్ష్యంగా నరేంద్ర మోడీ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తుందని, రైతుల ఆశీర్వాదంతో పరిపాలన అందిస్తుందన్నారు. రైతుల ఆదాయం పెంచి, దేశం జిడిపిని పెంచి, తద్వారా అత్యంత బలమైన ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదిగేలా పనిచేస్తుందన్నారు.

## ఎకానమీ క్లాస్‌లో సిఎం ప్రయాణం

### మీడియా కమిటీ చైర్మన్ సామ రామ్మోహన్‌రెడ్డి

**హైదరాబాద్, మే 29, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీకి వెళ్లడానికి గాలి మోటర్ కొంటున్నాడు అని గాలి మాటలను మాట్లాడుతున్నారని ఇది పచ్చి అబద్ధం అని మీడియా కమిటీ చైర్మన్ సామరాంమోహన్‌రెడ్డి అన్నారు. గురువారం గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. అబద్ధాలు, గాలి మాటలు చెప్తూ బ్రతికే బిఆర్ఎస్ పార్టీ గాల్లో కలిసే రోజులు వచ్చాయన్నారు. స్పెషల్ ఫ్లైట్ వాడే అవకాశం ఉన్నప్పటికీ అందరికీ ఆదర్శంగా సిఎం ఎకానమీ క్లాస్‌లో సామాన్య ప్రయాణం మాత్రమే చేస్తున్నారన్నారు. తప్పని పరిస్థితుల్లో మాత్రమే ప్రత్యేక ఫ్లైట్ వాడారన్నారు. ప్రత్యేక ఫ్లైట్‌లలో అన్ని రాష్ట్రాలు, విదేశాలు తిరిగిన చరిత్ర కెసిఆర్‌ది అన్నారు. తెలంగాణని దోచుకున్న సొమ్ముతో గాలి మోటర్ కొనుక్కునే శక్తికి వచ్చింది బిఆర్ఎస్‌కి అని కాంగ్రెస్ కాదు అన్నారు. బిజెపి, బిఆరెస్ అక్రమ సంబంధం బయట పెట్టిన కవితకు కృతజ్ఞతలు అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపిని బిఆర్ఎస్ గెలిపించారన్నారు. కవిత నాక్ ఔట్ మ్యాచ్‌లో బయటికి వచ్చారని, హరీశ్‌రావు ఎప్పుడైనా బిజెపిలోకి వెళ్లొచ్చు అంటూ వ్యాఖ్యలు చేశారు.


BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL – II
1ST FLOOR, TRIVENI COMPLEX, ABIDS, HYDERABAD
OA. NO. 296/2025

Between:
M/s. ICICI BANK LIMITED
Rep. by its authorised officer ...APPLICANT
AND
SRI KHANGANADHA REDDY DANTLA ...DEFENDANT

To,
(Sole Defendant)
Sri Khaganadha Reddy Dantla,
S/o. Sambi Reddy Dantla,
Flot No. 303, Urmila Nilayam,
Road No. 1, Prashanthinagar Colony, Beside Anjaneya Swamy Temple, Ameenpur, Sanga Reddy, Medak- 502 032,

SUMMONS BY WAY OF PAPER PUBLICATION

Please take the summons 30,97,649.82/- (Rs. Thirty Lakhs Ninty Seven Thousand, Six Hundred Forty Nine and Eighty Two Paise only) As on 03-03-2025 against the sole Defendant. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in "Vaartha" Telugu daily newspaper Sanga Reddy, Medak District edition and the Matter posted on 01-07-2025

In accordance with sub- section (4) of section 19 of the Act, you the defendants are directed as under;

1) To show cause within Thirty days of the service of summons as to why relief prayed for should not be granted;

2) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial No. III A of the original, You are restrained from dealing with or disposing of secured assess or application;

3) Such other pending hearing and disposal of the application for attachment of properties;

4) You shall not transfer by way of sale lease or otherwise, except in the ordinary course of his business any of assess over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal.

5) You shall be liable to account for the sale proceeds realized by the sale of secured assets of other assets and properties in the ordinary course of the business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are here by required to show cause on 01/07/2025 at 10.30 A. M. at Debts Recovery Tribunal -II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad -500001, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.

Take Notice that in case of default the application will be heard and determined in your absence.

Given under my hand and seal of this Tribunal on this the 20th day of May, 2025.

REGISTRAR
Debts Recovery Tribunal - II
1st Floor, Triveni Complex,
Abids, Hyderabad



హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ మెట్రో లిమిటెడ్
మెట్రో రైల్ భవన్, రసూల్‌పురా, హైదరాబాద్-500 003
ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన

నిట్ నం.02/EE/HAML/2025-26 తేది: 27.05.2025

క్ర.సం.1, పని యొక్క పేరు: మొత్తం పనుల సంఖ్య (2): హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్ట్ ఫేజ్-II-కారిడార్-VI-దారుల్‌షిఫా నుండి చాంద్రాయనగుట్ట రోడ్ వెడల్పు చేయడం-ఓల్డ్ సిటీ కారిడార్‌లో రోడ్ వెడల్పు క్రింద ప్రభావితమయ్యే ఆస్తుల యొక్క కూల్చే తొలగింపు. అంచనా మొత్తం/ECV: రూ.83.20 లక్షలు (2-పనులు) డౌన్‌లోడింగ్ ప్రారంభ తేదీ, సమయం: 29.05.2025 సా.4.00 గం. బిడ్స్ స్వీకరణకు చివరి తేదీ, సమయం: 03.06.2025 ఉ.11.00 గం. సంప్రదించటానికి వివరాలు: ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సెల్: 9949765632. అన్ని తదుపరి వివరాలు నెట్ పై ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ www.tender.telangana.gov.in వద్ద చూడవచ్చును.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, HAML

DIPR.No.2782-PP/CL/Advt/1/2025-26, తేది: 29.05.2025

వార్త

జీవితం ఒక క్షేత్రం. దాని ఫలసాయం నీవు నాటే విత్తుల మీద ఆధారపడి ఉంటుంది.

-బీచర్

# విస్తరిస్తున్న అవయవ వ్యాపారం!

ఆశయం జీవితానికి విలువ నేర్పుతుంది. ఆశ ఆటపట్టిస్తుంది. అదే ఆశ మరో ఆడుగు ముందుకు వేసి అత్యాశగా మారి దురాశగా రూపాంతరం చెందితే సమాజంపై తీవ్ర ప్రభావం పడుతుంది. కష్టపడకుండా తెల్లవారేసరికి లక్ష్మీపుత్రులు కావాలనే దురాశతో కొందరు చేయరాని, చేయకూడని పనులు చేస్తున్నారు. ఈ డబ్బు సంపాదనలో మంచి, చెడు ఆలోచించడం లేదు. ఏమి చేసి అయినా డబ్బు సంపాదించాలనే ఆరాటం పెరిగిపోతున్నది. ఇదిఅది అని కాదు ఎక్కడబడితే అక్కడ డబ్బుసంపాదనే ధ్యేయంగా కొందరు చేయరాని, చేయకూడని పనులు చేయడానికి వెనుకాడడం లేదు. మానవ అవయవాలు, జీవితాలతో వ్యాపారం చేసే దుస్సంప్రదాయానికి తెగపడుతున్నారు. ఈ డబ్బు సంపాదన ఆరాటంలో రకరకాల మార్గాలను అనుసరిస్తున్నారు. ఏకంగా ఇన్సూరెన్స్ చేయించి ఆ తర్వాత వ్యక్తులను హతమార్చి డబ్బు ఖాజేసే ఘరానా కార్యక్రమం గతంలో వెలుగుచూసింది. ఆ మధ్య నిజామాబాద్ జిల్లాలో జరిగిన సంఘటన ఆశ్చర్యమే కాదు ఆవేదన కలిగించింది. రోజువారి నిరుపేద అయిన వ్యక్తికి ఏకంగా నలభైఐదు లక్షల రూపాయల ఇన్సూరెన్స్ చేయించారు. ఆ తర్వాత ప్రమాదంలో చనిపోయినట్లు రికార్డులు సృష్టించి ఇన్సూరెన్స్ డబ్బులను భోంచేసేందుకు రంగం సిద్ధం చేశారు. స్థానిక పోలీసులకు సందేహాలు తలెత్తడంతో మొత్తం కథ బయటపడింది. మనుషుల ప్రాణాలు అత్యంత కిరాతకంగా తీసిదాన్ని డబ్బుగా మార్చుకోవడం కంటే మరొకటి ఉండదేమో. ఇక మానవ అవయవాల వ్యాపారం కూడా తెలంగాణలో అటు ఆంధ్రప్రదేశ్‌లోనూ జరగనే జరుగుతున్నాయి. అప్పుడప్పుడు ఈ వ్యవహారం పోలీసుల దృష్టికి వచ్చినా నిర్దిష్టమైన చర్యలు తీసుకొని చరమగీతం పాడలేకపోతున్నారు. మరొక పక్క కిడ్నీల వ్యాపారం చాపకింద నీరులా విస్తరిస్తున్నది. ఎందరో అమాయకులు ముఖ్యంగా యువకులు బలైపోతున్నారు. శ్రీలంక రాజధాని కొలంబో కేంద్రంగా ఈ రాకెట్ కొనసాగుతున్న విషయం గతంలో బయటపడింది. విజయవాడ ప్రాంతంలో కూడా మరొక ముఠా పోలీసులు పట్టుకున్నారు. రోగికి అవసరమైన కిడ్నీ ఇచ్చే దాతలను రోగికి దగ్గర బంధువులు అంటూ నకిలీ పత్రాలు సృష్టించి సంబంధిత అధికారుల సంతకాలు ఫోర్జరీ చేసికిడ్నీలు అమ్మేఇద్దరు వ్యక్తులు గతంలో పోలీసులకు పట్టుపడ్డారు. ఇటీవల హైదరాబాద్ సరూర్‌నగర్‌లో ఏకంగా ఒకఆస్పత్రిలో కిడ్నీలు మార్చేందుకు ఏర్పాట్లు చేస్తున్న సమయంలో అందిన సమాచారం మేరకు అధికారులు చేసిన అకస్మిక దాడుల్లో విస్తుపోయే విషయాలు వెలుగు చూస్తున్నాయి. ఇతర రాష్ట్రాలతోనే కాదు పొరుగు దేశాలతో ఈ నేరాలకు సంబంధం ఉన్నట్లు తెలియడంతో ఈ కేసును నేరపరిశోధనా విభాగానికి అప్పగించారు. కిడ్నీఅమ్ముకొన్న వ్యక్తి కంటే మధ్యవర్తులకే లాభదాయకంగా ఉండడంతో గతంలో కిడ్నీ అమ్మిన వ్యక్తే ఈ వ్యాపారానికి దళారీగా మారిపోయాడు. కిడ్నీగ్రహిత నుంచి అరవై లక్షల వరకు వసూలు చేసుకుంటే కిడ్నీ ఇచ్చిన వ్యక్తికి ఐదు, పదిలక్షలే ఇస్తున్నట్లు దర్యాప్తులో తెలిసింది. మిగిలింది డాక్టర్లు, అందరి కంటే అగ్రభాగం దళారీకే చెందుతున్నట్లు బయటపడింది. మారిన ఆహార అలవాట్లతో కిడ్నీవ్యాధులు దేశ వ్యాప్తంగా తెలుగు రాష్ట్రాల్లో బాగా పెరిగిపోయాయి. వ్యవసాయరంగంలో పెరుగుతున్న క్రిమిసంహారక మందులు, రసాయనిక ఎరువులు, ప్రజారోగ్యంపై తీవ్రప్రభావం చూపుతున్నాయి. దీనికితోడు వాతావరణ కాలుష్యం, జీవన విధానంలో మార్పులు కారణంగా మూత్రపిండాలు, కాలేయ వ్యాధులు విస్తరిస్తున్నాయి. దేశవ్యాప్తంగా కోటి మందికిపైగా మూత్రపిండాలకు సంబంధించిన దీర్ఘకాలిక ఆరోగ్యసమస్యలతో కొట్టుకమిట్లాడుతున్నట్లు అంచనా. అవసరం మేరకు మూత్రపిండాలు ఇచ్చే దాతలు ముందుకు రావడం లేదు. ఒక్క తెలుగు రాష్ట్రాల్లోనే దాదాపు లక్షన్నర మందికిపైగా మూత్రపిండాలు పనిచేయక డయాల్సిస్‌తో జీవనం సాగిస్తున్నారు. వీరికి మార్పిడి చికిత్స ఒక్కటే పరిష్కారం. అయితే ఇందుకు నలభై, యాభై లక్షల రూపాయల వరకు వ్యయం చేయాల్సి ఉంటుంది. నిరుపేదలు అంతటి ఖర్చును పెట్టుకునే పరిస్థితుల్లోలేరు. ప్రభుత్వం నుండి ఈ విషయంలో పెద్దగా శ్రద్ధ కన్పించడం లేదు. ప్రమాదంలో బ్రెయిన్‌డెడ్ అయి కోమాలో ఉన్న వ్యక్తుల నుంచి అవయవాలు సేకరించి 'జీవన్‌ధార్' పథకం కింద ముందుగా నమోదు చేయించుకున్న వారికి సినియార్టీని బట్టి మార్పిడి చికిత్స చేస్తున్నారు. అయితే దాత నుండి అవయవాలు వేరు చేసిన తర్వాత వీలైనంత త్వరగా రోగికి అమర్చాల్సి ఉంటుంది. హైదరాబాద్ వంటి నగరాల్లో తప్ప మిగిలిన ప్రాంతాల్లో ఈ మార్పిడి చికిత్స సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన డాక్టర్లు కానీ, పరికరాలు కానీ వసతులు కానీ లేవు. ఇటు తెలంగాణలో, అటు ఆంధ్రప్రదేశ్‌లో డయాలసిస్ చేయించుకునే ఆర్థిక స్తోమత లేక మంచానికే పరిమితమై రోజురోజుకూ కృంగికృశిస్తూ మరణం కోసం ఎదురు చూస్తున్నారు. నరక యాతనను అనుభవిస్తూ యమలోకానికి పయనం కడుతుంటే ఏమీ చేయలేని నిస్సహాయక స్థితిలోఉన్న కుటుంబ సభ్యులు పడుతున్న వేదన అంతా ఇంతా కాదు. తెలంగాణ గత ప్రభుత్వం ఈ డయాలసిస్ సెంటర్లు పెంచి పేదలకు ఉచితంగా చికిత్స అందించే ఏర్పాటు చేసింది. అది అవసరం మేరకు కిడ్నీ బాధితులందరికీ అందుబాటులో లేదని చెప్పొచ్చు. పాలకులు ఈ విషయంలో శ్రద్ధ తీసుకొని అటు కిడ్నీల వ్యాపారానికి ఫుల్‌స్టాప్ పెట్టించడమే కాక ఇటు ప్రభుత్వపరంగా చర్యలు తీసుకొని మార్పిడి చికిత్స సామాన్యులకు అందుబాటులోకి వచ్చేలా చేయాల్సిన అవసరం ఉంది.

నొప్పించే మాటలు, అసూయ, దురాశ, కోపం వంటి దుర్లక్షణాలు మానండి. అదే న్యాయసంగతమైన మార్గం అవుతుంది.



తిరుక్కురళ్

బలీయమైన విశ్వాసాలకు, నైతిక సూత్రాలకు కట్టుబడని వారు ఏ పార్టీలో ఉన్నా వారికి ఆ పార్టీకి కూడా క్షేమం కలగదు.



ఆండర్సన్

## ప్రజావాక్కు



### ప్రకటనల వ్యవస్థను ఏర్పాటు చేయాలి

మనదేశంలో నదులు, చెరువులు, జలపాతాలు, సముద్రాల వద్ద అనేక మంది నీట మునిగి మరణిస్తున్నారు. ఇందులోపిన్నలు, పెద్దలు, వృద్ధులు అందరూ ఉంటున్నారు. అవగాహనాలోపం, తగు జాగ్రత్తలు పాటించకపోవటం వల్ల ఇటువంటి సంఘటనలు జరుగుతున్నాయి. ఇవి నివారించతగిన మరణాలు. ఈత రాకుండా లోతైన నీటిలోకిదిగటం అతిప్రమాదకరం. అన్నీతెలిసి కూడా కొందరు నీటిలోకి దిగి సాహసాలకు ఒడిగడుతుంటారు. సరదా కోసం చేసే పని వారి తల్లిదండ్రులకు, బంధుమిత్రులకు క్షోభనుమిగులుస్తున్నాయి. ప్రభుత్వాలు ఇటువంటి సంఘటనల పట్ల ప్రజలలో అవగాహన తేవాలి. నీరు ఉండే అన్ని పర్యాటక ప్రదేశాలు, పుణ్యతీర్థాల వద్ద నిరంతరం మైకు ద్వారా జాగ్రత్తలు, హెచ్చరికలు తెలిపే ఆటోమేటిక్ ప్రకటనల వ్యవస్థను తప్పని సరిగా ఏర్పాటు చేయాలి.

- కప్పగంతు వెంకట రమణమూర్తి, సికింద్రాబాద్

### ఆందోళనకరంగా మారుతున్న ట్రాఫిక్ సమస్య!

ఇటీవల కాలంలో మనం గమనించగలిగిన ఒక ముఖ్యమైన సామాజిక సమస్య ట్రాఫిక్ సమస్య. ఇది కేవలం మెట్రో నగరాలకే పరిమితం కాకుండా, చిన్న పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లోనూ తీవ్రతరమౌతుంది. ఈ మధ్య కాలంలో వాహనాల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. ప్రతి కుటుంబంలో కనీసం రెండు వాహనాలు ఉండటం సహజమే అయిపోయింది. కానీ ఈ పెరుగుతున్న వాహానాల సంఖ్యకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు, రోడ్ల విస్తీర్ణం, ట్రాఫిక్ నియంత్రణవిధానాలు పెరగకపోవడం వల్ల అనేక సమస్యలు తలెత్తుతున్నాయి.

-తోట యోగేందర్, మిర్యాలగూడ, నల్లగొండ జిల్లా

### టీచర్ల బదలీ షెడ్యూల్ గడువు పెంచాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉపాధ్యాయుల బదలీల కోసం రూపొందించిన ట్రాన్స్ఫర్ అప్లికేషన్ సాఫ్ట్వేర్‌లో అనేక సాంకేతిక లోపాలు ఉన్నాయి. దీంతో ఉపాధ్యాయులకు రావాల్సిన స్టేషన్ పాయింట్లు సర్వీస్ పాయింట్లు సరిగ్గా రావడం లేదు. ముఖ్యంగా రీఅపోర్షన్ గురవుతున్న ఉపాధ్యాయులకు పాత స్టేషన్ పాయింట్లు రావడంలేదు. టీచర్ల సమస్యలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం బదిలీల షెడ్యూల్ గడువు పెంచాలి.

-వాసిలి సురేష్, నెల్లూరు జిల్లా

### విద్యావ్యవస్థపై రాజకీయ నాటకం

రాష్ట్రంలో రాజకీయ నాయకుల పిల్లలు విదేశాలలో చదువుతారు. కానీ వీళ్ల మన ఎడ్యుకేషన్‌ని మారుస్తాం అని బూటకపు మాటలు చెప్తారు. మనం కూడా అదే నమ్ముతాము. ఎందుకని వాళ్ల పిల్లల్ని మన ప్రాంతంలోనే చదువుపించరు. అంటే విద్య వ్యవస్థను వారు మార్చరు అనే భావనతోనే కదా! ఎందుకని ఇన్ని విన్యాసాలు పదవుల కోసమేకదా ! పార్టీలకు అతీతంగా ఏ ఒక్క రాజకీయ నాయకులు ఎందుకు చేయడం లేదు. వారు చేర్పించిఅందరిని ఇన్స్పైర్ చేయచ్చుకదా. ఇలా ఐన మన విద్యా వ్యవస్థను సమూల ప్రక్షాళన చేయచ్చు. ఉదాహారణకి ప్రస్తుత కాలంలో ఒక మహిళా జడ్జి గారు ప్రభుత్వ దవాఖానలో ఒక బిడ్డకి జన్మనిచ్చింది. ఇలా ఒక పెద్ద స్థానంలో ఉన్న వ్యక్తులు చేస్తే బాగుంటది. పేరుకు విద్యావ్యవస్థకి కొన్ని వేల కోట్ల రూపాయలు కేటాయిస్తున్నాం అని గొప్పలు చెప్పుకోవడం కామన్ అయింది ఈరోజుల్లో. ఏరాజకీయ పార్టీదైన ఇదే పరిస్థితి.

-సునీల్ కుర్రె, ఆరేపల్లి, భూపాలపల్లి

### హిందీ నిర్బంధం

భారతదేశం భాషా వైవిధ్యానికి నిలయం. ఇటువంటి దేశంలో హిందీని తప్పనిసరిగా విద్యా భాషగా ప్రవేశపెట్టాలన్న కేంద్ర ప్రభుత్వ యత్నాలు భాషల సమానత్వానికి విరుద్ధంగా ఉన్నాయి. దక్షిణాది రాష్ట్రాలు, ముఖ్యంగా తమిళనాడు, దీనికి తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. తమిళనాడు ఎప్పటి నుంచో ద్విభాషా విధానాన్ని (తమిళం, ఆంగ్లం) అనుసరిస్తూ, హిందీని తిరస్కరిస్తోంది. ఇటీవల సీఎం స్టాలిన్ నేతృత్వంలో హిందీ నిర్బంధానికి వ్యతిరేకంగా పార్టీ శ్రేణులతో ప్రతిజ్ఞ చేయడం ఈ అసంతృప్తికినిదర్శనం. త్రిభాషాసూత్రాన్ని అమలుచేయలేదని కేంద్రం తమిళనాడుకు రూ.573 కోట్ల విద్యానిధులను నిలిపి వేసింది.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ఇజ్రాయెల్‌ను మందలించాలి

ఎంత చెడ్డ మనిషికైనా ఎంతో కొంతమంచితనం ఎక్కడో హృదయాంతరాలలో ఉంటుందంటారు మనపెద్దలు. ఇజ్రాయెల్‌లో ఆదేశ ప్రధానమంత్రి రూపంలో ఉన్నాడు. ఆకలిగొన్న వారికి ఆహారం తీసుకొస్తున్న వాహానాన్ని తన సైనిక బలంతో ఆపివేయడంవలన ఆకలిబాధ భరించలేక అనేకపసిప్రాణాలు గాలిలో కలసిపోయాయి. బ్రిటన్, ఫ్రాన్స్, కెనడా స్వల్పంగా మందలించడంతో కడుపు నిండని ఆహార పదార్థాలను అందించడానికి ఒప్పుకున్నాడట. కరుడుగట్టిన మూర్ఖుడు.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

మన వి — ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# భారత్ అగ్రరాజ్యంగా అవతరించాలి!

**మీడియాలో వచ్చిన యు.యస్.డిఫెన్స్ ఇంటెలిజెన్స్ రిపోర్టులోని విశేషాల వల్ల ఏ విధంగా భారత్ తన ఆయుధ సంపత్తితోపాటు న్యూక్లియర్, కన్వెన్షనల్, అన్ కన్వెషనల్ యుద్ధనైపుణ్యాన్ని సాంకేతిక పరిజ్ఞానంతో పెంపొందించుకోవాల్నో సంపూర్ణంగా తెలుసుకోవటానికి సహాయపడినట్లుగానే భావించాలి. భారత్ ఆర్థికవ్యవస్థను ఇతర దేశాలకు అందనంతగా పెంచుకొని ప్రపంచంలో నాలుగవస్థానం తెచ్చుకుంది. ఈ పరిణామం వల్ల భారత్ అగ్రదేశంగా ప్రపంచం యావత్తూ లెక్కించే స్థాయికి చేరుకుంది. అందుకనే చైనా, పాకిస్థాన్‌లతోపాటు అమెరికా కూడా దెబ్బతీసే ప్రయత్నాలు ముందు ముందు తలపెట్టే అవకాశం ఉంది. ఆర్థికవ్యవస్థ అభివృద్ధేకాదు, రాజకీయంగా కూడా ఈ దేశాలతో సమానంగా ఎదిగే దిశగా ఆపరేషన్ సిందూర్‌తో ముందడుగు వేసింది.**



రావులపాటి సీతారాంరావు

ప్రపంచంలోని ఆర్థికవ్యవస్థలలో భారత్ నాల్గవస్థానానికి ఎగబాకటం అద్భుత పరిణామం అని చెప్పకతప్పదు. నాలుగు ట్రిలియన్ డాలర్లుగా మన ఆర్థికవ్యవస్థ ఎదగటం అందరికీ గర్వకారణం. జపాన్‌ను అధిగమించి నాల్గవ స్థానాన్ని ఆక్రమించుకోవటం నిజంగా ప్రభుత్వం ఆర్థిక ప్రయోగాలలోవెలువర్చిన నేర్పరితనం, పనితీరు, ఇతర దేశాలకు విస్మయాన్ని కలిగిస్తుంది. అమెరికా, చైనా, జర్మనీల తర్వాత భారతదేశం అగ్రస్థానాల జాబితాలో చోటు చేసుకుంది. రాజకీయంగా అందుకనే భారత్ ఎత్తుగడల పరిశీలన అవసరం. చైనాను భారత్‌కు ప్రథమ శత్రువుగా బైటికి చెప్పకపోయినా, ప్రపంచ దేశాలు గుర్తిస్తున్నాయి. అయితే ఈ విషయంలో భారత్ ఆలోచనలు ఏవిధంగా ఉన్నాయో అని విదేశీ డిఫెన్స్ ఏజెన్సీలు కూడా అంచనాలు వేస్తున్నాయి. అమెరికా డిఫెన్స్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ (డి.ఐ.ఏ) 2025 వరల్డ్ వైడ్ థ్రెట్ ఎసెస్‌మెంట్ జరిపింది. ఆ ఎసెస్‌మెంట్‌లో భారత్ గురించి కొన్ని ఆసక్తికరమైన విషయాలు వెలిబుచ్చింది. 'ఇండియా చైనాను ప్రథమ శత్రువుగా భావిస్తున్నది. పాకిస్థాన్‌ను ఒక సెక్యూరిటీ ప్రాబ్లెం'గా చైనాకు అనుబంధంగా ఉండే దేశంగానే అనుకుంటున్నది. అందుచేత ప్రధాన మంత్రి నరేంద్రమోడీ, దేశానికి అనుసరించే విదేశాంగ విధానం, డిఫెన్స్‌లక్ష్యాలు, ప్రపంచ నాయకత్వాన్ని సాధించే విధంగా చైనాను సమర్థవంతంగా ఎదుర్కొనే రీతిలో, న్యూఢిల్లీ మిలటరీ పవర్‌ను పెంచుకొనే తీరులో ఉంటాయి అని ఈ మధ్య విడుదలయిన వారి రిపోర్టులలో పేర్కొనటం భారత దేశం గమనంలోకి తీసుకుంటుంది. అంతేకాదు మరికొన్ని విశ్లేషణలు కూడా ఆ రిపోర్ట్‌లో ఉన్నాయి. పహెల్గాం దాడి తర్వాత ఆపరేషన్ సిందూర్ ఎదురుదాడి వల్ల వచ్చిన ఒక అవగాహనతో భారత్ ముందడుగు వేస్తున్నది. ముందు ముందు ఎదుర్కోవాల్సిన చైనాప్రభావం అధిగమించడానికీ, ప్రపంచాధిపత్యం సాధించడానికీ, త్వరితగతిన డిఫెన్స్ సహచరత్వం పొరుగు దేశాలతో పటిష్టంగా ఏర్పరుచుకొనే ప్రయత్నంలో పడింది. అందుకనే ట్రయినింగ్, ఆయుధాల అమ్మకాలు, సమాచారాన్ని పంచుకోవటంతోపాటు డిఫెన్స్ ఎక్స్‌ర్‌సైజులు కూడా హిందూ మహాసముద్ర ప్రాంతాలలో విరివిగా చేస్తున్నది. ఆర్మీపరంగా బలపడాల్సిన అవసరం, ప్రాముఖ్యత ఇప్పుడు భారత్ పూర్తిగా గుర్తించటం వల్లనే ఆ దిశగా ఫలితాలు సాధించడానికి ప్రయత్నలోపం లేకుండా కృషి చేస్తున్నది. వివిధ దేశాల బలాబలాలను అంచనా వేసుకొని అందుకు అనుగుణంగా ఏ విధంగా లక్ష్యసాధనతో ముందుకు వెళ్లాలనే ఆలోచనతోపాటు కృషి కూడా భారత్ చేస్తున్న మాట నిజం. ఇండియా సౌత్ ఈస్ట్ ఏషియన్ రాజ్యాలతో మరింతగా సంబంధాలను వృద్ధి చేసుకోవడానికి అంటే బ్రిక్స్, షాంగై కోపరేషన్ ఆర్గనైజేషన్‌లతో పరిస్థితులను బాగా మెరుగుపర్చుకొనే దిశగా నడుస్తున్నది. రష్యా వల్ల భారత్ 2024లో మిలటరీని ఆధునికరించుకోగలిగింది.




2025 సంవత్సరంలో కూడా రష్యాతో సంబంధాలు బాగానే ఉంచుకోటానికి కారణం రష్యాతో ముడిపడిన బంధం వల్ల ఆర్థికంగా, డిఫెన్స్‌పరంగా, లాభపడటంతోపాటురష్యా, చైనాల మధ్య బంధం బలపడకుండా ఉండటానికే. అయితే ప్రధాని మోడీ క్రమక్రమంగా రష్యా నుంచి మిలటరీ పరికరాలు సరఫరా చేసుకోవడం తగ్గించుకుంది. అయినప్పటికినీ రష్యన్ స్పేర్‌పార్ట్స్ కొన్న రష్యన్ టాంక్స్, ఫైటర్ ఎయిర్ క్రాఫ్ట్స్ నిమిత్తం కొనుగోలు చేస్తూనే ఉంది. భారత్ మిలటరీ సామర్థ్యానికి ఈ ఆయుధ సంపత్తి వెన్నుముకలాంటిది. చైనాతో పాకిస్థాన్ బెదరింపులను తట్టుకోటానికి ఈ ఆయుధాలు అవసరం కూడా. ప్రధాని మోడీ 'మేడ్ ఇన్ ఇండియా' పాలసీని బహుళార్థ సాధనలో వినియోగిస్తూనే ఉన్నారు. డొమెస్టిక్ డిఫెన్స్ ఇండస్ట్రీ సప్లయి విధానంలో మిలటరీ ఆధునీకరణలో భారత్‌లో తయారు చేసిన, చేస్తున్న వాటినే వాడుతుండటం విశేషం. 2024లో భారత్ మిలటరీని ఆధునీకరించటం మొదలుపెట్టింది. దానివల్ల న్యూక్లియర్ కాపబుల్ డెవలప్‌మెంటల్ అగ్ని -2 ప్రైమ్ మీడియం రేంజీ బాలిస్టిక్ మిసైల్స్ (ఎం.ఆర్.బి.యం), అగ్ని-5, (మల్టిపల్, ఇండిపెండెంట్లీ టార్గెట్‌బుల్ రీ ఎంట్రీ వెహికల్ తోపాటు సెకండ్ న్యూక్లియర్ పవర్డ్ సబ్ మెరైన్‌ను కూడా కమిషన్ చేయగలిగింది. దీనివల్ల న్యూక్లియర్ ఎబిలిటీ, సంపత్తి, ఒక విధంగా మేడ్ ఇన్ ఇండియా ఆలోచనలతో శత్రువులను ఎదుర్కోటానికి భారత్ తనను తాను సిద్ధపర్చుకోవటం జరుగుతున్నది. పాకిస్థాన్ భారత్‌ను ఎదుర్కోటానికి మిలటరీ ఆధునీకరణతోపాటు, యుద్ధంలో వాడాల్సిన న్యూక్లియర్ ఆయుధ సంపత్తిని మెరుగుపర్చుకుంటున్నది. సాంప్రదాయ మిలటరీ సంపత్తితో యుద్ధాలు జయించే భారత్‌కు దీటుగా జవాబివ్వడానికి ఈ విధమైన ఆధునీకరణ అవసరమని పాకిస్థాన్ భావిస్తున్నది. విదేశాల నుంచి స్నేహ దేశాల నుంచి పాకిస్థాన్ డబ్ల్యుయూ-ఎం-డీ అప్లయి చేసే వస్తువులు కూడా ఇండియాను దెబ్బతీయడానికి తెప్పించుకుంది. (పహెల్గాం ఎటాక్ తర్వాత ఆపరేషన్ సిందూర్‌తో కొత్త తరహా దాడికి దిగినభారత్‌తో అలాంటి పాకిస్థాన్ ఆయుధాలుకూడా పనికిరాలేదని భారత్ యుద్ధనిపుణులు అనుకోవడంలో ఆశ్చర్యం లేదు. రిపోర్టులో ఈ వివరాలు లేవు. కేవలం మన నిపుణుల అంచనా మాత్రమే. ఇండియా, చైనాలమధ్య జరిగిన అక్టోబర్ 2024 ఒడంబడిక (డిప్సాంగ్, డెమ్‌చోక్‌లో ఒకరికొకరు తలపడకుండా ఉండేందు కోసం చేసుకున్న ఒప్పందాన్ని ప్రస్తావిస్తూ ఈ రిపోర్టు ఎన్నోఏళ్ల నుంచి ఉన్న వైరం ఈ ఒప్పందం వల్ల సమిసిపోలేదు అనికూడా పేర్కొంది. ఇంకా అడపాదడపా ఈగొడవ తాలూకు ఛాయలు (2020 ఘటనలో లైన్ ఆఫ్ యాక్చువల్ కంట్రోల్ దాటారని ఇరు దేశాల సైన్యాలు గొడవపడి సైనికుల ప్రాణాలు పోగొట్టుకున్నాము) చెదురు మదురు సంఘటనలతో బయటపడ్తూనే ఉన్నాయి అని ఈ రిపోర్టులో పొందుపర్చటం గమనించక తప్పదు. మీడియాలో వచ్చిన యు.యస్.డిఫెన్స్ ఇంటెలిజెన్స్ రిపోర్టులోని విశేషాల వల్ల ఏ విధంగా భారత్ తన ఆయుధ సంపత్తితోపాటు న్యూక్లియర్, కన్వెన్షనల్, అన్ కన్వెషనల్ యుద్ధనైపుణ్యాన్ని సాంకేతిక పరిజ్ఞానంతో పెంపొందించుకోవాల్నో సంపూర్ణంగా తెలుసుకోవటానికిసహాయపడినట్లుగానే భావించాలి. భారత్ ఆర్థికవ్యవస్థను ఇతరదేశాలకు అందనంతగా పెంచుకొని ప్రపంచంలో నాలుగవస్థానం తెచ్చుకుంది. ఈ పరిణామంవల్ల భారత్ అగ్రదేశంగా ప్రపంచం యావత్తూ లెక్కించే స్థాయికి చేరుకుంది. అందుకనేచైనా, పాకిస్థాన్‌లతోపాటు అమెరికా కూడా దెబ్బతీసే ప్రయత్నాలు ముందు ముందు తలపెట్టే అవకాశం ఉంది. ఆర్థికవ్యవస్థ అభివృద్ధేకాదు, రాజకీయంగా కూడా ఈదేశాలతో సమానంగా ఎదిగే దిశగా ఆపరేషన్ సిందూర్‌తో ముందడుగువేసింది. ●

# ప్రపంచ దేశాలను దూరం చేసుకుంటున్న ట్రంప్ విధానాలు

డాక్టర్. కోలాహలం రామ్ కిశోర్

డొనాల్డ్ ట్రంప్ అధ్యక్షతన అమెరికా ప్రపంచ పటంలోని స్థానాన్ని గణనీయంగా మార్చింది. అతని విధానాలు, ప్రసంగాలు మిత్రరాజ్యాలను దూరం చేశాయి. ప్రత్యర్థులను ప్రోత్సహించాయి. ముఖ్యమైన అంశాలపై అంతర్జాతీయ సహకారాన్ని బలహీనపరిచాయి. అమెరికా దీర్ఘకాలంగా దాని విదేశీ జోక్యాల వల్ల విమర్శలను ఎదుర్కొంటుంది. ఇప్పుడు ట్రంప్ పాలనతో మరింత స్థిరపర్చింది. ఇప్పుడు అమెరికా ను స్వార్థపూరిత దేశంగా చిత్రీకరించబడింది. సహజంగా ప్రపంచంలో అమెరికా పట్ల ఉన్న ద్వేషాన్ని ట్రంప్ పాలన మరింత విశాలం చేసింది. ట్రంప్ అత్యంత హానికరమైన వారసత్వాలలో ఒకట బహుళపక్ష వాదాన్ని తిరస్కరించడం. అతను పారిస్ క్లైమేట్ ఒప్పందం నుండి అమెరికాను వైదొ లిగేలా చేశారు. వాతావరణ మార్పులతో పోరాడే ప్రపంచ ప్రయత్నాలను విస్మరించాడు. అలాగే, ఇరాన్ అణు ఒప్పం దం (జేసీపీఓఏ) నుండి బయటకు వచ్చి, మధ్య ప్రాచ్యంలో అస్థిరతను పెంచారు. ఈ చర్యలు అమెరికా సామూహిక భద్రత కంటే స్వల్పకాలిక రాజకీయ ప్రయోజనాలకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తుందనే అభిప్రాయాన్ని ధృవపరిచాయి. వాణిజ్య యుద్ధాలు కూడా ట్రంప్ మరొక నిదర్శనం. కెనడా, యూరోపియన్ యూనియన్ జపాన్ వంటి మిత్రదేశాలపై సుంకాలు విధించడం ద్వారా, ఈఆర్థిక భాగస్వాములను సహకారులుగా కాకుండా 'పరాన్న జీవులుగా' చిత్రీకరించారు. ట్రంప్ చర్యలు ప్రపంచ సరఫరా గొలుసులను దెబ్బతీసాయి. ఎత్తుకు పైఎత్తు వేసే జిత్తుల మారి తనాన్ని పెంచేలా చేశాయి. వాణిజ్యాన్ని 'జీరోసమ్' గేమ్‌గా చూడటం ద్వారా, అమెరికా నాయకత్వంపై నమ్మకాన్ని కోల్పోయింది. ట్రంప్ అధికారవాద నాయకులతో ఉన్న సన్నిహిత సంబంధాలు అమెరికాకు ఉన్న కన్నింగ్ ఇమేజ్‌ను పెంచాయి. వ్లాదిమిర్ పుతిన్, కిమ్ జాంగ్‌అన్ వంటినాయకులను మెచ్చుకోవడం, ప్రజాస్వామ్యాలు నియంతృత్వాల మధ్య తేడాలు లేవని సూచించింది. సిరియా నుండి అకస్మాత్తుగా సైనికులను వెనక్కి తీసుకోవడం, ఐఎస్ ఐఎస్‌తో పోరాడిన కుర్దిష్ మిత్రులను ద్రోహం చేయడం వంటివి అమెరికా వాగ్దానాలు నమ్మదగినవి కావని ప్రపంచానికి చాటింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ పట్ల అతని వైఖరి కూడా విధ్వంసకరమైనది. కొవిడ్ 19 మహమ్మారి సమయంలో (డబ్ల్యూహెచ్‌ఓ)కు నిధులను కత్తిరించడం అమానుషం. ఆరోగ్య విషయంలో అంతర్జాతీయ సహకారా న్ని విస్మరించడం వంటివి అతని 'అమెరికా ఫస్ట్' విధానం స్వార్థపూరిత ప్రమాదాలను బయట పెట్టాయి. దేశీయంగా, ఆఫ్రికన్ దేశాలను 'చెత్త దేశాలు' అని పిలవడం, వలస దారులపై దాడిచేయడం, జాతి వివక్ష వ్యతిరేక ప్రదర్శనలను విస్మరించడం వంటి ట్రంప్ విభజనకరమైన ప్రసంగాలు అమెరికా ఒక జాత్యాహంకార, విదేశీ విరోధ శక్తిగా భావించబడేలా చేశాయి. ట్రంప్ తర్వాతి నాయకులు మిత్ర రాజ్యాలతో సంబంధాలు మరమ్మత్తు చేయవచ్చు, కానీ నష్టం అలాగే మిగిలిపోయింది. అమెరికా అనూహ్యమైన, స్వార్థ పూరితమైన దేశంగా సహకారానికి విరుద్ధంగా ఉన్న దేశంగా ప్రపంచం చూసింది. వాతావరణ మార్పులను తిరస్కరించడం, వాణిజ్య యుద్ధాలు, మిత్రులను వదిలేయడం వంటి ట్రంప్ విధానాలు అమెరికాను ప్రపంచానికి శత్రువుగా చూపే భయాలను నిజం చేశాయి. నమ్మకాన్ని పునరుద్ధరిం చడానికి కేవలం పాలన మారడం సరిపోదు. బహుళపక్ష సహకారానికి కట్టుబడటం అవసరం. ●

# రైతులను ముంచుతున్న 'నకిలీ'లు

కామిడి సతీష్ రెడ్డి

వానా కాలం సీజన్ వచ్చిందంటే చాలు రైతులకు నకిలీల బెడద తప్పడం లేదు. ఆరుగాలం శ్రమించి సాగుచేస్తే తీరా చేతికొస్తుందనుకున్న పంట రాకపోవడంతో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. దీంతో రైతు కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. మొదట్లోనే నకిలీ విత్తనాల ఆటకట్టిస్తే పంట చేతికొచ్చి, నష్టాల్లేకుండా ఉంటుందని రైతులు పేర్కొంటున్నారు. వానాకాలం సీజన్ కంటే ముందే నకిలీ విత్తన ముఠా చేయని ప్రయత్నమంటూ ఉండదు. లూజ్ విత్తనాలను ఆకర్షణీయమైన కవర్లలో ప్యాకింగ్ చేసి రైతులకు తక్కువ ధరలకే అంటగడుతూ నిలువునా మోసం చేయడం దళారులకు అలవాటుగా మారింది. అధికార యంత్రాంగం ఎన్నిచర్యలు తీసుకుంటున్నా, ఏదో ఒకచోట పట్టుబడుతూనే ఉన్నాయి. ప్రతీ వానాకాలం సీజన్‌లో రాష్ట్ర వ్యాప్తంగా నాసిరకం విత్తనాల బెడద రైతాంగానికి పెను సవాల్‌గా మారింది. అసలు ఏదో, నకిలీ ఏదో గుర్తించలేని విధంగా విత్తనాలు మార్కెట్‌లో ఉండటంతో రైతాంగం తీవ్రంగా నష్టపోతుంది. ప్రధానంగా వరి, పత్తి విత్తనాలు నాసిరకం కావడంతో రైతులకు నష్టాలు తప్పడంలేదు. తీరా పత్తి పంటలో దిగుబడి రాక రైతులు ఆర్థికంగా దెబ్బతింటుండగా వరిలో సైతం తెగుళ్లు, తాలు, నాణ్యతలేకపోవడంతో రైతులు పంట చేతికొచ్చే సమయంలో లబోదిబోమంటున్నారు. వరి, పత్తి విత్తనాల విషయంలో దళారులదే పెత్తనమైంది. గ్రామీణ ప్రాంతాల్లో దళారులు రైతులను మచ్చిక చేసుకుని తక్కువ ధర, అధిక దిగుబడులు, తక్కువ సమయంలో పంట చేతికి వస్తుందని నమ్మించి నాసిరకం విత్తనాలు అంటకడుతున్నారు. రాష్ట్రప్రభుత్వ ఆదేశాలమేరకు ప్రత్యేక బృందాలు ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తున్నా దళారుల దందాను నిలువరించలేకపోతున్నారు. గత ఏడాది మేలో అన్నిజిల్లాల్లో వ్యవసాయ శాఖ విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. పలు జిల్లాల్లో పలుచోట్ల కేసులను కూడా నమోదు చేసిన సందర్భాలున్నాయి. ఒకానొక దశలో పీడీ యాక్టును కూడా అమలు చేశారు. అయినప్పటికీ విత్తనాల నాణ్యతపై పలు అనుమానాలు వ్యక్తమవుతూ వస్తున్నాయి. పెట్టుబడులు చేతిలో లేని రైతులు తక్కువ ధరకు వచ్చే విత్తనాలను తీసుకుని వేసిన సందర్భాలూ ఉన్నాయి. దీంతోనే రైతులు నష్టపోతున్నారు. తాజాగా ఆయా జిల్లాల్లో ఉన్నతాధికారులు టాస్క్‌ఫోర్స్‌లను ఏర్పాటుచేస్తూ ఆదేశాలు జారీ చేశారు. వ్యవసాయ శాఖతోపాటు పోలీసుశాఖ, రెవెన్యూశాఖ సమన్వయంతో పలు టీంలు ఏర్పడి తనిఖీలు విస్తృతంగా చేయాలని నిర్ణయించాయి. అయితే ప్రతీ సంవత్సరం తనిఖీలు చేస్తున్నా, ఎక్కడో ఒకచోట నకిలీ విత్తనాల బెడద తప్పడం లేదు. అన్ని జిల్లాల్లో గతంలో లూజు పత్తి విత్తనాలు పెద్దఎత్తున స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే. ఈ నెల నాలుగోవారం నుంచి వ్యవసాయసీజన్ ప్రారంభం కానుంది. ఇప్పటికే దుక్కులను దున్నుకునిసిద్ధం చేసుకున్నారు. ఈ నెలాఖరులోనే నైరుతి రుతుపవనాలు కేరళను తాకడంతోపాటు తెలంగాణలో సైతం ముందుగానే వర్షాలు కురిసే అవకాశాలున్నాయి. ఈనేపథ్యంలో అన్ని జిల్లాల్లో వర్షాలు కురిస్తే ముందుగానే విత్తనాలు వేస్తారు. ఈ నెలచివర్లో రోహిణి కార్తె ప్రారంభం కానుంది. రాష్ట్రవ్యాప్తంగా వరితోపాటు పత్తి అంతా కలిపి కోట్లాది హెక్టార్లలో పంటలు సాగుకానున్నాయి. కొందరు డీలర్లది ఆడిందే ఆట, పాడిందే పాటగా మారిందన్న ఆరోపణలు వస్తున్నాయి. కొందరు డీలర్లు తమకు ప్రజాప్రతినిధుల అండ ఉందని రాజకీయ పార్టీలతో సంబంధాలున్నాయని బాహాటంగా పేర్కొం



టూ దందాలకు పాల్పడుతున్నట్లు రైతుల నుంచి విమర్శలు వస్తున్నాయి. సీజన్‌లో తమ దుకాణాలను టాస్క్‌ఫోర్స్ అధికారులు తనిఖీలు చేయకుండా ఉండేలా తమకు ప్రజాప్రతినిధుల అండ ఉందని చెబుతుండటం గమనార్హం. ప్రస్తుతం టాస్క్‌ఫోర్స్‌లో పోలీస్, వ్యవసాయ, రెవెన్యూశాఖ అధికారులున్నారు. ప్రతీ సీజన్‌కు ముందు టాస్క్‌ఫోర్స్ అధికారులను తప్పుదోవ పట్టించేవిధంగా పత్తి విత్తనాలు విక్రయించే రంగంలో ముదిరిపోయిన కొందరు డీలర్లు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఈసారైనా టాస్క్‌ఫోర్స్ అధికారులు పత్తి విత్తనాలు విక్రయించే డీలర్లపై నిఘా పెట్టి తనిఖీలు చేస్తారా? అనేది వేచి చూడాల్సి ఉంది. ఆంధ్ర నుంచి నిషేధిత బీటీ3 విత్తనాలువస్తున్నాయి అమెరికా దేశంలోని మోనో శాంటోను కంపెనీకి చెంది బీటీ 3 రకం విత్తనాలపై దేశవ్యాప్తంగా నిషేధం ఉంది. బీటీ3 విత్తనాలకు కేంద్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతి లేదు. బీటీ1, బీటీ2 రకాలకు మాత్రమే అనుమతి ఉంది. దాదాపు 20 ప్రధాన కంపెనీలకు చెందిన అనుమతిగల విత్తనాలను అందుబాటులో ఉంచారు. ఇకపోతే నిషేధిత విత్తనాల వల్ల కాలుష్యంతో ముప్పువాటిల్లే అవకాశంతోపాటు అనేక రకాలుగా నష్టాలున్నాయి. వివిధ జిల్లాల్లో అత్యధికంగా పత్తి జిన్నింగ్ మిల్లులు ఉండటంతో విత్తనోత్పత్తి సులువుగా జరుగుతుంది. అన్నిరకాల విత్తనాలు నష్టం కలిగించనప్పటికీ దళారుల జోక్యంతో బీటీ2 రకం విత్తనాల పేరిట బీటీ 3 రకం విత్తనాలను అంటగడుతున్నట్లు వ్యవసాయశాఖ అధికారుల దృష్టికి సైతం వచ్చినట్లు సమాచారం. దీంతోపాటు ఆంధ్రప్రదేశ్‌లోని మాచర్ల నుంచి సైతం అన్ని జిల్లాలకు నాసిరకం విత్తనాలతోపాటు బీటీ3 రకం విత్తనాలు కూడా చేరుతున్నట్లు తెలుస్తోంది. నల్లగొండ జిల్లాలోని నాగార్జునసాగర్ సరిహద్దులోనే మాచర్ల ఉండటంతో సులువుగా వివిధ మార్గాల్లో నకిలీ పత్తివిత్తనాలు చేరుతున్నాయి. మహారాష్ట్ర నుండి కూడా వస్తున్నాయి. వాస్తవానికి అయితే చాలామంది డీలర్లు, వ్యాపారులు రైతులు పత్తి, వరి విత్తనాలు కొనుగోలు చేసిన వెంటనే వారికి బిల్లు ఇవ్వాల్సి ఉంటుంది. కానీ చాలాచోట్ల రశీదు ఇవ్వకుండా రైతులనుమభ్యపెట్టి పంపించి వేస్తున్నా సంఘటనలున్నాయి. పంట దిగుబడులు తక్కువగా వచ్చినప్పుడు రైతులు నిలదీస్తారన్న భయంతో ఏ వ్యాపారి కూడా బిల్లులు ఇవ్వడం లేదు. ఒక ఆంధ్రప్రదేశ్ నుంచే కాకుండా మహారాష్ట్ర, కర్ణాటక, ఛత్తీస్‌గడ్, గుజరాత్‌ల నుంచి కూడా వివిధ ప్రాంతాల నుంచి రాష్ట్రంలోకి రోడ్డుమార్గం ద్వారా పట్టుబడుతామన్న ఆలోచనతో కొంతమంది దళారులు రైళ్లలో తరలించడం, లేదంటే ట్రాన్స్‌ఫోర్ట్ వాహనంలో జిల్లాలకు చేరవేస్తున్నారు. ఒరిజినల్ కంపెనీలకు చెందిన ప్యాకెట్ల మాదిరిగానే నకిలీ ప్యాకెట్లు తయారుచేసి అందులో నాసిరకమైన పత్తి విత్తనాలను నింపి రైతులకు అంటగట్టే ప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలో గత సంవత్సరం వ్యవసాయ శాఖ అధికారులు వరితోపాటు పత్తి విత్తనాలకు సంబంధించిన నమూనాలను సేకరించి ల్యాబ్‌కు పంపించారు. కొంతమంది మధ్య దళారులు పత్తి వేసే రైతులను తీసుకువెళ్లి నాసిరకం విత్తనాలు అంటగట్ట డంతోపాటు వారు డిస్కౌంట్ ఇస్తున్న మాదిరిగా వ్యవహా రించి భోజనాల ఖర్చులు ఇవ్వడం, రానుపోను వాహన చార్జీలు ఇచ్చి మభ్యపెట్టి మోసం చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ప్రతీ రైతు కూడా విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలి. ఇతర ప్రాంతాల నుంచి బీటీ2 విత్తనాల పేరిట బీటీ3 విత్తనాలను అంటగట్టే ప్రమాదం ఉంది. బీటీ3ని కేంద్రం నిషేధించింది. రైతులు పూర్తి స్థాయిలో అనుమతులున్నా డీలర్లు, వ్యాపారుల వద్దే విత్తనాలను కొనుగోలు చేసి రశీదులు తీసుకోవాలి. నాణ్యమైన విత్తనాలకు మాత్రమే అనుమతి ఇవ్వాలి. లైసెన్స్ ఉన్న డీలర్ల నుంచి మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలి. మధ్య దళారుల వద్ద ఎట్టిపరిస్థితులోను విత్తనాలను కొనుగోలు చేయవద్దు. ●

# సంక్షోభాలతో బెంగాల్ సతమతం





## 'నిర్మమత' ప్రభుత్వం నడుస్తోంది..

### ముఖ్యమంత్రి మమతపై ప్రధాని మోడీ వ్యాఖ్యలు

**కోల్‌కతా, మే 29:** పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీని ఉద్దేశించి ప్రధాని నరేంద్రమోడీ తీవ్ర విమర్శలు చేశారు. ప్రస్తుతం రాష్ట్రం వరుస సంక్షోభాలతో సతమతమవుతోందని అన్నారు. ముర్షిదాబాద్, మాల్దాలో చోటుచేసుకున్న ఘర్షణలు ఆమె ప్రభుత్వ క్రూరత్వం, ఉదాసీనతకు నిదర్శనమని ధ్వజమెత్తారు. ప్రస్తుతం రాష్ట్రంలో 'నిర్మమత' ప్రభుత్వం ఉందని మండిపడ్డారు. ఆ రాష్ట్రంలో నిర్వహించిన ర్యాలీలో ఈ వ్యాఖ్యలు చేశారు. కేంద్రం తీసుకొచ్చిన వక్ఫ్ సవరణ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఇటీవల మాల్దా, ముర్షిదాబాద్, సౌత్ 24 పరగణాలు, హుగ్లీ జిల్లాల్లో నిరసనకారులు పెద్దఎత్తున ఆందోళనకు దిగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పలు ప్రధాన రహదారులు, రైల్వే ట్రాక్‌లను దిగ్బంధించారు. ఈ క్రమంలోనే పోలీసులపైనా ఆందోళనకారులు రాళ్ల రువ్వడంతో లాఠీఛార్జీకి దారితీసింది. ముర్షిదాబాద్ ప్రాంతంలో పోలీసు వాహనాలకు నిప్పు పెట్టడం వంటి ఘటనలతో అక్కడ విధ్వంసానికి దారితీసింది. ఈ ఘర్షణలపై కలకత్తా హైకోర్టు నియమించిన నిజనిర్ధారణ కమిటీ ఇచ్చిన నివేదికతో ఇప్పటికే తృణమూల్ కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రభుత్వంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. వక్ఫ్‌చట్ట వ్యతిరేక నిరసనల ఫలితంగా చెలరేగిన మతపరమైన ఘర్షణలకు స్థానిక ఎమ్మెల్యే, నాయకులు కారణమని నివేదిక ప్రస్తావించింది. ఆ సమయంలో పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడాన్ని ఎత్తి చూపింది. ఈ వ్యవహారం బిజెపి చేతిలో అస్త్రంగా మారింది. వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో తాజా ర్యాలీలో మమత ప్రభుత్వాన్ని మోడీ ఎండగట్టారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీ వ్యక్తులు కొన్ని ఇళ్లను గుర్తించి తగులబెడుతుంటే, పోలీసులు దానిని అడ్డుకోకుండా చూస్తూ ఉంటే అది ఎంతటి భయానక పరిస్థితో అర్థం చేసుకోండి. ఇక్కడి ప్రభుత్వంపై ప్రజలకు విశ్వాసం లేదు. ప్రభుత్వాన్ని నడిపేది ఇలాగేనా? ఇక్కడ ప్రతి సమస్యకు కోర్టు జోక్యం చేసుకోవాల్సి వస్తుంది. లేకపోతే ఏదీపరిష్కారం కాదుఅని మోడీ దుయ్యబట్టారు. ర్యాలీలో ఆపరేషన్ సిందూర్ గురించి ప్రస్తావించారు. ఆ ఆపరేషన్ ఇంకా పూర్తికాలేదు, బెంగాల్ గడ్డ మీద నిలబడి, 140 కోట్ల మంది భారతీయుల తరఫున ప్రకటిస్తున్నాను. ఏప్రిల్ 22 జరిగిన పహల్గాం ఉగ్రదాడిపై బెంగాల్‌లో కూడా తీవ్ర ఆగ్రహం వ్యక్తమైంది. సిందూరం శక్తి ఏంటో మన ఆర్మీ ఉగ్రవాదులకు రుచి చూపించింది. మనం వారి ఇంట్లోకి ప్రవేశించి, మూడు సార్లు దాడులు చేశామని పాకిస్తాన్ అర్థం చేసుకోవాలి అని అన్నారు. 2016లో జరిగిన సర్జికల్ స్ట్రైక్స్, 2019లో జరిగిన బాలాకోట్ దాడులు, ఇప్పటి ఆపరేషన్ సిందూర్‌ను ఉద్దేశించి మోడీ పరోక్షంగా ప్రస్తావించారు.



## ట్రంప్‌నకు న్యూయార్క్ కోర్టు షాక్!

**వాషింగ్టన్, మే 29:** పరస్పర సుంకాల అంశంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు ఎదురుదెబ్బ తగిలింది. అత్యవసర అధికారాల చట్టం కింద దిగుమతులపై ట్రంప్ భారీ సుంకాలను విధించకుండా ఫెడరల్ ట్రేడ్ కోర్టు అడ్డుకుంది. ట్రంప్ తన అధికారాన్ని అతిక్రమించారని, అమెరికా వాణిజ్య విధానాన్ని తన ఇష్టాయిష్టాలపై ఆధారపడి ఉంచి ఆర్థిక గందరగోళానికి దారితీశారని వ్యాజ్యాలు దాఖలయ్యాయి. వీటిపై విచారణ జరిపిన న్యూయార్క్‌లోని కోర్ట్ ఆఫ్ ఇంటర్నేషనల్ ట్రేడ్, అత్యవసర అధికారాల చట్టం కింద దిగుమతులపై ట్రంప్ భారీ సుంకాలను విధించకుండా తీర్పు ఇచ్చింది. సుంకాల ద్వారా దిగుమతిని నియంత్రించడానికి అంతర్జాతీయ అత్యయిక ఆర్థిక అధికారాల చట్టం (ఐఇఇపిఎ) చట్టం అధ్యక్షుడికి ఇచ్చిన అధికారం మించిపోయిందని కోర్టు వ్యాఖ్యానించింది. అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే ఈ చట్టం కింద ప్రపంచ దేశాలపై ఆర్థిక ఆంక్షలు విధించే అవకాశం అధ్యక్షుడికి ఉంటుందని ఫెడరల్ కోర్టు తేల్చి చెప్పింది. దేశాలతో వాణిజ్యాన్ని నియంత్రించేందుకు కాంగ్రెస్‌కు రాజ్యాంగం ప్రత్యేక అధికారాన్ని కల్పించిందని, దీన్ని అధ్యక్షుడి అత్యవసర అధికారాలతో అధిగమించలేరని తెలిపింది. ఇలా చేయడం రాజ్యాంగ విరుద్ధమే అవుతుందని తీర్పును వెలువరించింది. దీనిపై వెంటనే ట్రంప్ సర్కారు అప్పీల్ దాఖలు చేసింది. ఇక సుంకాలకు సంబంధించి ప్రస్తుతం అనేక దేశాలతో చర్చలు జరుగుతున్నాయని ట్రంప్ సర్కార్ న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లింది. ఈ వాణిజ్య ఒప్పందాలను ఖరారు చేసుకునేందుకు జులై 7 వరకు గడువు ఉందని, అప్పటివరకు దీన్ని చాలా సున్నితమైన అంశంగా పరిగణించాలని కోరింది. అయితే ఆ వాదనలను కోర్టు తిరస్కరించింది.

ట్రంప్ వాణిజ్య విధానంలో కేంద్ర బిందువు అయిన టారిఫ్‌లను సవాలు చేస్తూ ఇంతకు ముందు ఏడు వ్యాజ్యాలు దాఖలయ్యాయి. ఇక కోర్టు తీర్పుతో వైట్‌హౌస్ శ్వేతసౌధం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందన్న దానిపై స్పష్టత లేదు. ఎమర్జెన్సీ పవర్ టారిఫ్‌ను నిలిపివేయనుందా? లేదా కొత్త సుంకాలు విధిస్తారా అన్నది తెలియాల్సి ఉంది. ఈ సుంకాలను నిలిపివేస్తే ట్రంప్‌నకు ఉన్న అధికారాల ప్రకారం ద్రవ్యలోటు ఉన్న దేశాలతో తాత్కాలికంగా 150 రోజుల వరకు 15శాతం దిగుమతిపన్ను విధించే అవకాశాలున్నాయి. ఇక ఒక దశలో ప్రపంచంలోని చాలా దేశాలపై ఆయన సుంకాలను విధించడం వల్ల మార్కెట్లు కుదేలయ్యాయి.



## పాక్‌కు రహస్యాలుచేరవేస్తున్న రాజస్థాన్ ఉద్యోగి అరెస్టు!

**జైపూర్, మే 29:** పాకిస్థాన్‌కు దేశ రహస్యాలు చేరవేస్తున్నాడన్న అభియోగాలపై రాజస్థాన్ ప్రభుత్వ ఉద్యోగి ఒకరిని ఇంటెలిజెన్స్ విభాగం అధికారులు అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. షాకూర్‌ఖాన్ అనే ఈ ఉద్యోగి ప్రభుత్వ భద్రత సంబంధిత సమాచారాన్ని పాకిస్థాన్ వేగులకు చేరవేస్తున్నాడని గుర్తించారు. జిల్లా ఉపాధి కల్పన కార్యాలయంలో పనిచేస్తున్న ఖాన్ పాకిస్తాన్ దేశ కోడ్‌తో ఉన్న నంబర్లు అనేకం ఆతని ఫోన్‌లో స్టోర్‌చేసి ఉన్నట్లు నిఘా అధికారులు తెలిపారు. పాకిస్తాన్‌కోసం షాకూర్ ఖాన్ పనిచేస్తున్నట్లు తమకు సమాచారం వచ్చిందని, దీనితో ఆతనిపై నిఘా ఉంచినట్లు తెలిపారు. ఆతని ఫోన్‌లోనే అనేక పాకిస్థానీ ఫోన్ నంబర్లు ఉన్నాయని, వాటిని ఎందుకు భద్రపరుచుకున్నారన్నదానిపై ఖాన్ జవాబివ్వడంలేదని కూడా అధికారులు చెప్పారు., ఇటీవలికాలంలో కనీసం ఏడుపర్యాయాలు పాకిస్థాన్‌లో పర్యటించినట్లు తెలిపారు. షాకూర్‌ఖాన్ అంతకుముందు గతంలో కాంగ్రెస్‌ప్రభుత్వంలో మంత్రిగాపని చేసిన షేల్ మహమ్మద్‌కు వ్యక్తిగత సహాయకునిగా కూడా పనిచేసారు. ఆ మంత్రి స్వస్థలానికి చెందినవాడే కావడంతో ఆయన షాకూర్‌ను తన పిఎగా నియమించుకన్నాడు.

## సంతకాలుజరిగినా డెలివరీలు కనిపించవు!

### రక్షణరంగ కాంట్రాక్టులపై ఎయిర్‌మార్షల్ అమర్‌ప్రీత్‌సింగ్

**న్యూఢిల్లీ, మే 29:** రక్షణ రంగంలోని ప్రధాన కాంట్రాక్టుల ఆలస్యంపై వాయుసేన అధిపతి ఎయిర్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. వీటిపై సంతకాలు జరుగుతాయి కానీ, డెలివరీలు మాత్రం మొదలుకావని అన్నారు. సిఐఐ వార్షిక సమావేశంలో పాల్గొన్న ఆయన రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సమక్షంలోనే ఈవ్యాఖ్యలుచేశారు. చాలాసార్లు కాంట్రాక్టులపై సంతకాలు జరుగుతాయి. కానీ, ఆయుధాలు మాత్రం అందవు. ఇందులో టైమ్‌లైన్ అనేది ప్రధాన సమస్య. సకాలంలో పూర్తయిన ఒక్క ప్రాజెక్టు కూడా నాకు గుర్తుకురావట్లేదు. మనం చేయలేని పనికి వాగ్దానాలు చేయడం దేనికని అన్నారు. తేజస్ ఎంకే1 చాలా ఆలస్యమైంది. ఇక తేజస్ ఎంకే2 ప్రొటోటైప్ కూడా అందుబాటులోకి రాలేదు. ఇక ఆమ్కా ఫైటర్‌కు సంబంధించి ఇప్పటివరకు ప్రొటోటైప్ కూడా రాలేదు. మన దళాలు పరిశ్రమ మధ్య విశ్వాసం పెరగాల్సిన అవసరం ఉంది. పారదర్శకత చాలా అవసరం ఉంటుంది. మనం ఒక్కసారి దేనికైనా కట్టుబడితే దానిని అందించి తీరాల్సిందే. మేకిన్



ఇండియా కోసం వాయుసేన శక్తివంచన లేకుండా పని చేస్తోంది. మనం ఈ రోజు సంసిద్ధంగా ఉంటేనే భవిష్యత్తుకు రెడీ కాగలము. రానున్న పదేళ్లలో మన పరిశ్రమలు ఉత్పత్తిని గణనీయంగా పెంచగలవు. కానీ, ప్రస్తుతానికి మనం త్వరగా చర్యలు తీసుకోవడం అవసరం. దళాలను శక్తిమంతం చేసుకొంటేనే యుద్ధాలు గెలుస్తామని ఎయిర్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్‌పేర్కొన్నారు. యుద్ధ రంగంలో వేగంగా మారిపోతున్న సాంకేతికతలను అందిపుచ్చుకోవాలని ఎయిర్ మార్షల్ ఎపి సింగ్ సలహా ఇచ్చారు. మన నౌకాదళాధిపతి చెప్పినట్లు యుద్ధ రంగం వేగంగా మారిపోతోంది. ప్రతి రోజు సరికొత్త సాంకేతికత అందుబాటులోకి వస్తున్నట్లు చూస్తున్నాం. ఆపరేషన్ సిందూర్‌తో మనం ఎక్కడ ఉన్నాం, భవిష్యత్తుకు ఏం కావాలనే దానిపై స్పష్టమైన అవగాహన వచ్చింది. మనం చేయాల్సింది చాలా ఉంది. ఆమ్కా ప్రాజెక్టును ప్రైవేటు సెక్టార్ కోసం కూడా క్లియర్ చేశారు. ఇది చాలా పెద్ద నిర్ణయం. మన ప్రైవేటు రంగంపై దేశానికి ఆ రేంజ్‌లో విశ్వాసం ఉంది. భవిష్యత్తులో భారీ మార్పులకు ఇది బాటలు పరుస్తుందని చెప్పారు. అంతకుముందు ఈ ఏడాది జనవరిలో కూడా వాయుసేనాధిపతి తేజస్ డెలివరీలపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. తయారీ సంస్థలు ఉత్పత్తి వేగం పెంచడానికి అత్యాధునిక వ్యవస్థలపై పెట్టుబడులు పెట్టాలి. వారి మానవ వనరుల నైపుణ్యాలకు మెరుగుపరచాలి. తేజస్ తొలి ఎయిర్ క్రాఫ్ట్ 2001లోనే గాల్లోకిఎగిరింది. కానీ, 2016 నుంచి ఇప్పటివరకు తొలి 40 విమానాల డెలివరీకూడా పూర్తికాలేదని ఆయన వ్యాఖ్యానించారు.

## థరూర్‌జీ మీతో ఏకీభవిస్తున్నా -పవన్ ఖేడా

**న్యూఢిల్లీ, మే 29:** మోడీ సర్కార్‌కు అనుకూల వ్యాఖ్యలు చేస్తూ సొంత పార్టీ నుంచి విమర్శలు ఎదుర్కొంటున్నారు కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్. దీనిపై తాజాగా స్పందించిన మరో సీనియర్ నేత పవన్ ఖేడా గతంలో ఎన్డీయే ప్రభుత్వాన్ని ఉద్దేశిస్తూ శశిథరూర్ రాసిన పుస్తకంలోని ఒక పేరాను ఎక్స్‌లో షేర్ చేశారు. 2016లో జరిగిన సర్జికల్ స్ట్రైక్‌పై థరూర్ తన పుస్తకంలో తెలిపిన ఉద్దేశంతో తానూ ఏకీభవిస్తున్నట్లు పోస్టు చేశారు. 2016లో జరిగిన సర్జికల్ స్ట్రైక్‌ను రాజకీయ మైలేజీ కోసం వినియోగించుకున్నారు. మయన్మార్‌లో తిరుగుబాటుదారులను ఎదుర్కోవడంలో భాగంగా జరిగిన సైనిక దాడినికూడా ఎన్నికల ప్రచారంలో వాడుకున్నారు. అవకాశం ఉన్నప్పటికీ కాంగ్రెస్ ఇలాంటి పని ఎన్నడూ చేయలేదు అని శశిథరూర్ విమర్శించారు. ఇందుకు సంబంధించిన పేరా ఫొటోను పవన్‌ఖేడా ఎక్స్‌లో షేర్ చేశారు. ప్రస్తుతం ఈ పుస్తకాన్ని నేను చదువుతున్నాను. శశిథరూర్ మీరు చేసిన వ్యాఖ్యలతో నేను ఏకీభవిస్తున్నానని పోస్టు చేశారు. ఇటీవల



పనామాలో విలేకరుల సమావేశంలో మాట్లాడిన శశిథరూర్ ఎన్డీయే సర్కార్‌ను కొనియాడారు. 2016లో నిర్వహించిన సర్జికల్ స్ట్రైక్ సందర్భంగా పాకిస్తాన్ భూభాగంలోకి తొలిసారిగా భారత్ చొచ్చుకుపోయిందని ఆయన అన్నట్లు వార్తలు వచ్చాయి. ఈ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన కాంగ్రెస్ ఆయనపై మండిపడింది. తాను ప్రస్తుతం జరిగిన ఉగ్రదాడుల గురించి మాత్రమే మాట్లాడానని, గత యుద్ధాల గురించి ప్రస్తావించలేదంటూ శశిథరూర్ వివరణ ఇచ్చారు. తాజాగా దీనిపై స్పందించిన పవన్ ఖేడా గతంలో థరూర్ చేసిన వ్యాఖ్యలను తన పోస్టు ద్వారా గుర్తు చేశారు.


# పిఒకె ప్రజలు మనవాళ్లే

## గ్రేట్ ఇండియా మా సంకల్పం : రాజ్‌నాథ్‌సింగ్

**శ్రీనగర్, మే 29:** పిఒకె ప్రజలు మన వాళ్లేనని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. అక్కడున్న వారికి భారత్‌తో దృఢమైన సంబంధాలున్నాయని అన్నారు. ఈ మేరకు ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడారు. 'భౌగోళికంగా విడిపోయినా పిఒకె ప్రజలు రాజకీయంగా ఏదో ఒకరోజు భారత్‌లో ఏకమవుతారు. ఆ రోజు ఎంతో దూరం లేదు. పిఒకె దానంతట అదే తిరిగి వస్తుంది. అక్కడున్న వారికి భారత్‌తో దృఢమైన సంబంధాలున్నాయి. గ్రేట్ ఇండియా మా సంకల్పం. అక్కడ కొందరు మాత్రమే తప్పుదారి పట్టారు. మనం ఏమైనా చేయగలిగేవాళ్లం. అయితే శక్తితోపాటు సంయమనం కూడా ముఖ్యం.

ఆపరేషన్ సిందూర్ ద్వారా దేశభద్రతకు మేకిన్ ఇండియా ముఖ్యమని ప్రూవ్ అయింది. మనం ఇప్పుడు ఫైటర్ జెట్లు, క్షిపణి వ్యవస్థలను నిర్మించడంతోపాటు.. కొత్తతరం యుద్ధ సాంకేతికతలపైనా దృష్టి పెట్టాం' అని మంత్రి వెల్లడించారు. 'ఆపరేషన్ సిందూర్ సమయంలో ఉపయోగించిన దేశీయంగా అభివృద్ధి చెందిన వ్యవస్థలు ప్రపంచం మొత్తాన్ని షాక్‌కు గురిచేశాయి. శత్రుకవచాన్ని దాటుకొని వెళ్లగలమని నిరూపించాం. ఉగ్రస్థావరాలు, తర్వాత శత్రువుకు చెందిన మిలిటరీ స్థావరాలను ఎలా ధ్వంసం చేశామో మీరు చూశారు. ఇంకా చాలా చేయగలం. బలం, నిగ్రహం మధ్య సమన్వయాన్ని ప్రపంచానికి చూపాం' అని చెప్పారు. ఈ సందర్భంగా పాకిస్థాన్‌పై విరుచుకుపడ్డారు. ఉగ్రవాద వ్యాపారాన్ని నడపడానికి పెద్ద ఖర్చేం కాదు కానీ, దాని వల్ల భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు. అదే ఇప్పుడు పాక్‌కు అర్థమైందన్నారు.

పాకిస్థాన్ ఎన్నో యేళ్లుగా పెంచి.. పోషిస్తున్న ఉగ్రవాదాన్ని భారత సైన్యం కేవలం 23 నిమిషాల్లో తుడిచిపెట్టేసిందని ఇటీవల రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం పాక్ చర్యలను భారత్ పరిశీలిస్తున్నదని.. తేడా



వస్తే మరింత కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ ఆపరేషన్ సిందూర్‌పై గురువారం ప్రధాని మోడీ కూడా మాట్లాడారు. భారత్‌లో ఉగ్రవాదం వ్యాప్తి చేసేవారికి సరైన సమాధానం ఈ ఆపరేషన్ అని వ్యాఖ్యానించారు. పహల్గాంలో ఉగ్రమూక చేసింది మానవత్వంపై దాడి అని, ఇప్పుడు మనం టెర్రరిజానికి వ్యతిరేకంగా పోరాడేందుకు ఏకమయ్యామన్నారు.

## గాజాలో ఆహార సంక్షోభం తీవ్రతరం

### గోదాములపై దాడులు

**టెల్‌అవీవ్, మే 29:** ఇజ్రాయెల్-హమాస్‌ల మధ్య పోరు తీవ్రతరమైంది. ఈ పోరులో గాజాలో అనేకమంది సాధారణ ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. మరోవైపు ఆ ప్రాంతంలో ఆకలి సంక్షోభం నెలకొంది. అన్నపానీయాలతోపాటు ఇతర అత్యవసర సామగ్రి సరిగా అందక ప్రజలు అల్లాడుతున్నారు. ఈ క్రమంలో ఆకలి తీర్చుకునేందుకు అంతర్జాతీయ సంస్థలు ఏర్పాటు చేసిన గిడ్డంగుల పైనే ఏకంగా దాడులకు పాల్పడుతున్నారు. దీనిని సంబంధించిన విడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి. గాజా ప్రజలకు అందించే మానవతా సాయం తరలింపునకు టెల్‌అవీవ్ పరిమితంగానే అనుమతించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే డీర్ అల్ బలాహ్‌లోని ఆహార పదార్థాల గిడ్డండిపై ప్రజలు దాడి చేశారని గిడ్డంగి అధికారులు తెలిపారు. గోధుమపిండి, ఇతర ఆహార పదార్థాలు కలిగి ఉన్న పెట్టెలను లూటీ చేసినట్లు వెల్లడించారు. గాజాలో మానవతా అవసరాలు అదుపుతప్పాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు అందే సాయాన్ని తక్షణమే పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ఈ గందరగోళం నేపథ్యంలో ఇద్దరు ప్రాణాలు కోల్పోగా.. పలువురు గాయపడినట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించి నెట్టింట వైరల్ అవుతున్న విడియోలో గన్ పేలుడు శబ్దాలు కూడా వినిపిస్తున్నాయి. ఐక్యరాజ్యసమితితో పాటు అంతర్జాతీయ సంస్థలకు చెందిన 121 ట్రక్కుల మానవతా సాయం బుధవారం గాజాలోకి ప్రవేశించాయని ఇజ్రాయెల్ అధికారులు తెలిపారు. అయితే, ఇది అక్కడి ప్రజలు అవసరానికి అందుబాటులో లేదని ఐక్యరాజ్య సమితి అధికారులు పేర్కొంటున్నారు. ఈ సాయం మరింత పెరగాలని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఐరాస మానవతా కార్యాలయం అధికారి జొనాథన్ విటల్‌మాట్లాడుతూ.. గాజాకు అందించే సాయాన్ని హమాస్ మళ్లిస్తోందనే ఆరోపణలను ఖండించారు. ఇజ్రాయెల్‌లోని కెరెమ్ షాలోమ్ సరి హద్దులుదాటే సమయంలో ఒక క్రిమినల్ గ్యాంగ్ ఈసాయాన్ని లూటీచేస్తోందని ఆరోపించారు.

2023 అక్టోబరు నుంచి ఇజ్రాయెల్-హమాస్‌ల మధ్య జరుగుతోన్న పోరులో 54 వేల మంది ప్రాణాలు కోల్పోయారని స్థానిక యంత్రాంగం వెల్లడించింది. మానవతా సాయాన్ని పరిమితంగా అందించేందుకు ఇజ్రాయెల్ అనుమతిచ్చింది. అయితే, ఇది అక్కడి ప్రజలకు ఏమాత్రం సరిపోదనే ఆందోళన వ్యక్తమవుతోంది. కాగా.. గాజాలో మానవతాసాయాన్ని ఇప్పటిరకు ఐరాస సంస్థలు, ఇతర స్వచ్ఛంద సంస్థలు పర్యవేక్షించేవి. అయితే ఆ సాయం హమాస్‌కు చేరుతోందని, దాన్ని తప్పించేందుకు గాజా హ్యూమానిటేరయన్ ఫౌండేషనల్‌ను ఇజ్రాయెల్ ఏర్పాటు చేసింది.



## చిక్కుల్లో కమల్ హాసన్

### బెంగళూరులో కేసు నమోదు

**చెన్నై, మే 29:** కన్నడ భాష తమిళం నుంచే పుట్టింది అని ప్రముఖ నటుడు కమల్ హాసన్ ఇటీవల చేసిన వ్యాఖ్యలు కర్ణాటకలో దుమారం రేపుతున్నాయి. తన తాజా చిత్రం 'థగ్ లైఫ్' ఆడియో రిలీజ్ ఈవెంట్‌లో ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు కన్నడిగుల ఆగ్రహానికి కారణమయ్యాయి. ఆయన వ్యాఖ్యల నేపథ్యంలో కర్ణాటకలోని పలు ప్రాంతాలలో నిరసన ప్రదర్శనలు జరిగాయి. ఈ క్రమంలో కమల్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ కర్ణాటక రక్షణ వేదిక రంగంలోకి దిగింది. బెంగళూరులోని ఆర్‌టి నగర్ పోలీస్‌స్టేషన్‌లో ఆయనపై ఫిర్యాదు చేసింది.

కమల్ వ్యాఖ్యలు కన్నడిగుల మనోభావాలను దెబ్బతీశాయని, కన్నడిగులు, తమిళుల మధ్య విద్వేషాలను సృష్టించేలా ఉన్నాయని ఫిర్యాదులో పేర్కొంది. ఆయనపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కెఆర్‌వి డిమాండ్ చేసింది. దీంతో కమల్‌పై పోలీసులు కేసు నమోదు చేసినట్లు తెలుస్తోంది. అయితే తన వ్యాఖ్యలపై కమల్ హాసన్ స్పందిస్తూ ఇప్పటికే సారీ చెప్పారు. తాను ప్రేమతో ఆ వ్యాఖ్యలు చేశానని, ఎవరినీ అగౌరవపరచాలనే ఉద్దేశం తనకు లేదని అన్నారు. భాషల చరిత్ర గురించి మాట్లాడే అర్హత రాజకీయ నాయకులకు లేదని పేర్కొన్నారు.

ఈ చర్చను చరిత్రకారులు, భాషా నిపుణులకు వదిలేయాలని అన్నారు. ఈ వివాదంపై కర్ణాటక రాజకీయ నేతలు కూడా స్పందించారు. కర్ణాటక సిఎం సిద్ధరామయ్య మాట్లాడుతూ కమల్‌కు కన్నడ భాష చరిత్రపై సరైన అవగాహన లేదన్నారు.

ఇతర భాషలను అవమానించడం సరైంది కాదని పేర్కొన్నారు. కర్ణాటక బిజెపి చీఫ్ బివై విజయేంద్ర కూడా కమల్ వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో పలువురు నేతలు కమల్ హాసన్ సినిమాలను కర్ణాటకలో నిషేధించాలని కోరారు.

## ఇజ్రాయెల్‌లో చేతిలో శక్తిమంతమైన లేజర్ వెపన్

**జెరూసలేం, మే 29:** ఇజ్రాయెల్ తమ అమ్ముల పొదిలోని కాంతి ఖడ్గం శక్తిని యుద్ధంలో పరీక్షించింది. డజన్లకొద్దీ ప్రత్యర్థి డ్రోన్లను కూల్చింది. తాము లేజర్ ఆయుధమైన ఐరన్ బీమ్ వ్యవస్థలో తక్కువ శక్తిమంతమైన ఆయుధం వాడినట్లు బుధవారం ఆ దేశ రక్షణ శాఖ, ఐడిఎఫ్ ప్రకటించాయి. ఈ సరికొత్త సిస్టమ్‌లో తక్కువ శక్తి లేజర్ బీమ్‌ను తాము ఇంటర్‌సెప్టర్‌గా యుద్ధంలో వాడినట్లు పేర్కొన్నాయి. దీనిని ఈ యేడాది ద్వితీయార్థంలో పూర్తిస్థాయిలో సైన్యానికి అందించనున్నట్లు వెల్లడించారు. ఈ వ్యవస్థను ఇజ్రాయెల్‌కు చెందిన రఫేల్ సంస్థ అభివృద్ధి చేసింది. హెజ్‌బొల్లా నుంచి డ్రోన్ల ముప్పు పెరగడంతో అనుకున్న సమయం కంటే వేగంగా దీనిని రూపొందించినట్లు రక్షణ శాఖ వెల్లడించింది.

'ప్రస్తుత యుద్ధంలో మా వైమానిక రక్షణ వ్యవస్థలతో సహా.. లేజర్ వ్యవస్థలను కూడా మోహరించాము. అవి చాలా అద్భుతంగా పనిచేశాయి. శత్రువులు ప్రయోగించిన ఆయుధాలను అద్భుతంగా అడ్డుకొని పౌరుల ప్రాణాలు కాపాడటంతోపాటు.. దేశ ఆస్తులను రక్షించాయి' అని ఐడిఎఫ్, ఇజ్రాయెల్ రక్షణ శాఖ వెల్లడించాయి. ఈ మేరకు ఐరన్ బీమ్ వ్యవస్థ విజయవంతంగా డ్రోన్లను కూల్చివేసిన దృశ్యాలను విడుదల చేసింది.

మరోవైపు రఫేల్ సంస్థ ఛైర్మన్ యువల్ స్టెయింట్జ్ స్పందిస్తూ.. 'ప్రపంచంలోనే తొలిసారి అత్యంత శక్తిమంతమైన లేజర్‌ను పూర్తిగా వినియోగించి.. యుద్ధాల్లో ఇంటర్ సెప్టర్ వాడిన దేశంగా ఇజ్రాయెల్ నిలిచింది' అని పేర్కొన్నారు.

**మూడు శ్రేణుల్లో లేజర్ల అభివృద్ధి..**

ఇజ్రాయెల్ ఇప్పటివరకు మూడు శ్రేణుల్లో లేజర్ ఆయుధాలను అభివృద్ధి చేసింది. వీటిల్లో ఐరన్ బీమ్-ఎం అనేది భారీ వాహనాలపై అమర్చే శక్తిమంతమైన ఆయుధం. ఇది 50 కిలోవాట్ల శ్రేణి లేజర్‌తో ప్రత్యర్థి ఆయుధాలను కూల్చేస్తుంది. వివిధ లేయర్లు ఉండే రక్షణ వ్యవస్థల్లో భాగంగా దీనిని వాడొచ్చు. ఐరన్ బీమ్‌లోనే తేలికపాటి తేలికపాటి వెర్షన్ భావించి లైట్ బీమ్‌ను కూడా అభివృద్ధి చేసింది. దీనిని చిన్న వాహనాలపై అమర్చి ఉపయోగించవచ్చు. ఇది 10 కిలోవాట్ల శ్రేణి హైఎనర్జీ లేజర్ ఆయుధం. యుఎవిలు, డ్రోన్ల దండుపై ప్రభావంతంగా పనిచేస్తోంది. దీంతో ప్రత్యర్థి డ్రోన్లను కూల్చడానికి అయ్యే ఖర్చు నామమాత్రమే అని రఫేల్ కంపెనీ వెల్లడించింది. దీంతో ప్రత్యర్థి డ్రోన్లను కూల్చడానికి అయ్యే ఖర్చు నామమాత్రమే అని రఫేల్ కంపెనీ వెల్లడించింది. ఏకకాలంలో కొన్ని కిలోమీటర్ల దూరంలోని 10 లక్ష్యాలను ఇది కూల్చగలదు.

ఇక యుద్ధనౌకల పైనుంచి వినియోగించే నేవల్ ఐరన్‌బీమ్‌ను కూడా అభివృద్ధి చేసింది. ఇది 100 కిలోవాట్ల హైఎనర్జీ లేజర్‌ను వాడి యుద్ధ నౌకలను రక్షిస్తుంది. యుద్ధ నౌకలపై ఉన్న రక్షణ వ్యవస్థలు పెద్ద సంఖ్యలో దూసుకొస్తున్న ముప్పుతో (సాచురేటెడ్ అటాక్) బిజీగా మారినప్పుడు ఇది శక్తిమంతంగా పనిచేస్తుంది. కొన్ని వందల మీటర్ల నుంచి కొన్ని కిలోమీటర్ల దూరంలోని ముప్పును ఇది అడ్డుకొంటుంది. ఇంటర్‌సెప్షన్‌కు అయ్యే ఖర్చు కూడా చాలా నామమాత్రమని కంపెనీ పేర్కొంటోంది.

## అణు క్షిపణులపై ఇరాన్ దృష్టి

### ఆస్ట్రియా నిఘా సంస్థలు

**వియన్నా, మే 29:** ఇరాన్ దీర్ఘశ్రేణి అణు క్షిపణులను అభివృద్ధి చేయడంపై దృష్టి పెట్టిందని ఆస్ట్రియాకు చెందిన నిఘా సంస్థలు నివేదికలు ఇచ్చాయి. 'ప్రాంతీయంగా ఉన్న రాజకీయ లక్ష్యాలను బలంగా ముందుకు తీసుకెళ్లేందుకు.. ఇస్లామిక్ రిపబ్లిక్ పునర్ వ్యవస్థీకరణకు ఇరాన్ తీవ్రంగాయత్నిస్తోంది.

అణ్వాయుధాలతో బయటదాడుల నుంచి రక్షణపొందుతూ.. పశ్చిమాసియా చుట్టుపక్కల ఆధిపత్యాన్ని పెంచుకోవడం ప్రయత్నిస్తోంది. ఇరాన్ అణుకార్య క్రమం చాలా పురోగతి సాధించింది. దీంతో పాటు దానిఅమ్ములపొదిలో సుదూర ప్రాంతాల్లో అణు వార్‌హెడ్‌లను ప్రయోగించగల సామర్థ్యం కూడా పెరుగుతోంది' అని పేర్కొన్నారు.

## బిష్ణోయ్‌గ్యాంగ్ షార్ప్‌షూటర్ ఎన్‌కౌంటర్‌లో హతం

**హాపూర్, మే 29:** యూపి టాస్క్‌ఫోర్స్, ఢిల్లీపోలీసుల జాయింట్ ఆపరేషన్‌లో లారెన్స్ బిష్ణోయ్‌గ్యాంగ్‌కు చెందిన షార్ప్‌షూటర్‌ను మట్టుపెట్టారు. కొత్వాలి ప్రాంతంలోని హాపూర్‌వద్ద జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఈ షార్ప్‌షూటర్ చనిపోయినట్లు తేలింది. మృతుడు నవీన్‌కుమార్‌గా గుర్తించారు. అనేక కేసుల్లో వాంటెడ్ క్రిమినల్‌గా ఉన్నాడు. ఎంకోకా చట్టం కింద నమోదయిన హత్యకేసులో కూడా నిందితుడుగా ఉన్నట్లు సీనియర్‌పోలీసు అధికారులు తెలిపారు. ఎస్‌టిఎఫ్ ఎడిజిపి అమితాబ్ యాష్ మాట్లాడుతూ నిందతుడి ఆచూకీ తెలియడంతో వెంటనే చుట్టుముట్టామని, హాపూర్‌కొత్వాలిలో ఉన్న ఆప్రాంతంలో తమపై కాల్పులు ప్రారంభించడంతో జరిగిన ఎదురు కాల్పుల్లో కుమార్‌కు తీవ్ర గాయాలయ్యాయన్నారు. స్థానిక ఆసుపత్రికి తరలించామని, అక్కడే వైద్యులు ఆతడు మృతిచెందినట్లు నిర్ధారించారన్నారు.

ఘజియాబాద్ జిల్లాలోనిలోని గ్రామానికిచెందిన కుమార్ బిష్ణోయ్ గ్యాంగ్‌లో షార్ప్ షూటర్‌గా నిలిచాడు. గ్యాంగ్ సభ్యుడు హాషీమ్ బాబాతో సన్నిహితంగా నిలిచాడు. సుమారు 20 కేసుల వరకూ ఆతనిపై నమోదయ్యాయి. ఒకటి హత్యాయత్నం, కిడ్నాప్, రాబరి, మహారాష్ట్ర కోకా చట్టం కింద హత్యకేసులు నమోదయినట్లు తేలిపారు. ఢిల్లీ, యూపిల్లోనే ఈకేసులున్నాయి. ఆయుధచట్టం కింద 2008లో మొట్ట మొదటి కేసు ఢిల్లీలోని సీమాపురి స్టేషన్‌లో నమోదయింది. 2009లో ఆతడు సహిబాబాద్ స్టేషన్ ప్రాంతంలో ఒకరిని హత్యచేసినట్లు తేలింది. దీనితో ఆతడిపై గ్యాంగ్‌స్టర్ చట్టంకింద 2010లో ఉత్తర ప్రదేశ్‌పోలీసులు కేసులు నమోదుచేసారు.



గురువారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం భవనంలో సమీక్ష సమావేశం నిర్వహిస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు, స్పీకర్ ప్రసాద్‌కుమార్

# ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు

**రంగారెడ్డి ప్రతినిధి, హైదరాబాద్, మే 29, ప్రభాతవార్త:** ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రతి సంక్షేమ పథకాలను భూభారతి, రాజీవ్ యువ వికాసం, ఖరీఫ్ సన్నద్ధతపై ఐటీ పరిశ్రమల శాఖ, జిల్లా ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు అధికారులకు దిశానిర్దేశం చేశారు. గురువారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం భవనంలో మంత్రి శీధర్‌బాబు, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రభుత్వ చీఫ్ పట్నం మహేందర్ రెడ్డితో కలిసి ఇందిరమ్మ కీలక అంశాలపై సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ యాసంగిలో వరి ధాన్యం సేకరణ, త్వరలో ప్రారంభం కానున్న ఖరీఫ్ సీజన్ కు సన్నద్ధత, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు, భూ భారతి చట్టం అమలు తీరు, రాజీవ్ యువ వికాసం తదితర అంశాలతో పాటు వాటిలోని లోటుపాట్లను శాసనసభ్యులు సూచించగా వాటిపై అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు.రాజీవ్ యువ వికాసం పై పలువురు శాసన సభ్యులు బ్యాంకు స్కోరింగ్ లో ఇబ్బందులు పెడుతున్నందున అట్టి విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని మంత్రిని కోరారు. దీనిపై మంత్రి స్పందిస్తూ ప్రభుత్వం దృష్టికి ఇట్టి విషయాన్ని తీసుకెళ్లి రాజీవ్ వికాస్ పథకాన్ని పకడ్బందీగా అమలు అయ్యేలా చూస్తామని తెలిపారు. ఈ పథకాన్ని అమలు చేసి నిరుద్యోగ యువతకు బాసటగా నిలవాలని బ్యాంక్ అధికారులకు సూచించారు. అదేవిధంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టాన్ని జూన్ మూడో తేదీ నుండి అన్ని మండలాల్లో విజయవంతంగా అమలు చేసేలా కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని మంత్రి కలెక్టర్లకు, అధికారులకు దిశా నిర్దేశం చేశారు రైతులకు సరిపడా ఎరువులు విత్తనాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని రైతులకు పంట సాగుపై అవగాహన కల్పిస్తూ అవగాహన కల్పిస్తూ సూచనలు సలహాలు అందజేయాలని అధికారులకు సూచించారు. రాజు యువ వికాసంలో ఆయా ప్రాంతాల్లో ప్రాధాన్యత ఉన్న యూనిట్లను ఎంపిక చేసి వారికి సరైన అవకాశం కల్పించాలని మంత్రి కలెక్టర్లకు సూచించారు ప్రభుత్వ భూములు ఎక్కడైనా ఆక్రములకు గురైతే అటు విలువైన భూములను కాపాడాలని మంత్రి అన్నారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఇందిరమ్మ ఇండ్ల పై మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు 17,440 ఇండ్లకు అలాట్మెంట్ ఇవ్వగా అందులో 16,617 ఇండ్లకు మంజూరు ఇవ్వడం జరిగిందని, 4 వేల 84 ఇండ్ల గ్రౌండింగ్ ఇప్పటికే పూర్తయిందని వచ్చే వారంలో పదివేల ఇండ్లు ప్రారంభించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.ఈ సమీక్ష సమావేశంలో శాసనసభ్యులు కాల యాదయ్య ఆర్కెపూడి గాంధీ కసిరెడ్డి నారాయణరెడ్డి వీలపల్లి శంకర్ మనోహర్ రెడ్డి రామ్మోహన్ రెడ్డి, రంగారెడ్డి, వికారాబాద్ మేడ్చల్ జిల్లాల కలెక్టర్లు అదనపు కలెక్టర్లు వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సొంత కుటుంబసభ్యులు ఒకరి గొంతు ఒకరు కోసుకుంటున్నారు

### కవిత తీరుపై ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

**హైదరాబాద్, మే 29, ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ సొంత కుటుంబ సభ్యులు ఒకరి గొంతు ఒకరు కోసుకుంటున్నారంటూ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ అధికారంలోకి వచ్చేందుకే ఇలాంటి కుతంత్రాలకు తెర తీశారంటూ మండిపడ్డారు. కెసిఆర్ కుటుంబాన్ని తెలంగాణ ప్రజలు నమ్మరని అన్నారు. సొంత కుటుంబాన్ని మేనేజ్ చేసుకోలేని వ్యక్తి కెసిఆర్ తెలంగాణను ఎలా పాలిస్తారా? అని ప్రశ్నించారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, ఎమ్మెల్సీ కవిత ప్రజలకు కొత్త సినిమా చూపిస్తున్నారంటూ ఎద్దేవా చేశారు.

# బిజెపి స్ట్రీట్ ఫైట్ చేయదు

### పది నెలల్లోనే రేవంత్ సర్కార్ ప్రజలను నిండా ముంచింది: ఎంపి ఈటల

**హైదరాబాద్, మే 29, ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ ప్రజాస్వామిక పార్టీ అని ఎంపి ఈటల రాజేందర్ అన్నారు. గురువారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మాట్లాడారు. బిజెపి స్టేట్ ఫైట్ చేస్తుందే తప్ప స్ట్రీట్ ఫైట్ చేయదన్నారు. తాము నేరుగా ఫైట్ చేస్తామే తప్ప కుట్రలు కుతంత్రాలు చేయమన్నారు. ఎవరో బయటి వాళ్ల ఏదేదో మాట్లాడితే మమ్ముల్ని నిజమా అబద్ధమా అని అడగడం మంచిది కాదన్నారు. ఒక్కటి సత్యం ఏంటంటే తెలంగాణ సమాజంలో వచ్చిన పెను మార్పు వచ్చింది. అది ఏమిటంటే కెసిఆర్‌కు ఓటు వేసిన ఖర్మానికి పదేళ్లలో నట్టేట ముంచాడన్నారు. పది నెలలకే రేవంత్ రెడ్డి సర్కారు నిండా ముంచిందన్నారు. ఇక బిజెపికే ఓటు వేయాలని ప్రజలు డిసైడ్ అయ్యారని అన్నారు. మోడీ సహకారంతో పక్క రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో ఎలా దూసుకుపోతుందో చూస్తున్నామన్నారు. కానీ తెలంగాణ వెలవెలబోతుంది అని బాధపడుతున్నారు. అప్పుల ఊబి నుండి బయటపడాలంటే అభివృద్ధి జరగాలంటే బిజెపి రావాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. గాలి వార్తల గురించి నేను మాట్లాడను. నాయకుల ఫోన్లు కుటుంబసభ్యుల ఫోన్లు టాప్ చేయడం నాయకుల మధ్య మనసంబంధాలు లేకుండా చేసింది కెసిఆర్ అని అన్నారు. దానిని కొనసాగిస్తుంది రేవంత్ సర్కార్ అన్నారు. నాయకులు కనిపించినప్పుడు నమస్కారం చేసుకోవడం సంస్కారం అన్నారు. కాళేశ్వరంపై విచారణకు వెళతానన్నారు. బిజెపి చట్టాన్ని గౌరవించే పార్టీ అన్నారు. బిఆర్ఎస్, భాజపాలో ఎందుకు విలీనమవుతుంది? మేమెందుకు వారిని చేర్చుకుంటాం? ఉద్యమకారులను కలిసి ఎమ్మెల్సీ కవిత ఏం చేస్తారు? కవిత దగ్గర ఉద్యమకారుల జాబితా ఉందా? అంటూ ప్రశ్నించారు. మావోయిస్టుల అంశంపై కెసిఆర్ ద్వంద్వ వైఖరి కనబరిచారని అన్నారు. అధికారంలోకి రాకముందే జైలుకు వెళ్లి కూర రాజన్నను కలిశారన్నారు. అధికారంలోకి వచ్చాక నెల రోజుల్లోనే ఆయనలో భూమికి, ఆకాశానికి మధ్య ఉన్నంత తేడా వచ్చిందన్నారు. ఇటీవల నిర్వహించిన బిఆర్ఎస్ సమావేశంలో అపరేషన్ కగార్ ఆపాలని కేంద్రానికి లేఖ రాస్తానన్నారు రాశారా?" అని ఈటల ప్రశ్నించారు.

## వెటర్నరీ కోర్సుల్లో సెల్ఫ్ ఫైనాన్స్ సీట్ల పెంపు

**హైదరాబాద్, మే 29, ప్రభాతవార్త:** తెలంగాణ పశువైద్య విశ్వవిద్యా లయంలో వివిధ కోర్సులకు సంబంధించిన సీట్ల సంఖ్యను పెంచుతూ యూనివర్సిటీ నిర్ణయించింది. 2025-26 విద్యా సంవత్సరం నుంచి బ్యాచిలర్ ఆఫ్ వెటర్నరీ సైన్స్ (బీవీఎస్సీ) డిగ్రీ కోర్సుల్లో సెల్ఫ్ ఫైనాన్స్ (ఎన్ఆర్ఐ) కోటా సీట్లను 15కు పెంచాలని విశ్వవిద్యాలయ పాలకమండలి తీర్మానం చేసింది. రాజేంద్రనగర్, కోరుట్లలో ఒక్కో దానిలో 5 సీట్ల చొప్పున 10 ఉన్నాయి. కొత్తగా వరంగల్ జిల్లా మాములూరు కళాశాలకు జాతీయ వైద్య మండలి విసిఐ గుర్తింపు లభించినందున దానిలోను మరో ఐదు సీట్లను సెల్ఫ్ ఫైనాన్స్ కింద భర్తీ చేసేందుకు పాలకమండలి అనుమతి ఇచ్చిందని వీసీ జ్ఞాన ప్రకాశ్ ఒక ప్రకటనలో తెలిపారు.

# రాజకీయాల్లో ప్రకంపనలు సహజం

### కవితకు షోకాజ్ నోటీసు..అదంతా ప్రచారమే

### త్వరలోనే ఆమెను కలుస్తా: వినోద్‌కుమార్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, మే 29:** తెలంగాణ రాజకీయాల్లో ఇప్పుడు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితఎపిసోడ్ హాట్ టాపిక్‌గా మారింది. ఈ క్రమంలో బిఆర్ఎస్ అగ్రనేతలపై కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. అయితే కవిత వ్యాఖ్యలకు గానూ షోకాజ్ నోటీసులు ఇచ్చారనే ప్రచారం జరిగింది. అయితే ఈ విషయంపై మాజీ ఎంపీ, బీఆర్ఎస్ సీనియర్ నేత బోయినపల్లి వినోద్‌కుమార్ క్లారిటీ ఇచ్చారు. మీడియాతో చిట్‌చాట్‌లో మాట్లాడిన విషయంలో కవితకు షోకాజ్ నోటీసు ఎలా ఇస్తామని ప్రశ్నించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కవితలో ఇంత ఆవేదన ఉంది అనే విషయం ఈ రోజే తెలిసిందని, కవిత వ్యాఖ్యలపై పార్టీలో చర్చ జరుగుతుందని పేర్కొన్నారు.

కవితతో మాట్లాడే ప్రయత్నం చేస్తా, కవిత సమస్యపై పార్టీలో తొందరలోనే కొలిక్కి వస్తుందని అనుకుం టున్నానని పేర్కొన్నారు. టిడిపి, కాంగ్రెస్, వామపక్షాలతో కలిసి పనిచేశాం. ఒక్క బిజెపితోనే మేము కలిసి పని చేయలేదని పేర్కొన్నారు.

రాజకీయాల్లో ప్రకంపనలు సహజం, చాలా పార్టీల్లో ఇలాంటి ప్రకంపనలు చూశాం, మా పార్టీ మొదటి కాదు,చివరిది కాదు, పార్లమెంట్‌లో కరుణానిధి, అళగిరి, కనిమొలి ఫ్యామిలీ రాజకీయాలు చూశాం అని చెప్పారు. సమస్యలు త్వరలోనే కచ్చితంగా సద్దుమణుగుతాయని పేర్కొన్నారు. ఒక్క బిజెపితో మాత్రమే పని చేయలేదని, బిజెపితో కలిసి పనిచేయాలనుకుంటే ఎప్పుడో పొత్తు పెట్టుకునేవాళ్లమని వ్యాఖ్యానించారు.

# ముగిసిన సరస్వతి పుష్కరాలు

### కాళేశ్వరం హుండీకి భారీగా ఆదాయం

**హైదరాబాద్, మే 29, ప్రభాతవార్త:** తెలంగాణలోని కాళేశ్వర క్షేత్రం వద్ద జరిగిన సరస్వతి పుష్కరాలు ప్రశాంతంగా ముగిశాయి. ఈ పన్నెండు రోజుల వేడుకకు తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల నుండి భక్తులు భారీగా తరలివచ్చారు. పుష్కరాల సందర్భంగా ఆలయానికి రూ.2.83 కోట్ల ఆదాయం వచ్చింది. ఆర్టీసీకి కూడా సుమారు రూ.8 కోట్ల ఆదాయం లభించింది. సీఎం రేవంత్ రెడ్డితో సహా పలువురు ప్రముఖులు త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించారు. బంగారం, వెండి కానుకలు కూడా లభించాయి. అంతర్వాహిని అయిన సరస్వతి నది తెలంగాణలో త్రివేణి సంగమం వద్ద కలుస్తుంది. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వర క్షేత్రం ఉన్న త్రివేణి సంగమంలో సరస్వతి నది పుష్కరాలు జరిగాయి. పుష్కరాల నేపథ్యంలో ఆచరించేందుకు తెలంగాణ నుంచే కాక, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, కర్ణాటక ప్రాంతాల నుంచి భారీ ఎత్తున జనాలు తరలి వచ్చి.. పుష్కర స్నానం ఆచరించారు. దీంతో పుష్కరాల వేళ కాళేశ్వరం హుండీకి భారీగా ఆదాయం వచ్చింది. 12 రోజుల పాటు సాగిన సరస్వతి పుష్కరాలు.. మే 15న ప్రారంభం అయ్యి.. మే, 26న ముగిశాయి. పుష్కర స్నానం ఆచరించేందుకు ఈ 12 రోజుల పాటు పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చారు. పుష్కరాల వేళ ప్రతి రోజు వేలాది మంది భక్తులు కాళేశ్వరం ముక్తేశ్వర ఆలయాన్ని దర్శించుకున్నారు. స్వామి వారికి భారీగా కానుకలు సమర్పించుకున్నారు. పుష్కరాలు ముగిసిన సందర్భంగా కాళేశ్వరం ఆలయంలోని హుండీని లెక్కించారు ఆలయ సిబ్బంది. వరంగల్ సహాయ కమిషనర్ సమక్షంలో హుండీ లెక్కింపు జరిగింది.

సరస్వతి పుష్కరాల నేపథ్యంలో మొత్తం 12 రోజులతో పాటుగా అంతకు ముందు రెండు నెలలకు గాను కాళేశ్వరం ఆలయానికి రూ.2.83 కోట్లు వచ్చినట్లు అధికారులు తెలిపారు. డబ్బుతో పాటు బంగారం 15 గ్రాములు, 750 గ్రాముల వెండి కూడా వచ్చినట్లు తెలిపారు. అలానే పుష్కరాల వేళ ఆర్టీసీకి కూడా భారీగా ఆదాయం వచ్చిందని అధికారులు తెలిపారు. ఈ 12 రోజుల్లోనే ఆర్టీసీకి సుమారు రూ.8 కోట్ల ఆదాయం లభించింది అన్నారు. సరస్వతి పుష్కరాల నేపథ్యంలో ఈ 12 రోజుల పాటు భక్తుల పుణ్యస్నానాలు, దర్శనాలతో త్రివేణి సంగమం పులకించిపోయింది. కాళేశ్వరం ముక్తీశ్వరుడిని దర్శించుకునేందుకు నిత్యం భారీ ఎత్తున భక్తులు ఆలయాన్ని సందర్శించారు. పుష్కరాల నేపథ్యంలో దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి సామాన్య భక్తులతో పాటుగా, వీఐపీలు, స్వాములు, పీఠాధిపతులతో రాకతో త్రివేణి సంగమంలో ఈ 12 రోజులు సందడి నెలకొంది. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సహా పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు త్రివేణి సంగమంలో పుష్కర స్నానాలు ఆచరించారు. పుష్కరాల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం రూ.35 కోట్లు కేటాయించింది.

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇవే తొలి పుష్కరాలు కావడంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా వీటిని నిర్వహించింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకుంది.

# సీజనల్ వ్యాధుల నుంచి జాగ్రత్తగా ఉండాలి

### మలేరియా, డెంగ్యూ, చికెన్‌గున్యా రాకుండా చూసుకోవాలి

### పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ రవీందర్ నాయక్

**హైదరాబాద్, మే 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రానున్న రెండు రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్న వాతావారణ శాఖ హెచ్చరికలతో వైద్య, ఆరోగ్య శాఖ అప్రమత్తమైంది. భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరిక జారీ చేసిన నేపథ్యంలో సీజనల్ వ్యాధుల మూలంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. అలాగే జిల్లా వైద్యాధికారులు, సిబ్బంది అందరికీ అందుబాటులో ఉండాలని పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ రవీందర్ నాయక్ సూచించారు. వర్షాల నేపథ్యంలో నీటి ద్వారా సంక్రమించే వ్యాధులు రావచ్చని.. వాటి నుండి రక్షణ పొందడానికి, వర్షాకాలంలో ఆరోగ్యంగా ఉండటానికి చిట్కాలు పాటించాలని సూచించారు. మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యాలను ఎదుర్కోవడానికి దోమల ముప్పును ఎదుర్కోవడానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కడా కూడా నీరు నిలిచిపోకుండా చూసుకోవాలని, దోమలు పెరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తమ ఇంటి చుట్టూ నిలిచి ఉన్న నీటిని తొలగించడానికి ప్రతి వారంలో శుక్రవారం డ్రై డేగా పాటించాలన్నారు. నీటి ద్వారా సంక్రమించే కామెర్లు, టైఫాయిడ్ రోగాలు రాకుండా ఫిల్టర్ చేసిన, వేడిచేసిన నీటిని త్రాగాలని ప్రజలకు సూచించారు. ప్రధానంగా భోజనానికి ముందు, తరువాత కూడా చేతులను శుభ్రంగా కడుక్కోవాలన్నారు. బయటి ఆహారాన్ని తినకుండా ఉండాలని, గాలి ద్వారా సంక్రమించే ఇన్ఫెక్షన్ల నుండి జాగ్రత్త వహించాలన్నారు. వైరల్ జ్వరాలు, ఇనుఫ్లూయెంజా అనారోగ్యంతో ఉన్న వారితో కలవకూడదన్నారు. ఇన్ఫెక్షన్ బారిన పడకుండా ఉండటానికి తరచుగా హ్యాండ్ శానిటైజర్లను ఉపయోగించాలని.. తుమ్మినప్పుడు, దగ్గినప్పుడు చేతి రుమాలు ఉపయోగించాలన్నారు. ఎవరికైనా జ్వరం, తలనొప్పి, గొంతు నొప్పి, శరీర నొప్పులతో కూడిన దగ్గు వంటి ఫ్లూ లక్షణాలు కనిపిస్తే, సమీపంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలకు వెళ్లి పరీక్షలు చేయించుకోవలని డాక్టర్ రవీందర్ నాయక్ సూచించారు. భారీ వర్షాల నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా, ప్రభుత్వం అన్ని ప్రజారోగ్య కేంద్రాలలో ప్రత్యేక పడకలు, ఐవి ద్రవాలు, అవసరమైన మందులను అందించడం ద్వారా విస్తృతమైన ఏర్పాట్లను చేసిందన్నారు. ఏవైనా అత్యవసర పరిస్థితులను తీర్చడానికి ఏఎన్ఎంలు, ఆశాలు, అంగన్‌వాడీ కార్యకర్తల వద్ద మందులు, ఓఆర్ఎస్ సాచెట్లు అందుబాటులో ఉన్నాయని స్పష్టం చేశారు.

# విద్యుత్ సంస్థలను ప్రైవేటీకరిస్తే చూస్తూ ఊరుకోం

### యుపి ప్రభుత్వ తీరుకు వ్యతిరేకిస్తూ ఆందోళన

### తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయీస్ జెఎసి

**హైదరాబాద్, మే 29, ప్రభాతవార్త:** ఉత్తరప్రదేశ్‌లో విద్యుత్ సంస్థల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తున్నామని తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ జేఏసీ తెలిపింది. నేషనల్‌కోఆర్డినేషన్ కమిటీ అఫ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ అండ్ ఇంజినీర్స్ పిలుపుమేరకు గురువారం జేఏసీ ఆధ్వర్యంలో మింట్ కాంపౌండ్‌లోని టిజిఎస్‌పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయం ముందు పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా




టిజిఎస్‌పిడిసిఎల్ ప్రధాన కార్యాలయం ముందు ఆందోళన చేస్తున్న జెఎసి నేతలు

జేఏసీ చైర్మన్ సాయిబాబా మాట్లాడుతూ ఉత్తరప్రదేశ్‌లో విద్యుత్ పంపిణీ సంస్థలను ప్రైవేటీకరించడాన్ని వ్యతిరేకిస్తూ 184 రోజుల నుండి నిరసన కార్యక్రమాలు చేస్తున్న యూపీ విద్యుత్ ఉద్యోగులకు అండగా ఉంటామని తెలిపారు. ఉద్యోగులకు సంబంధించి సర్వీస్ రెగ్యులేషన్లను మార్చి రిమూవల్ చేసేందుకు అక్కడి యాజమాన్యం ప్రయత్నించిందని దీనికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఆందోళన చేయాలని నిర్ణయించామన్నారు. క న్వీనర్ రత్నాకర్‌రావు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా విద్యుత్ ఉద్యోగులు ఈరోజు కార్య క్రమంలో పాల్గొ న్నారన్నారు. ప్రజాస్వా మ్య పద్ధతిలో ఉద్యోగులు నిరసన చేస్తుంటే వారిని భయభ్రాంతులకు గురిచేసి విధంగా అక్కడి ప్రభుత్వం ప్రయ త్నిస్తుందని అలా చేయాలని చూస్తే యపి విద్యుత్ ఉద్యోగులకు అన్ని రాష్ట్రాల ఉద్యోగులు యుపి ఉద్యోగులకు అండగా ఉంటామని ,దేశవ్యాప్త ఆందోళనకు వెనకడుగు వెయ్యమని తెలిపారు.జేపీసీ నాయకులు బి సి రెడ్డి, కరుణాకర్ రెడ్డి, గోవర్ధన్, మోసెస్, శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యుత్ సంస్థలను ప్రైవేటీకరణ కానివ్వకుండా చూస్తామని దానికోసం ఎంతవరకైనా వెళ్లడానికి సిద్ధం అన్నారు. ఉత్తరప్రదేశ్‌లోని విద్యుత్ కార్మికులను వేదిస్తే దేశంలోని 27 లక్షల మంది విద్యుత్ కార్మికులు మౌనంగా ప్రేక్షకులుగా ఉండరని, రోడ్డుపైకి వచ్చి ఆందోళన చేస్తారని దీనికి యుపి ప్రభుత్వం బాధ్యత వహించాల్సి వస్తుందన్నారు. గురువారం ప్రధానంగా హైదరాబాద్, త్రివేంద్రం, విజయవాడ, చెన్నై, బెంగళూరు, ముంబై, నాగ్‌పూర్, రాయ్‌పూర్, భోపాల్, జబల్‌పూర్, వడోదర, రాజ్‌కోట్, గౌహతి, షిల్లాంగ్, కోల్‌కతా, భువనేశ్వర్, పాట్నా, రాంచీ, శ్రీనగర్, జమ్మూ, సిమ్లా, డెహ్రాడూన్, పాటియాలా, జైపూర్, కోట, హిసార్ మరియు లక్నోలలో పెద్ద ప్రదర్శనలు జరిగాయని తెలంగాణాలో హైదరాబాద్, వరంగల్‌తోపాటు అన్ని జెనరేటింగ్ స్టేషన్ లో నిరసన ప్రదర్శనలు నిర్వహించారు.

మింట్ కాంపౌండ్‌లో జరిగిన ఈ ఆందోళన కార్యక్రమంలో బి సి రెడ్డి, సదానందం, భూపాల్ రెడ్డి, తాజుద్దీన్, వరప్రసాద్, వేణు, శ్రీనివాస్ రెడ్డి, గోపాల్ రావు, విద్యాసాగర్, కిరణ్, బుచ్చయ్య, వెంకటేష్, ప్రశాంత్, అనిల్, కైలాస్, కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి వైద్యానికి రూ.400 కోట్లు

### కరోనా పట్ల అప్రమత్తంగా ఉండాలి

### సంస్థ సిఎండి బలరామ్

**హైదరాబాద్, మే 29, ప్రభాతవార్త:** సింగరేణి ఉద్యోగుల ఆరోగ్య పరిరక్షణ కోసం యాజమాన్యం ఏటా రూ.400 కోట్లను ఖర్చు చేస్తోందని ఆ సంస్థ సిఎండి ఎన్ బలరామ్ తెలిపారు. సింగరేణి ఆసుపత్రులను ఆధునికీకరిస్తున్నట్లు చెప్పారు. హైదరాబాద్ లోనూ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటు దిశగా ప్రయత్నాలు సాగుతున్నాయన్నారు. హైదరాబాద్ సింగరేణి భవన్‌లో గురువారం అన్ని ఏరియాల వైద్యాధికారుల సమీక్షలో ఆయన మాట్లాడుతూ కరోనా విషయంలో అప్రమత్తంగా ఉండాలని సింగరేణి వైద్య అధికారులకు సూచించారు. సింగరేణి కార్మికులకు, వారి కుటుంబ సభ్యులకు వైద్య సేవలు అందించడం కోసం ఖర్చుకు వెనకాడకుండా అన్ని రకాల వైద్య పరీక్షల యంత్రాలు, ఔషధాలు సమకూర్చటానికి యాజమాన్యం సంసిద్ధంగా ఉందన్నారు. ఈ విషయాన్ని ఇప్పటికే పలుమార్లు చెప్పానని, అయినప్పటికీ కొన్ని ఏరియా ఆసుపత్రుల నుండి ప్రతిపాదనలు పంపడంలో ఎందుకు శ్రద్ధ వహించడం లేదదని నిలదీశారు. ఏరియా ఆసుపత్రుల యాజమాన్యాలు తక్షణమే వారికి కావలసి ఉన్న కనీస వైద్య పరికరాలు, అవసరమైన మందుల ప్రతిపాదనలు పంపించాలని, తన తదుపరి తనిఖీలలో ఏ ఒక్క పరికరం లేదు అనే మాట రాకూడదని హెచ్చరించారు. వార్షిక ప్రణాళిక పేర్లతో సంబంధం లేకుండా ఎప్పటికప్పుడు ఏ ఏ పరికరాలు కావాలన్నది నిర్ధారించుకొని ప్రతిపాదనలు పంపించాలన్నారు. ఇప్పటికే ఏరియా ఆసుపత్రులకు వైద్యుల్ని కేటాయించామని, ఇంకా అవసరమైన వైద్యుల్ని, టెక్నీషియన్ లను సమకూర్చేందుకు యాజమాన్యం సంసిద్ధంగా ఉందన్నారు. చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు ఉన్న రోగులకు ఏరియా ఆసుపత్రుల్లో వైద్యం అందించే అవకాశం ఉన్నప్పటికీ అలా చేయకుండా వెంటనే హైదరాబాద్ ఆసుపత్రులకు రిఫర్ చేస్తున్నారని, తద్వారా గత మూడేళ్లలో 30 కోట్ల రూపాయలు ఉన్న రిఫరల్ బిల్లులు ఇప్పుడు రూ100 కోట్లకు చేరాయి అన్నారు. కంపెనీ డాక్టర్లు తమ సమర్థతను, నైపుణ్యాన్ని చూపించకుండా ప్రతి చిన్న కేసును రిఫర్ చేయడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. డాక్టర్లు అంకితభావంతో వైద్య సేవలు అందించాలని, విధి నిర్వహణలో పూర్తి క్రమశిక్షణ పాటించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు సత్య నారాయణరావు, సూర్యనారాయణరావు, వేంకటేశ్వర్లు, ఇడి ఎస్.డి.ఎం.సుభానీ, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్ రాజ్ కుమార్, అన్ని ఏరియా ఆసుపత్రుల ముఖ్య అధికారులు పాల్గొన్నారు.

# ఇంధన రంగంలో స్వయం సమృద్ధి

### బొగ్గులో నాణ్యత ప్రమాణాలు పెంచాలి

### కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, మే 29, ప్రభాతవార్త:** ఇంధన రంగంలో స్వయం సమృద్ధిని సాధించే విషయంలో ప్రభుత్వ బొగ్గు సంస్థలు కీలకంగా వ్యవహరించాలని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి సూచించారు. డిమాండ్‌కు తగినట్టుగా నాణ్యమైన బొగ్గును ఉత్పత్తి చేసేయాలన్నారు. ఢిల్లీ నుంచి గురువారం కేంద్ర బొగ్గు శాఖ కార్యదర్శి విక్రమ్ దేవ్‌దత్‌తో కలసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇందులో భాగంగా కోలిండియా సహా సింగరేణిపై కీలక సమీక్ష సమావేశాన్ని నిర్వహించింది. ప్రధానంగా బొగ్గు ఉత్పత్తి వ్యయం తగ్గింపు, నాణ్యత, సరఫరా తదితర అంశాల్లో ఎదురవుతున్న సవాళ్లు, వాటిపై తీసుకోవాల్సిన చర్యలపై కీలక దిశా నిర్దేశం చేశారు. ఈ సమీక్షలో హైదరాబాద్‌లోని సింగరేణి ప్రధాన కార్యాలయం నుండి ఆ సంస్థ సిఎండి ఎన్.బలరామ్ పాల్గొన్నారు. దీన్ని పురస్కరించుకుని బలరామ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సింగరేణి సంస్థ ప్రగతి, భవిష్యత్తు ప్రణాళికలు తదితర అంశాలపై కూలంకశంగా వివరించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ కార్మికుల జీతాలు, సంక్షేమ కార్యక్రమాలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా బొగ్గు ఉత్పత్తి ఖర్చు గణనీయంగా తగ్గించాలన్నారు. ఇందుకోసం కార్మిక సంఘాల సహకారాన్ని తీసుకోవాలని, పని సంస్కృతి మెరుగుపరచాలని సూచించారు. అలాగే ఉత్పత్తి ఖర్చు తగ్గింపునకు సింగరేణి అధికారులు మరియు బొగ్గు మంత్రిత్వ శాఖ నిపుణులతో ఒక కమిటీని ఏర్పాటు చేయాలన్నారు. ఈ కమిటీ ప్రత్యక్షంగా క్షేత్రస్థాయి పరిశీలన జరుపుతుందని, కమిటీ చేసే ఆచరణాత్మక సూచనలను వెంటనే అమలు జరిపి ఉత్పత్తి ఖర్చును తగ్గించాలని సూచించారు. వినియోగదారులు సింగరేణి సంస్థకు దూరం కాకుండా ఉండాలంటే నాణ్యతపై కూడా గట్టి దృష్టి పెట్టాలన్నారు. బొగ్గు శాఖ కార్యదర్శి దేవ్‌దత్ మాట్లాడుతూ బొగ్గు సంస్థల మనుగడకు కొత్త గనులను పెంచుకోవడం అత్యంత అవసరమని స్పష్టం చేశారు. అలాగే ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించడం ద్వారా వినియోగదారులకు బొగ్గు ధర అందుబాటులోకి తీసుకురావొచ్చన్నారు. దీంతో అంతిమంగా విద్యుత్ ఉత్పత్తి వ్యయం కూడా తగ్గి ప్రజలకు లబ్ధి చేకూరుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కేంద్ర బొగ్గు శాఖ అధికారులతో పాటు, సింగరేణి డైరెక్టర్లు పాల్గొన్నారు.

## ఐఐఐటి మంజూరుపై ఉమ్మడి పాలమూరు జిల్లా నేతల హర్షం

### ముఖ్యమంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యేలు

**మహబూబ్‌నగర్ బ్యూరో, మే 29, ప్రభాతవార్త:** రాజీవ్‌గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నా లజీ, ట్రిపుల్ ఐటీ కళాశాలను మహబూబ్‌నగర్ జిల్లాలో ఏర్పాటు చేసినందుకుగాను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఉమ్మడి జిల్లా నేతలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు ఉమ్మడి జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు సీఎంను మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్ రెడ్డితో పాటు దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి, జనంపల్లి అనిరుధ్ రెడ్డి, వాకిటి శ్రీహరి, డాక్టర్ చిట్టెం పర్ణికా రెడ్డి, తూడి మేఘా రెడ్డి, వీర్లపల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా రాజీవ్‌గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యా లయం(ఆర్జీయూకేటీ) బాసర, మహబూబ్ నగర్(కొత్తగా ఏర్పాటైన)లలో ఆరేళ్ల ఇంటిగ్రేటెడ్ బీటెక్‌లో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదలైందని అధికారులు వెల్లడించారు. మొత్తం 1,680 సీట్లకు అభ్యర్థులు మే 31 నుంచి జూన్ 21 వరకు అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసు కోవచ్చని అధికారులు సూచించారు. పదో తరగతిలో వచ్చిన మార్కుల ఆధారంగా ఎంపిక చేస్తారు. ప్రతి సబ్జెక్టులో వచ్చిన మార్కులను పరిశీలి స్తారు. వచ్చిన మార్కులకు జిల్లా పరిషత్తు, ఆదర్శ పాఠశాలలు, వసతి గృహాలలో ఉండకుండా బయట చదువుకున్న విద్యార్థులకు వెనుకబాటు సూచీ కింద 4 శాతం మార్కులను కలిపి మెరిట్ ఆధారంగా ఎంపిక చేస్తారని తెలిపారు.



జూరాల నుంచి దిగువకు విడుదలవుతున్న వరద

# జూరాలకు పోటెత్తిన వరద

### 10 గేట్లు ఎత్తి దిగువకు నీటి విడుదల

**మహబూబ్‌నగర్ బ్యూరో, మే 29, ప్రభాతవార్త :** ఎగువన కురుస్తున్న భారీ వర్షాల కారణంగా జూరాల ప్రాజెక్ట్‌కు క్రమంగా వరద పెరుగుతోంది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా వరప్రదాయిని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు ఎగువన కర్ణాటకలో కురుస్తున్న వర్షాలకు భారీగా వరద వచ్చి చేరుతున్నది. దీంతో గురువారం ఇన్ ఫ్లో 40 వేల క్యూసెక్కులు ఉండగా, అవుట్ ఫ్లో 1,559 క్యూసెక్కులు ఉన్నట్లు తెలుస్తోంది. రేపటి లోపు లక్ష క్యూసెక్కులకు వరద చేరుకునే అవకాశం ఉందని అధికారులు అంటున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 318.516. మీటర్లు ఉండగా ప్రస్తుత నీటిమట్టం..317.360 మీటర్లు ఉంది.ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి సామర్థం 9.657 టీఎంసీలు ఉండగా, ప్రస్తుత నీటి నిల్వ 7.379 టీఎంసీలు ఉంది. ఈ కారణంగా నేడు స్పిల్ వే గేట్స్ తెరిచే అవకాశం కనిపిస్తోంది. జూరాల ప్రాజెక్టు భారీగా వరద చేరడంతో ప్రాజెక్ట్ అధికారులు 10 గేట్లు ఎత్తి 66 వేల క్యూసెక్కుల నీటిని దిగువకు వదిలారు. ఈ నేపథ్యంలో కృష్ణా నది పరివాహక ప్రాంతంలో జాలర్లు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరిస్తున్నారు. కాగా, మే నెలలో జూరాల ప్రాజెక్టు గేట్లు ఎత్తడం ఇదే తొలిసారి అని అధికారులు వెల్లడించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## బోనాల వేడుకల్లో డాన్స్ చేసిన కల్వకుంట్ల కవిత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 29:** రాజకీయాల్లో కల్వకుంట్ల కవిత వ్యవహారం చర్చనీయాంశమైన వేళ ఆమె సరదాగా డాన్స్ చేసిన వీడియో వైరలవుతోంది. మేడ్చల్ జిల్లా,శామీర్‌పేట్ మండలం సేవాలాల్ మల్లన్న తండాలో ఆమె గురువారం సాయంత్రం పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులతో సరదాగా గడిపారు. భోగ్ బండారా బోనాల వేడుకల్లో తలకు బంజారా టోపీ ధరించి డప్పు చప్పుళ్లకు స్టెప్పులు వేశారు. బిఆర్ఎస్‌లో తనకు కెసిఆర్ తప్ప మరో లీడర్ లేరని కవిత గురువారం ఉదయం చేసిన వ్యాఖ్యలు పార్టీలో కలకలం రేపిన విసయం తెలిసిందే.

## బిఆర్ఎస్‌లో దయ్యాలు ఎవరో కవిత చిత్తశుద్ధితో చెప్పాలి

### ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్, మే 29, ప్రభాతవార్త:** బిఆర్ఎస్‌లో దయ్యాలు ఎవరో ఎమ్మెల్సీ కవిత చిత్తశుద్ధితో చెప్పాలని ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. బిఆర్ఎస్, బిజెపి కలిసి రాజకీయ నాటకాలకు తెరలేపాయని ఎంపి తెలిపారు. గురువారం ఈ మేరకు ఎంపి ఎమ్మెల్సి కవిత వ్యాఖ్యలపై చామల స్పందించారు. తాము ఊహించినట్లుగా బిజెపితో బిఆర్ఎస్ బేరసారాలు చేసిందని విమర్శించారు. కవిత లిక్కర్ కేసు నుంచి బయటపడేసేందుకు బిజెపికి మద్దతు ఇచ్చారని, ఎమ్మెల్సి ఎన్నికలల్లోనూ బిజెపికి బిఆర్ఎస్ మద్దతు ఇచ్చిందని మండిపడ్డారు. కాంగ్రెస్ ఎంపిగా తనకు తెలిసినంత వరకు తమకు కవిత అవసరం లేదని చెప్పారు. మాజీ సిఎం కెసిఆర్ ఒక్కరే లీడర్ అని చెప్పడంలో ఆంతర్యం ఏమిటీ? అని చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రశ్నించారు.

# సీమను రతనాల సీమ చేస్తా

- పది రోజుల్లో కడప స్టీల్‌ప్లాంట్ పనులు ప్రారంభం
- 2027 డిసెంబర్ పోలవరం పూర్తి
- బిసిలే పార్టీకి వెన్నెముక
- మహానాడు ముగింపు సభలో ఎపి సిఎం చంద్రబాబు




**కడప మే 29 ప్రభాతవార్త బ్యూరో:** వెనకబడిన ప్రాంతమైన రాయలసీమను రతనాల సీమగా మార్చి రాష్ట్రానికి మణిహారంగా మారుస్తామని టిడిపి జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు పునరుద్ఘాటించారు. గత పాలకులు రాయలసీమను రాజకీయ అవసరాలకు వాడుకున్నారని విమర్శించారు. కడపలో గురువారం మహానాడు ముగింపు సభలో చంద్రబాబు మాట్లాడుతూ ఎన్ని ఇబ్బందులు ఉన్న రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు తీసుకెళుతున్నామని చెప్పారు. సీమ అభివృద్ధికి తమ వద్ద పక్కా ప్రణాళికతో ముందుకు వెళుతున్నామని ఇందులో భాగంగానే కర్నూలులో హైకోర్టు బెంచి ఏర్పాటు చేసి, కడపలో ఉక్కు పరిశ్రమ నెలకొల్పి హార్టికల్చర్ హబ్‌గా మార్చి అన్ని విధాల అభివృద్ధి చెస్తామని హామీ ఇచ్చారు. పది రోజుల్లో ఉక్కు పరిశ్రమ పనులు ప్రారంభిస్తామని మొదటి దశలో రూ 4500 కోట్లతో పనులు పూర్తి చేస్తామని తద్వార మూడు వేల మందికి ఉద్యోగ అవకాశాలు దక్కుతాయని పేర్కొన్నారు. ఎన్టీఆర్ ముందు చూపుతోనే ఇక్కడ త్రాగునీటి ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారని తమ హయాంలోనే ప్రాజెక్టులన్నీ పూర్తి చేశామని పోలవరం, బనకచర్ల ప్రాజెక్టు పూర్తి చేసి సీమలోని ప్రతి ఎకరాకు సాగు నీరు అందిస్తామని స్పష్టం చేశారు. 2027 డిసెంబర్ నాటికి పోలవరం పూర్తి చేస్తామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధి 30 సంవత్సరాలు వెనక్కి పోయిందని తాము గెలిచిఉంటే రాష్ట్రానికి ఇలాంటిపరిస్థితి వచ్చేదికాదని అభిప్రాయ పడ్డారు. అభివృద్ధి అనేది వైకుంఠపాళి కాకూడదని అన్నారు. జగన్ పాలనలో కార్యకర్తలు ఎన్నో ఇబ్బందులు పడ్డారని వారికి అండగా ఉంటామని వారి సంక్షేమానికి కట్టుబడి ఉన్నామన్నారు. ల్యాండ్ టైటిల్ యాక్టుతీసుకొచ్చి వైఎస్సార్సీ నేతలు భూదందాలకు పాల్పడ్డా రని తాము అధికారంలోకి వచ్చాక చట్టాన్ని రద్దు చేశామని వచ్చే మహానాడు నాటికి భూసమస్యలకు పూర్తిగా పరిష్కారం చూపుతామని హామి ఇచ్చారు. ఉగ్రవాదం అనేది చాలా ప్రమాదకరం అని ఆర్థిక ఉగ్రవాదులు అంతకంటే ప్రమాదం అని దీని వలన నష్టపోతామని సిఎం తెలిపారు. మూడు రాజధానుల పేరుతో మూడు ముక్కలాట ఆడారని జగన్‌పై నిప్పులు చెరిగారు. అన్న క్యాంటీన్‌లను మూయించి పేదల పొట్టకొట్టిన వ్యక్తి మనకు అవసరమా అని ప్రశ్నించారు. ఉద్యోగులను అవమానాలకు గురిచేసి వారి పిఎఫ్ డబ్బులను కూడా ఇతర అవసరాలకు మల్లించాడని ధ్వజమెత్తారు. అటవీ భూములు ఆక్రమించడంతో పాటు ల్యాండ్, శ్యాండ్, మైన్స్‌ను దోచేశారని ఓబులా పురం ఘనులను దోచిన మాఫియా జైలులో ఉందని తెలిపారు. ఎన్నో సమస్యలు ఉన్న ధైర్యంగా ముందుకెళుతున్నామని విధ్వంసం అయిన రాష్ట్రాన్ని నిలబెట్టి అభివృద్ధి సంక్షేమం సంపద దృష్టిపైనే దృష్టి పెట్టానని స్పష్టం చేశారు. రాష్ట్రాన్ని పునర్నిర్మించేందుకు జనసేన, బిజెపి కూటమి ఏర్పాటు చేసి ముందుకెళుతున్నామని పాలన ఎలా ఉండాలో చెప్పిన కేస్ స్టడి తమ పార్టీది అయితే, పార్టీ ఎలా ఉండకూడదో అన్నదానికి ఉదాహరణ వైఎస్సార్సీ ఒక కేస్ స్టడి అని తెలిపారు. డ్రగ్స్, గంజాయి అమ్మడి ఆడబిడ్డలపై అఘాయిత్యాకు పాల్పడితే ఖబడ్దార్ అని హెచ్చరించారు. అహంకారంతో విర్రవీగిన వారికి గత ఎన్నికల్లో ప్రజలు సరైన తీర్పు ఇచ్చారని ఎద్దేవ చేశారు. అందు వల్లనే 94 శాతం స్ట్రైక్ రేట్, 57 శాతం ఓటు షేర్‌తో విజయం సాధించామన్నారు. బిసిలు పార్టీకి వెన్నుముఖగా ఉన్నారని వారి అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. పి4 విధానం ద్వారా పేదల అభ్యున్నతికి కృషి చేస్తున్నామని 2029 నాటికి జీవో పాలసి ద్వారా అందరికి ఇండ్లునిర్మించి అన్ని అవసరాలు తీరుస్తామని హామి ఇచ్చారు. యువతకు 20 లక్షల ఉద్యోగాలుకల్పనే ధ్యేయంగా ముందుకు వెళుతు న్నామని అమరావతిలో క్వాంటం వ్యాలి, వైజాక్‌లో గూగుల్, టిసిఎస్, బిహెచ్ఈఎల్, ఎన్టీపిసి వంటి ప్రతిష్టాత్మకమైన కంపెనీలు రాబోతున్నాయని వాటి ద్వారా నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. యువ శక్తికి అవకాశం ఇస్తే అబ్బుతాలు చేస్తారని నమ్ముతున్నట్లు సిఎం చెప్పారు. 2047 నాటికి వికసిత్ భారత్ నరేంద్రమోడి ద్వారా సాధ్యం అవుతుందన్నారు. ఈసందర్భంగా కడప జిల్లాకు వరాలు కురిపించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు పెమ్మసారిచంద్రశేఖర్, రామ్‌మోహన్ నాయుడు, పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎం. శ్రీనివా సులు, మంత్రులు అనిత, రామ్‌ప్రసాదరెడ్డి, అచ్చెనాయుడు, బిసి జనార్ధన్‌రెడ్డి, సవితమ్మ, టీజీ భరత్, నారాయణ, అనగాని సత్యప్రసాద్, ఎంపిలు, ఎమ్మెల్యేలు, పలువురు నామినేటెడ్ ఛైర్మెన్‌లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు జనజాతీయ గ్రామీణ్ ఉత్కర్ష్ సమావేశం

**హైదరాబాద్, మే 29, ప్రభాతవార్త:** పిఎం, జన్మన్ ధర్తీ, జన జాతీయ గ్రామీణ ఉత్కర్ష్ అభియన్‌పై సౌత్ రాష్ట్రాల సమావేశం జరగనున్నట్లు గిరిజన సంక్షేమశాఖ కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం నగరంలోని తాజ్‌డెక్కన్‌లో ఉదయం 10 గంటలకు నిర్వహించన్నుట్లు తెలిపారు. తెలంగాణ గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో జరిగే ఈ సమావేశంలో కేంద్ర గిరిజన శాఖ వ్యవహారాల మంత్రిత్వశాఖ ఉన్నతాధికారులతో సౌత్, ఈస్ట్ రాష్ట్రాలైన చత్తీస్‌ఘడ్, ఒడిషా, ఝార్ఖండ్, పశ్చిమ బెంగాల్, తెలంగాణ రాష్ట్రాల గిరిజన సంక్షేమ శాఖల ఉన్నత అధికారులు పాల్గొంటారన్నారు. వీరితో పాటు తెలంగాణలో ఈ పథకాలను అమలు చేస్తున్న 17 శాఖల ఉన్నత అధికారులు పాల్గొంటారన్నారు.

## తెలంగాణ కిడ్నీ రాకెట్ కేసు..
## మరో ఇద్దరు కీలక సూత్రధారుల అరెస్ట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 29:** తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల వెలుగుచూసిన కిడ్నీ రాకెట్ కేసు పెను దుమారం సృష్టిస్తోంది. ఈ కేసుపై తెలంగాణ ప్రభుత్వం సీరియస్‌గా దృష్టి సారించింది. ఇందులో భాగంగానే ఈ కేసును సీఐడీ అధికారులకు ప్రభుత్వం అప్పగించింది. ఈ దర్యాప్తులో పలు విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. దూకుడు పెంచిన సిఐడి కిడ్నీ రాకెట్ కేసులో మరో ఇద్దరిని గురువారం అరెస్టు చేసింది. సరూర్‌నగర్ అలకనంద హాస్పిటల్ కిడ్నీ రాకెట్ కేసులో సీఐడీ ముమ్మరంగా దర్యాప్తు జరుపుతోంది. ఈ కేస్ సీఐడీకి బదిలీ అయిన తర్వాత ఇద్దరినీ తెలంగాణ సీఐడీ అధికారులు అరెస్టు చేశారు. తాజాగా పోలీసు అరెస్ట్ చేసిన ఈ ఇద్దరు తమిళనాడుకు చెందిన శంకరన్ అలియాస్ శంకరన్, ఎన్. రమ్యలని సమాచారం. వీరి దగ్గరి నుంచి పాస్‌పోర్ట్‌తో పాటు రెండు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. చెన్నైలో అదుపులోకి తీసుకొని ట్రాన్సిట్ వారెంట్ మీద హైదరాబాద్‌కు తరలించారు. నిందితులు తమిళనాడులో పేదవారిని, అమాయకులను టార్గెట్ చేసి కిడ్నీ డొనేట్ చేయించినట్లు అధికారులు గుర్తించారు. ఒక్కో ఆపరేషన్‌కు రూ.10 లక్షలమేర నిందితులు వసూలు చేశారు. కిడ్నీ డొనేట్ చేసిన వారికి నిందితులు రూ.4 లక్షలు చెల్లించినట్లు అధికారుల విచారణలో తేలింది. ఇప్పటి వరకు 13 మందిని పోలీసులు అరెస్టు చేశారు. కాగా, కిడ్నీ రాకెట్ కేసులో పరారీలో మరో ఏడుగురు నిందితులు ఉండటంతో తెలంగాణ పోలీసులు గాలింపు చర్యల్ని ముమ్మరం చేశారు.



## పాక్‌లో అణుపరీక్షల వార్షికోత్సవ ర్యాలీ
### నిర్వహించిన పాకిస్థాన్ మర్కజీ ముస్లిం లీగ్

**ఇస్లామాబాద్, మే 29:** పాకిస్థాన్‌లో నిర్వహించిన ర్యాలీలో లష్కరే తోయిబా ఉగ్రవాది, పహల్గాం ఉగ్రదాడి మాస్టర్‌మైండ్ సైపుల్లా కసూరీ పాల్గొన్నాడు. దేశ అణుపరీక్షల వార్షికోత్సవం సందర్భంగా పాకిస్థాన్ మర్కజీ ముస్లింలీగ్ ఆధ్వర్యంలో దీనిని నిర్వహించారు. లాహోర్ నిర్వహించిన ఈ కార్యక్రమంలో పంజాబ్ అసెంబ్లీ ప్రొవిన్షియల్ స్పీకర్ మాలిక్ అహ్మద్ ఖాన్‌తో కలిపి అతడు వేదిక పంచుకోవడం గమనార్హం. ఈ ర్యాలీలో భారత వ్యతిరేక నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కసూరీ మాట్లాడుతూ తనను పహల్గాం ఉగ్రదాడికి మాస్టర్‌మైండ్‌గా నిందించడంతో ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా ఫేమస్ అయ్యాను అని వ్యాఖ్యానించాడు. ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా భారత్ దాడిలో మరణించిన ఉగ్రవాది ముదస్సిర్ అహ్మద్ పేరిట పంజాబ్ ప్రావిన్స్‌లోని అల్లాఅబాద్‌లో పలు నిర్మాణాలు చేపడతానని చెప్పాడు. ఇదే ర్యాలీలో లష్కరే తోయిబా వ్యవస్థాపకుడు హాఫీజ్‌సయీద్ కుమారుడు మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాది తల్హా సయీద్ కూడా పాల్గొన్నారు. అతడు కూడా భారత వ్యతిరేకతను పెంచేలా ప్రసంగించాడు. తల్హా గతంలో లాహోర్ నుంచి నేషనల్ అసెంబ్లీ 122వ సీట్ నుంచి ఎన్నికల్లో ఓడిపోయాడు. లష్కరే రాజకీయ విభాగమైన పిఎంఎల్ నిర్వహించే కార్యక్రమాల్లో పాల్గొంటుంటాడు. పాకిస్తాన్‌లోని లాహోర్, కరాచీ, ఇస్లామాబాద్, ఫైసలా బాద్‌ఇటీవల ఈ2 సంస్థ భారత్ వ్యతిరేక ప్రచారం నిర్వహించింది. అధినేత హాఫీజ్ సయీద్‌ను ఇప్పటికే ఐక్యరాజ్యసమితి ఉగ్రవాదిగా ప్రకటించింది.

## మంత్రివర్గంలో స్థానం కావాలంటూ
## ఢిల్లీలో నలుగురు ఎమ్మెల్యేల మకాం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 29:** తెలంగాణ కేబినెట్ విస్తరణ వివాదం ఢిల్లీకి తాకింది. ఢిల్లీలో నలుగురు తెలంగాణ కాంగ్రెస్ మాదిగ సామాజిక వర్గ ఎమ్మెల్యేలు మకాం వేశారు. అడ్లూరు లక్ష్మణ్, మందుల సామేల్, కవ్వం పల్లి సత్యనారాయణ, లక్ష్మీ కాంతారావు ఢిల్లీకి వెళ్లారు. మంత్రివర్గ విస్తరణలో తమ సామాజిక వర్గ ఎమ్మెల్యేలకు స్థానం కల్పించాలని ఖర్గే, కేసీ వేణుగోపాల్‌ను ఈ నలుగురు ఎమ్మెల్యేలు కోరనున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు మీడియాతో మాట్లాడుతూ.. మంత్రివర్గంలో మాదిగ సామాజిక వర్గానికి ప్రాతినిధ్యం గురించి సీఎం, పీసీసీ, రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్‌కు తెలిపే ఢిల్లీ వచ్చామన్నారు. తమ న్యాయమైన డిమాండ్ అన్నారు. మాదిగ కులస్తునికి ఖచ్చితంగా కేబినెట్‌లో స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో మాదిగ సామాజికవర్గం పెద్ద సామాజిక వర్గమన్నారు. తమ సామాజిక వర్గ ప్రజలకు న్యాయం జరగాలంటే మంత్రివర్గంలో మాదిగ సామాజిక వర్గ ప్రతినిధి ఉండాలన్నారు. మాదిగ వర్గం మొదటి నుంచి కాంగ్రెస్‌కు అండగా ఉందని తెలిపారు. మాలలకు మంత్రివర్గంలో స్థానం కల్పించడం పట్ల తమకు అభ్యంతరం లేదని చెప్పారు.

## చీటి కడితే బంగారం ఇస్తా!
## పత్తాలేకుండా పోయిన జిత్తులమారి

**విజయవాడ,మే29,ప్రభాతవార్తప్రతినిధి:** కొత్త తరహా చీటీ పాటల పేరుతో పలువురు సామాన్య మధ్య తరగతి జనాన్ని నిలువున ముంచి పత్తా లేకుండా పోయాడో జిత్తుల మారి. చీటీలో చేరి పాడుకున్న వారికి బంగారం బిస్కెట్ ఇస్తానంటూ ఆశ చూపి నిలువునా చీట్టిదారుల కొంపముంచావు. తాము మోసపోయామంటూ బాధితులంతాపోలీసులను ఆశ్రయించారు. విజయవాడ, అయోధ్యనగర్‌కు చెందిన ముచ్చర్ల శ్రీనివాస్ లోటస్ ల్యాండ్ మార్క్ సెక్టర్1లో నివాసం ఉంటున్నారు. గతంలో శ్రీనివాస్ పచ్చళ్ల వ్యాపారం చేసేవారు. స్థానికులతో మంచిగా పరిచయాలు ఏర్పడ్డాయి. పెద్ద ఎత్తున వ్యాపారం చేస్తుండడంతో స్థానికులంతా నమ్మారు. చీటీలు వేసి అందరికీ సకాలంలో సొమ్ము చెల్లించేవాడు. అనంతరం బంగారం బిస్కెట్ల పేరుతో పలు రకాల పథకాలు పెట్టి అందరినీ ఆకర్షించాడు. బంగారం ధర రోజు రోజుకు పెరుగుతోందని, తాను తక్కువ ధరకే బంగారం ఇస్తానని ఆశ చూపాడు. ఒక్కొక్కరు ప్రతి నెలా 5 గ్రాముల బంగారం ధర ఎంత ఉంటే అంత సొమ్ము కట్టాలంటూ చెప్పుకొచ్చాడు. ఇలా 25 మంది కడితే మొత్తం వచ్చిన 125 గ్రాములకు పాట పెడతానని, పాడుకున్న వారికి 125 గ్రాముల బంగారం బిస్కెట్ కొని ఇచ్చేస్తానని నమ్మబలికాడు. పాట పాడుకున్న వారు, తర్వాతి నెల నుంచి 5 గ్రా.తో పాటు అదనంగా మరో 3 గ్రాములకు చెల్లించాలని అన్నాడు. అంటే మొదటి నెలలో పాడుకున్న వారికి 125 గ్రాముల బంగారం వస్తే, రెండో నెలలో పాట పాడుకున్న వారికి 128 గ్రాముల బంగారం వస్తుంది. అదేవిధంగా మూడో నెలలో పాడుకున్న వారికి 131 గ్రాములు, ఇలా ఎక్కువ బంగారం వస్తుండటంతో చాలా మంది బంగారం కోసం డబ్బులు ఇస్తున్నారు తప్ప, ఎవరూ పాట పాడుకోవడం లేదు. ఇలా అందరి బంగారం మొత్తం అతడి వద్దే ఉండిపోయింది. స్కీమ్ చివరి దశకు చేరుకోవడంతో, అందరికీ పెద్ద మొత్తంలో బంగారం ఇవ్వాల్సి ఉంటుంది. ఇలాతనకు రూ.కోటి విలువైన బంగారం ఇవ్వాలని అజిత్‌సింగ్ నగర్‌కు చెందిన చలువాది లక్ష్మణుడుఅనే వ్యక్తి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## సికిందరాబాద్ పాతబస్తీసహా నాలుగుచోట్ల ఎన్ఐఎ అధికారుల సోదాలు

### హైదరాబాద్‌లో సిరాజ్, సమీర్‌కు టచ్‌లో ఉన్నవారి ఇళ్లలో తనిఖీలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 29:** విజయనగరం ఉగ్ర కుట్ర కేసులో ఎన్ఐఏ దర్యాప్తు వేగవతం చేసింది. కస్టడీలో భాగంగా విజయనగరంలో సిరాజ్, సమీర్లను విచారించిన ఎన్ఐఏ వారి నుంచి కీలక సమాచారం సేకరించింది. ఈ సమాచారంతో హైదరాబాద్‌లో నాలుగు చోట్ల ఎన్ఐఏ సోదాలు చేసింది. సికింద్రాబాద్‌లోని సమీర్ నివాసం సహా మరో ప్రాంతం, పాతబస్తీలో రెండు చోట్ల స్థానిక పోలీసుల సాయంతో సోదాలు చేపట్టింది. సిరాజ్, సమీర్‌లకు హైదరాబాద్‌లో టచ్‌లో ఉన్న వారిపై దృష్టి సారించిన ఎన్ఐఏ ప్రధానంగా సమీర్‌తో సిగ్నల్ యాప్‌లో కాంటాక్ట్‌లో ఉన్న వ్యక్తి ఇంట్లో సోదాలు చేసింది. సోదాల్లో స్వాధీనం చేసుకున్న ఎలక్ట్రానిక్ డివైజ్‌లను ఎన్ఐఏ విశ్లేషిస్తోంది. కాగా ఇప్పటికే విజయనగరంలో టూటౌన్ పోలీసులు సిరాజ్, సమీర్‌లను ఆరు రోజుల పాటు విచారించారు. వీరితో పాటు ఎన్ఐఏ కూడా వారిని విచారించింది. కేసులో నిందితులను మరో మారు కస్టడీలోకి తీసుకోవాలని ఎన్ఐఏ భావిస్తోంది. సమీర్‌తో సంప్రదింపులు జరిపిన వరంగల్‌కు చెందిన మరో వ్యక్తి ఇంట్లోనూ ఎన్ఐఏ సోదాలు చేసినట్లు సమాచారం. సిరాజ్, సమీర్‌లకు పేలుళ్ల కుట్రకు ఎవరు ఆదేశాలు ఇచ్చారు? వారు ఇంకెవరితో టచ్‌లో ఉన్నారు? అనే విషయంపై ఎన్ఐఏ కూపీ లాగుతోంది.



## 'డోజ్'నుంచి తప్పుకుంటున్న ఎలాన్‌మస్క్

**వాషింగ్టన్, మే 29:** ప్రపంచ కుబేరుడు, టెస్లా సీఈవో, అమెరికా ప్రభుత్వంలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియెన్సీ (డోజ్) శాఖ బాధ్యతలు నిర్వహిస్తున్న ఎలాన్ మస్క్ సంచలనం నిర్ణయం తీసుకున్నారు. అధ్యక్షుడు ట్రంప్ పాలకవర్గం నుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు తన సోషల్‌మీడియా ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ప్రత్యేక ప్రభుత్వ ఉద్యోగిగా నా షెడ్యూల్ ముగిసింది. ప్రభుత్వంలో వృథా ఖర్చులను తగ్గించే అవకాశం నాకు అవకాశం ఇచ్చినందుకు అధ్యక్షుడు డొనాల్ట్ ట్రంప్‌నకు కృతజ్ఞతలు తెలుపుతున్నా. డోజ్ మిషన్ భవిష్యత్తులో మరింత బలపడుతుందని ఎక్స్‌లో చేసిన పోస్ట్‌లో పేర్కొన్నారు. ఇటీవల ట్రంప్ ప్రభుత్వం రూపొందించిన బిల్లుపై ఎలాన్ మస్క్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ బిల్లుకు అధిక బడ్జెట్ కేటాయించాల్సి వస్తుండడం వల్ల ప్రభుత్వ ఖర్చులు తగ్గించాలనే డోజ్ ఆశయాలకు విరుద్ధంగా ఉందని ఇటీవల జరిగిన ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. ఇప్పటి వరకు డోజ్ తీసుకున్న చర్యలు ఈ నిర్ణయంతో వృథా అవుతాయని పేర్కొన్నారు. ట్రంప్ రూపొందించిన ఈ బిల్లులో పన్ను కోతలు, ఇమ్మిగ్రేషన్ అమలు వంటి పలు అంశాలు ఉన్నాయి. ప్రభుత్వ సలహాదారుగా ఉన్న ఎలాన్ మస్క్ త్వరలోనే ఆ బాధ్యతల నుంచి వైదొలగనున్నట్లు ఇటీవల వార్తలు వచ్చాయి. అవి ఫేక్ వార్తలంటూ ఎలాన్ మస్క్ గతంలో కొట్టిపారేశారు. అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రభుత్వంలో అనేక సంస్కరణలు తీసుకువచ్చారు. ఇందులో భాగంగా ఏర్పాటు చేసిన డోజ్ విభాగానికి ఎలాన్ మస్క్‌ను సారథిగా నియమించారు. ప్రభుత్వ వ్యవస్థలో సమూల మార్పులు, శాఖల్లో వృథా ఖర్చులు తగ్గించడమే లక్ష్యంగా ఈ డోజ్ విభాగం పని చేస్తుంది. ఆ తర్వాత వివిధ శాఖల్లో వేలాది మంది ఉద్యోగులను తొలగించే ప్రక్రియను చేపట్టారు. ఉద్యోగులను తొలగించే ఈ క్రమంలో మస్క్ తీరుపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. ట్రంప్ యంత్రాంగాన్ని ఎలాన్ మస్క్ వెనకుండి నడిపిస్తున్నారనే ఆరోపణలు కూడా వచ్చాయి. ఈ నేపథ్యంలోనే శ్వేతసౌధం స్పందిస్తూ ట్రంప్ సలహాదారుడిగా మాత్రమే మస్క్ ఆ బాధ్యతలు చూస్తున్నారని వెల్లడించింది.

## మావోయిస్టు కీలక నేత కునియం హిడ్మా అరెస్ట్

### కూంబింగ్‌లో అదుపులోకి తీసుకున్న ఒడిశా పోలీసులు

**హైదరాబాద్, మే 29, ప్రభాతవార్త:** మావోయిస్టు కీలకనేత కునియం హిడ్మా అలియాస్ మోహన్‌ను ఒడిశా పోలీసులు అరెస్టు చేశారు. గురువారం ఆ రాష్ట్రంలోని బోయిపరిగుడ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన కూంబింగ్‌లో బలగాలకు తారపడడంతో అదుపులోకి తీసుకున్నట్లు కోరాపుట్ జిల్లా ఎస్పీ రోహిత్ వర్మ తెలిపారు. హిడ్మా నుంచి ఏకే47 రైఫిల్, 35 రౌండ్ల బుల్లెట్లు, 117 డిటోనేటర్లు, గన్‌పౌడర్, రేడియో, కత్తిని స్వాధీనం చేసుకున్నారు. మావోయిస్టులు తచ్చాడుతున్న స్పష్టమైన సమాచారంలో గాలింపు చర్యలు చేపడుతుండగా ఇటీవల జిల్లా వాలంటరీ ఫోర్స్‌తో ఆపరేషన్ నిర్వహించారు. అయితే అడవుల్లోకి వెళ్లగా ఒక్క సారిగా నక్సలైట్లు కాల్పులు జర పగా... అప్రమత్తమై ఎదురు దాడి చేయడంతో తప్పించుకుని పారి పోయారు. దీంతో ఒక హిడ్మా బలగాలకు చిక్కినట్లు వెల్లడించారు. ఛత్తీస్‌గఢ్ బీజాపూర్ కు చెందిన హిడ్మా గత పద్దెనిమిది ఏళ్లుగా మావోయిస్టు ఉద్యమంలో ఉంటూ ఏపీ, ఒడిశాలోని మల్కన్‌గిరి, కోరాపుట్, ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా, బిజాపూర్‌లో మావోయిస్టు కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొన్నట్లు వివరించారు. గత నాలుగేళ్ల పలు ఎన్‌కౌంటర్‌లతోపాటు అనేక హింసాత్మక ఘటనల్లో ఆయన హస్తం ఉందన్నారు. హిడ్మా ప్రస్తుతం పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ బెటాలియన్ 1కు కమాండర్‌గా ఉన్నారు.




## మీనాక్షి నటరాజన్ నేతృత్వంలో రాజకీయ వ్యవహారాల కమిటీ

### సభ్యులుగా సిఎంతోపాటు మంత్రులు, ఎంపిలు, ఐదు కమిటీలను ప్రకటించిన ఎఐసిసి

### తెలంగాణ కాంగ్రెస్ నేతలకు గుడ్‌న్యూస్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 29:** తెలంగాణ కాంగ్రెస్ నేతలకు ఏఐసీసీ శుభావార్త తెలిపింది. టీపీసీసీలో పలు కమిటీలను గురువారం ఏఐసీసీ నియమించింది. ఈ మేరకు సాయంత్రం కేసీ వేణుగోపాల్ ఓ ప్రకటన విడుదల చేశారు. రాజకీయ వ్యవహారాలు, సలహా, డీ లిమిటేషన్, సంవిధాన్ బచావో కార్యక్రమం, డిసిప్లీనరీ కమిటీలను ప్రకటించింది. తెలంగాణ కాంగ్రెస్‌కు ఐదు కమిటీలను నియమించింది. 22 మందితో రాజకీయ వ్యవహారాల కమిటీని, 15 మందితో సలహా కమిటీని ఏఐసీసీ ఏర్పాటు చేసింది. ఈ రెండు కమిటీలకు ఏఐసీసీ తెలంగాణ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ సారథ్యం వహించనున్నారు. రాజకీయ వ్యవహారాల కమిటీలో టిపిసిసి అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్, సిఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దామోదర రాజనర్సింహ, శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్క తదితరులు ఉన్నారు. సలహా కమిటీలో సిఎం రేవంత్‌రెడ్డి, టిపిసిసి అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్, విహెచ్, జానారెడ్డి, కేశవరావు, మధుయాష్కీ, చిన్నారెడ్డి, గీతారెడ్డి, జగ్గారెడ్డి, జీవన్‌రెడ్డి తదితరులు ఉన్నారు. మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డి నేతృత్వంలో ఏడుగురు సభ్యులతో డీ లిమిటేషన్ కమిటీని, పి.వినయ్ కుమార్ ఛైర్మన్‌గా 16 మందితో సంవిధాన్ బచావ్ కార్యక్రమ కమిటీ, ఎంపీ మల్లు రవి నేతృత్వంలో ఆరుగురితో డిసిప్లీనరీ కమిటీలను ఏఐసీసీ నియమించింది.

## దోస్త్-2025 మొదటి విడతలో 60,436 మందికి సీట్లు

### 74 కాలేజీల్లో జీరో అడ్మిషన్లు.. జూన్ 6 వరకు సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలి

### రూ.400తో నేటి నుంచి రెండో విడత దరఖాస్తుల స్వీకరణ

### ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డి

**హైదరాబాద్, మే 29, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో మొదటి సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించే డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ(దోస్త్)-2025 మొదటి విడతలో 60,436 మంది విద్యార్థులకు సీట్ల కేటాయింపు చేశారు. సీట్లు పొందిన విద్యార్థులు జూన్ 6 వరకు సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది. మొదటి విడతలో రాష్ట్రంలోని 74 ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో సీట్ల కేటాయింపు చేయలేదు. దోస్త్ మొదటి విడతలో 91 శాతానికి పైగా మంది ఇంగ్లీష్ మీడియంలో చేరగా.. తెలుగు మీడియంలో 1552 మంది మాత్రమే చేరారు. దోస్త్-2025లో రెండో విడతలో రూ. 400తో రిజిస్ట్రేషన్ చేసుకోడానికి నేటి(మే 30) నుంచి జూన్ 9 వరకు అవకాశం కల్పించారు. దోస్త్ మొదటి విడత సీట్ల కేటాయింపును గురువారం తెలంగాణ ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్, దోస్త్-2025 కన్వీనర్ ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డి, వైస్ ఛైర్మన్లు ప్రొఫెసర్ పురుషోత్తం, మహమూద్, ఉన్నత విద్యా మండలి కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేష్, కళాశాల విద్య జేడి ప్రొఫెసర్ డిఎస్ఆర్ రాజేందర్ సింగ్, ప్రొఫెసర్ పి బాలభాస్కర్, దోస్త్ అధికారులు వసుంధర, కిషోర్ కుమర్ తదితరులు పాల్గొన్నారు. దోస్త్ మొదటి విడత రిజిస్ట్రేషన్‌లో భాగంగా 89,572 మంది రిజిస్ట్రేషన్ చేసుకోగా వారిలో 65,191 మంది వెబ్ ఆప్షన్లను ఇచ్చారు. ఆప్షన్లు ఇచ్చిన వారిలో 60,436 మందికి సీట్ల కేటాయింపు చేపట్టారు. తక్కువ ఆప్షన్లు ఇచ్చిన కారణంగా 4755 మందికి మొదటి విడతలో సీట్ల కేటాయింపు చేయలేదు. రాష్ట్రంలోని 74 ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో ఒక్క సీటు కూడా కేటాయించలేదు. మొదటి ప్రాధాన్యత ఇచ్చిన వారిలో 42,014 మందికి.. ద్వితీయ ప్రాధాన్యత ఇచ్చిన వారిలో 18,422 మందికి మొదటి విడతలోనే సీట్ల కేటాయింపు చేసినట్టు బాలకిష్టారెడ్డి తెలిపారు. మొదటి విడత సీట్ల కేటాయింపులో కామర్స్ విద్యార్థులు 21,758 మందికి కేటాయించారు. తరువాత స్థానంలో లైఫ్ సైన్సెస్ 11,005 మందికి, ఫిజికల్ సైన్స్‌లో 15,249 మంది ఉన్నారు. రాష్ట్రంలో 805 కాలేజీల్లోన 3,71,096 సీట్లు ఉన్నాయి. ఈ ఏడాదిలో కోర్సుల కాంబినేషన్స్ 457 వరకు ఉన్నాయి. మొదటి విడతలో సీటు పొందిన వారు రూ. 500 ..రూ. 1000 ఫీజు చెల్లించి జూన్ 6 లోగా సీటు రిజర్వు చేసుకోవాల్సి ఉంటుంది. రెండో విడతలో రిజిస్ట్రేషన్లు నేటి(మే 30) నుంచి జూన్ 9 వరకు కొనసాగనున్నాయి. మొదటి విడతలో ఇంగ్లీష్ మీడియంలో 58,575 మందికి, తెలుగు మీడియంలో 1552 మందికి, ఉర్దూ మీడియంలో 309 మందికి సీట్ల కేటాయింపు చేశారు. బాలురు 22,395 మంది.. బాలికలు 38,041 మందికి సీట్ల కేటాయింపు చేశారు. రెండో విడత రిజిస్ట్రేషన్లను మే 30 నుంచి జూన్ 9 వరకు దరఖాస్తుతోపాటు, వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించారు. దరఖాస్తు చేసి వెబ్ ఆప్షన్లు ఇచ్చిన వారికి జూన్ 13న సీట్ల కేటాయింపు చేయనున్నట్టు ఉన్నత విద్యా మండలి ఛైర్మన్, దోస్త్-2025 కన్వీనర్ ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డి తెలిపారు.


తెలంగాణ ప్రభుత్వం
వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయము, భైంసా, జిల్లా :: నిర్మల్
టెండరు

సమస్త భైంసా మరియు చుట్టు ప్రక్కల గ్రామ ప్రజలకు తెలియచేయునది ఏమనగా వ్యవసాయ మార్కెట్ కమిటీ భైంసానకు సంబంధించిన ఖాళీగా ఉన్న కమర్షియల్ షాప్‌లకు రిజర్వేషన్ ప్రాతిపదికన అద్దెపై BC (02), మరియు ఇతరులకు (06) తేది: 05.06.2025, గురువారము రోజున ఉదయము 11.30గం.లకు వ్యవసాయ మార్కెట్ కమిటీ, భైంసా నందు బహిరంగ వేలము (Open Auction) నిర్వహించబడును. 1. దరఖాస్తు అమ్మకము : 30.05.2025 నుండి 03.06.2025 వరకు. 2. దరఖాస్తు సమర్పించుట : 04.06.2025 సాయంత్రం 05.00గం.ల వరకు. దరఖాస్తు ఫారము మరియు నియమ నిబంధనల కొరకు రూ.3000/- చెల్లించి సంబంధిత కార్యాలయముల పనివేళలలో, ఇతర సమాచారము కొరకు 7330733427, 7330733429లకు సంప్రదించగలరు.

సం/-. ఉన్నత శ్రేణి కార్యదర్శి, వ్యవసాయ మార్కెట్ కమిటీ, భైంసా.
DIPR.NO. 2762-PP/CL/ADVT/1/2025-26 తేదీ: 29.05.2025



కథక్ కేంద్ర, న్యూఢిల్లీ
నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కథక్ డ్యాన్స్
(సంగీత నాటక అకాడమీ యొక్క అంతర్భాగ యూనిట్)
(భారత ప్రభుత్వ, సాంస్కృతిక మంత్రిత్వ శాఖ అధీనంలోని స్వతంత్ర సంస్థ)
2, సాన్ మార్టిన్ మార్గ్, చాణక్యపురి, న్యూఢిల్లీ-110021.
Kathak Kendra

అడ్మిషన్ ప్రకటన - అకడమిక్ సెషన్ 2025-26

న్యూఢిల్లీ, కథక్ కేంద్రం ఆఫర్ చేస్తున్న క్రింద పేర్కొన్న కథక్ నృత్యం మరియు మ్యూజిక్ శిక్షణా కోర్సులలో ప్రవేశానికి నిర్దేశిత ఫారంలో దరఖాస్తులు కోరబడుతున్నవి:- కథక్ నృత్యం-అడ్వాన్స్ కోర్సులు: డిప్లమా (Hons.), పోస్ట్ డిప్లమా, రిఫ్రెషర్ కోర్స్ మరియు ప్రిపరేటరీ ఫేజ్. మ్యూజిక్-డిప్లమా స్పెషల్ కోర్సు (తబల/పఖ్వాజ్/సారంగి/గాత్రం) www.kathakkendra.in/admission వయా రూ.200/- యొక్క చెల్లింపుపై 8వ తేదీ నుంచి 25వ జూన్, 2025కు దరఖాస్తు ఫారములు భర్తీ చేయవచ్చును. తదుపరి వివరాలకు కథక్ కేంద్రం యొక్క వెబ్‌సైట్: www.kathakkendra.in/admission దయచేసి వీక్షించండి. లేదా 011-26874252/53/54కు పిలుపు ఇవ్వండి.

CBC 09141/12/0003/2526


మల్టీ ట్యాలెంటెడ్ అర్జున్ సర్జా దర్శకత్వం వహిస్తున్న లేటెస్ట్ ప్రాజెక్ట్ సీతా పయనం. శ్రీ రామ్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో ఐశ్వర్య అర్జున్ ప్రధాన పాత్రలో నటించగా, నిరంజన్, సత్యరాజ్, ప్రకాష్ రాజ్, కోవై సరళ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. అర్జున్, ధ్రువ సర్జా పవర్ ఫుల్ పవర్ ఫుల్ పాత్రలు పోషించారు. ఇప్పటికే విడుదలైన పోస్టర్స్ మంచి బజ్ క్రియేట్ చేశాయి. మేకర్స్ ఈ రోజు టీజర్‌ని లాంచ్ చేశారు. సెన్సేషనల్ డైరెక్టర్ సుకుమార్, రియల్ స్టార్ ఉపేంద్ర టీజర్ లాంచ్ ఈవెంట్‌కి ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. టీజర్ లాంచ్ ఈవెంట్ లో సెన్సేషనల్ డైరెక్టర్ సుకుమార్ మాట్లాడుతూ, అందరికి నమస్కారం. కొంచెం

## 'షష్టిపూర్తి' కథను నమ్మాను..ఇళయరాజా



టెన్షన్‌గాఉంది. ఇక్కడ ఇద్దరు లెజెండ్స్ ఉన్నారు. ఇద్దరు యాక్టర్స్ మాత్రమె కాదు డైరెక్టర్స్ కూడా. అసిస్టెంట్ డైరెక్టర్‌గా ఉన్నప్పుడు అర్జున్‌ని చూశాను. ఆయన చూస్తే ఎవరైనా ఎడ్మైర్ అయి పోతారు. అంత కూల్‌గా కంపోజ్‌గా ఉంటారు. ఇప్పటికీ అలానే ఉన్నారు. ఆయనతో పాటు ఈ స్టేజ్ పంచుకోవడం చాలా ఆనందంగాఉంది. కూతురు కోసం సినిమా చేస్తున్నప్పుడు ఆ ఎమోషన్ నాకు తెలుసు. ఈ జర్నీనే ఒక సినిమాగా తీయవచ్చు. ఆయన కోసం ఈ సినిమా చాలా పెద్ద హిట్ కావాలని కోరుకుంటున్నాను. ఓం, ఏ. ఉపేంద్ర... ఇలాంటి కల్ట్ సినిమాలు తీసిన తర్వాత ఏడైరెక్టర్ అయినా రిటైర్ అయిపోవచ్చు. నేను ఆ మూడు సినిమాలు తీసి ఉంటే రిటర్న్ అయిపోయే వాడిని. అంత కల్ట్ మూవీస్ మాకు ఇచ్చిన ఉపేంద్రకి థాంక్యూ. ఈరోజు నా స్క్రీన్ ప్లే ఇలా ఉందంటే కారణం ఆ మూడు సినిమాలే. ఎప్పటికప్పుడు ఆడియన్స్ సర్ప్రైజ్ చేయడం ఉపేంద్ర గారికి అలవాటు. ఆయన చాలా గ్రేట్ ఇన్స్పిరేషన్. ఇందులో ఒక పాట విన్నాను. చాలా నచ్చింది. ఆ పాట వినగానే అది చంద్రబోస్ రాసిన పాటనే నాకు తెలిసి పోయింది. అనూప్ మ్యూజిక్ డైరెక్టర్ కాకముందే కీ బోర్డ్ ప్లేయర్‌గా పాపులర్. ఇందులో మంచి మ్యూజిక్ చేశారు. సాంగ్లో మూమెంట్స్ చాలా బాగున్నాయి. ఆ మూమెంట్స్ ఎవరు చేశారంటే సృష్టి అని చెప్పారు. సూసేకి సాంగ్‌లో 80 మూమెంట్స్ తనే కంపోజ్ చేసింది. నిరంజన్ ఐశ్వర్య టీజర్‌లో చాలా బ్యూటిఫుల్‌గా కనిపించారు.

# ఆగస్టు 27న 'మాస్ జాతర'



వినాయక చవితి కానుకగా ఆగస్టు 27న విడుదల కానున్న మాస్ మహారాజా రవితేజ మాస్ జాతార చిత్రం మాస్ మహారాజా రవితేజ కథానాయకుడిగా నటిస్తున్న ప్రతిష్టాత్మక 75వ చిత్రం మాస్ జాతర. భాను భోగవరపు దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్ ప్రేక్షకులను మెప్పించి సినిమాపై భారీ అంచనాలు ఏర్పడేలా చేసింది. మాస్ జాతర కోసం అందరూ ఎంతగానో ఎదురుచూస్తున్నారు. తాజాగా నిర్మాతలు చిత్ర విడుదల తేదీని ప్రకటించారు. మాస్ జతర చిత్రం వినాయక చవితి కానుకగా ఆగస్టు 27న విడుదల కానుంది. రవితేజ నుంచి అభిమానులు, ప్రేక్షకులు కోరుకునే విధంగా మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా మాస్‌జాతర రూపొందుతోంది. వింటేజ్ వైబ్స్, కమర్షియల్ హంగులతో థియేటర్లలో మాస్ పండుగను తీసుకురానుంది. ప్రచార చిత్రాలతోనే ఈ చిత్రం ఏ స్థాయి వినోదాన్ని అందించబోతుందో అర్థమైంది. ఇటీవల మొదటి గీతం తు మేరా లవర్ విడుదలై అందరినీ ఉర్రూతలూగిస్తోంది. చూపుల్తో గుచ్చి గుచ్చి చంపకే పాటకు ట్రిబ్యూట్‌గా మలిచిన తు మేరా లవర్ గీతం అభిమానులకు విందు భోజనంలా ఉంది. ఈ చిత్రంలో శ్రీలీల కథానాయికగా నటిస్తున్నారు. ధమాకా జోడి రవితేజ శ్రీలీల తెరపై కనిపిస్తే ఆ సందడే వేరు. ఈ జోడి మరోసారి బాక్సాఫీస్ వద్ద మెరుపులు మెరిపించడానికి సిద్ధమవుతోంది. సంగీత సంచలనం భీమ్స్ సిసిరోలియో మాస్ జాతర చిత్రానికి స్వరకర్త. ధమాకా చిత్ర విజయంలో ఆయన సంగీతం కీలక పాత్ర పోషించింది. ఇప్పుడు మాస్ జాతర తో మరోసారి మాస్ ప్రేక్షకులను మెప్పించనున్నారు. దర్శకుడు భాను బోగవరపు.. రవితేజ అభిమానులతో పాటు, మాస్ ప్రేక్షకులు మెచ్చే విధంగా మాస్ జాతరను మలుస్తున్నారు. ప్రముఖ ఛాయగ్రాహకుడు విధు అయ్యన్న ఆకట్టుకునే విజువల్స్‌తో పక్కా కమర్షియల్ వైబ్ తీసు కొస్తున్నారు. జాతీయ అవార్డు గ్రహీత నవీన్ నూలి ఎడిటర్‌గా వ్యవహరిస్తున్నారు. నవీన్ నూలి తన అనుభవంతో అసలు సిసలైన పండుగ చిత్రంగా మలుస్తారని ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్, శ్రీకర స్టూడియోస్ నిర్మాణ సంస్థలు వరుస ఘన విజయాలతో దూసుకుపోతున్నాయి. ఈ వినాయక చవితికి మాస్ జాతర చిత్రంతో థియేటర్లలో మాస్ పండుగను తీసుకొచ్చి, అభిమానుల దాహాన్ని తీర్చడానికి సిద్ధమవుతున్నారు. సాంకేతిక బృందం: చిత్రం: మాస్ జాతర తారాగణం: రవితేజ, శ్రీలీల, దర్శకత్వం: భాను బోగవరపు, నిర్మాతలు: సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంగీతం: భీమ్స్ సిసిరోలియో కూర్పు: నవీన్‌నూలి.



హోంబలే ఫిల్మ్స్ భారతీయ సినీ పరిశ్రమలో బిగ్గెస్ట్ ప్రొడక్షన్ హౌస్‌లలో ఒకటిగా ఎదిగింది. ఈ సంస్థ ఇప్పటికే చాలా సూపర్ హిట్ చిత్రాలతో న్యూ హైట్స్‌ని క్రియేట్ చేసింది. అలాంటి హోంబలే ఫిల్మ్స్ ఇప్పుడు సూపర్ స్టార్ హృతిక్ రోషన్‌తో కలిసి పని చేయబోతోందని అఫీషియల్‌గా అనౌన్స్ చేసింది. ఇది హృతిక్ రోషన్ అభిమానులకూ, సినిమా ప్రేమికులకూ నిజంగా ఓ బిగ్ న్యూస్! హోంబలే ఫిల్మ్స్ వ్యవస్థాపకుడు విజయ్ కిరగందూర్ మాట్లాడుతూ, ఈ కాంబినేషన్‌పై నాకు చాలా

## బిగ్గెస్ట్ ప్రాజెక్ట్‌ల్లో ఒకటిగా 'హోంబలే ఫిల్మ్స్'

ఆనందంగా ఉంది. హోంబలే ఫిల్మ్స్‌లో మేము స్ఫూర్తిదాయకమైన కథలను చెప్పాలన్న ఉద్దేశంతో ముందుకు వెళ్తున్నాం. హృతిక్ రోషన్‌తో ఓ గొప్ప సినిమా ఎక్స్‌పీరియన్స్‌ని అందించాలన్న లక్ష్యాన్ని సాకారం చేస్తాం. ఇది ఎప్పటికీ గుర్తుండిపోయేలా వుంటుంది అని చెప్పారు. హృతిక్ రోషన్ మాట్లాడుతూ, హోంబలే ఫిల్మ్స్ అనేక వైవిధ్యమైన కథలతో ముందుకొచ్చిన సంస్థ. వారితో కలిసి పని చేయబోతున్నందుకు నాకు ఎంతో ఉత్సాహంగా ఉంది. మేము పెద్దగా కలలు కంటున్నాం. ఆ కలల్ని నిజం చేసేందుకు పూర్తిగా అంకితభావం ఉన్నాం అన్నారు. హోంబలే ఫిల్మ్స్ కేజీఎఫ్ చాప్టర్1 అండ్2, సలార్: పార్ట్1- సీస్‌ఫైర్, కాంతార వంటి పాన్‌ఇండియా బ్లాక్‌బస్టర్ చిత్రాలతో ప్రేక్షకులను మెప్పిస్తూ ఇండియన్ టాప్ ప్రొడక్షన్ హౌస్‌లో ఒకటిగా నిలిచింది. బాక్స్ ఆఫీస్ విజయాల్లో కొత్త ప్రమాణాలు నెలకొల్పింది. హృతిక్ రోషన్ దేశ వ్యాప్తంగా మ్యాసీస్‌ఫ్యాన్స్ వున్న హీరోల్లో ఒకరు.



నభా నటేష్
నయా లుక్

హనుమాన్ సినిమాతో దేశవ్యాప్తంగా అలరించిన సూపర్ హీరో తేజ సజ్జా, ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మాణంలో, కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహించిన ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ మిరాయ్‌తో వస్తున్నారు. మిరాయ్ టీజర్ ఈరోజు రిలీజ్ చేశారు. ఈ ఎపిక్ ఫాంటసీ విజువల్ వండర్ టీజర్ దేశవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులను ఆశ్చర్యపరిచింది. జరగబోయేది మారణ హోమం. శిథిలం కాబోతోంది అశోకుడి ఆశయం.. కలియుగంలో పుట్టిన ఏ శక్తీ దీన్ని ఆపలేదు అనే సాధువు వాయిస్ తో మొదలౌతుంది. ది బ్లాక్ స్వోర్డ్ (మనోజ్ మంచు)గా ఎంట్రీ ఇస్తాడు. తిరుగులేని శక్తికలిగి వినాశన మార్గాన్ని మొదలుపెడతాడు. కానీ ఈసారి, జోక్యం చేసుకునేది దేవతలు కాదు, వారి ఆయుధం మిరాయ్. 9 బుక్స్.. 100 క్వశ్చన్స్.. 1 స్టిక్.. బిగ్ అడ్వెంచర్ అంటూ సూపర్ యోధగా తేజ సజ్జా ఎంట్రీ అదిరిపోయింది. అతను తన విధి గురించి నిజాన్ని తెలుసుకుంటాడు, తనలో దాగి ఉన్న సామర్థ్యాన్ని అన్‌లాక్ చేస్తాడు. ఈ చిత్రం ఇప్పటివరకు భారతీయ తెరలపై రాని ఒక ప్రత్యేకమైన, చాలా తాజా కథాంశాన్ని ప్రజెంట్ చేస్తోంది. యంగెస్ట్ పాన్‌ఇండియా స్టార్‌గా ప్రశంసలు అందుకున్న తేజ సజ్జా అండర్‌డాగ్‌టర్న్‌సూపర్ యోధగా అద్భుతమైన పెర్ఫార్మెన్స్ ఇచ్చారు. మాగ్నెటిక్ స్క్రీన్ ప్రజెన్స్ హై యాక్షన్ సీక్వెన్స్‌లతో అదరగొట్టాడు. మనోజ్ మంచు డార్క్ పవర్స్ కలిగిన యాంటీహీరోగా అద్భుతంగా నటించాడు. తన ఇంటెన్స్ యాక్టింగ్ టెర్రిఫిక్‌గా వుంది. రితికా

# 'మిరాయ్' టీజర్ రిలీజ్



నాయక్, శ్రియ శరణ్, జయరా, జగపతి బాబు పోషించిన కీలక పాత్రలలో ఆకట్టుకున్నారు. దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని మిరాయ్ తో ఒక అద్భుతమైన కథను విజువల్ వండర్‌గా అందించాడు. రాముడు నడుస్తున్నప్పుడు వానరాలు భక్తితో నమస్కరించే టీజర్ లాస్ట్ మూమెంట్ గూస్ బంప్స్ తెప్పించింది. కార్తీక్ కెమెరా వర్క్ ప్రతి ఫ్రేమ్‌ను అద్భుతంగా ప్రజెంట్ చేసింది, గౌర హరి అడ్రినలిన్‌చార్జ్ స్కోర్‌ని అందించి మరో స్థాయికి తీసుకెళ్తుంది. దర్శకుడు స్క్రీన్‌ప్లేను కూడా రాశారు, మణిబాబు కరణం డైలాగ్స్ రాశారు. శ్రీ నాగేంద్ర తంగాల ఈచిత్రానికి ఆర్ట్ డైరెక్టర్, సుజిత్ కుమార్ కొల్లి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్. కార్తికేయ 2, జాట్ తో విజయాల్ని అందుకున్న పీపుల్ మీడియా ఫ్యాక్టరీ మద్దతుతో మిరాయ్ పాన్‌ఇండియాలో మరో మ్యాసీవ్ మూవీ కాబోతోంది. నిర్మాణ విలువలు వరల్డ్ క్లాస్‌లో వున్నాయి. సినిమాటిక్ కాన్వాస్ చాలా గ్రాండియర్‌గా వున్నాయి. ఇప్పటికే టీజర్‌తో భారీ హైప్ క్రియేట్ చేసిన మిరాయ్, సెప్టెంబర్ 5న థియేటర్లలో తుఫానులా సందడి చేయబోతోంది. ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా 8భాషలలో 2డి, 3డి ఫార్మాట్‌లలో విడుదల కానుంది.

తారాగణం: సూపర్ హీరో తేజ సజ్జ, మనోజ్ మంచు, రితికానాయక్, శ్రియశరణ్, జయరామ్, జగపతిబాబు, సాంకేతిక సిబ్బంది: దర్శకుడు: కార్తీక్ ఘట్టమనేని, నిర్మాతలు: టిజి విశ్వప్రసాద్, కృతిప్రసాద్, బ్యానర్: పీపుల్ మీడియా ఫ్యాక్టరీ.

వినూత్న కథలతో సక్సెస్ ఫుల్ డైరెక్టర్‌గా పేరు సంపాదించుకున్న గుణ శేఖర్ ప్రస్తుతం ఉన్న ట్రెండ్‌ను తగ్గట్టుగా యుఫోరియా అంటూ యూత్ ఫుల్ ఎంటర్టైనర్‌తో రాబోతోన్నారు. ఈ చిత్రం

# యూత్ ఫుల్ ఎంటర్‌టైనర్ 'యుఫోరియా'



లో సమకాలీన అంశాలను చూపించబోతోన్నారు. లేట్ నైట్ కల్చర్, డ్రగ్స్, యువత అనే కాన్సెప్ట్ తో ఈ మూవీని గుణ శేఖర్ తెరకెక్కిస్తున్నారు. ఇప్పటి వరకు విడుదల చేసిన గ్లింప్స్, ఫ్లై హై అనే సాంగ్ సినిమా మీద అంచనాలు పెంచేసింది. ఇక తాజాగా ఈ చిత్రం నుంచి ఓ అప్డేట్ ఇచ్చారు. ప్రముఖ దర్శకుడు, నటుడు గౌతమ్‌వాసుదేవ్ మీనన్‌యుఫోరియా చిత్రంలో జయదేవ్ నాయర్ పాత్రను పోషించారు. ఈ క్యారెక్టర్‌కు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్‌గా గౌతమ్ మీనన్ ఇంట్రెస్టింగ్ లుక్‌తో కనిపిస్తున్నారు. అతను ఈ చిత్రంలో కీలకమైన, ప్రభావవంతమైన పాత్రను పోషిస్తున్నాడని ఈ ఫస్ట్ లుక్ పోస్టర్ చూస్తేనే అర్థంఅవుతోంది. విఘ్నేష్ గవిరెడ్డి ఈసినిమాతో టాలీవుడ్‌కి పరిచయం కానుండగా, ప్రముఖ నటి భూమిక చావ్లా కీలకపాత్రలో నటిస్తుంది. ఈచిత్రంలో సారా అర్జున్, నాజర్, రోహిత్, విఘ్నేష్ గవిరెడ్డి, లిఖిత యలమంచిలి, అడ్డాల పృధ్వీరాజ్, కల్పలత, సాయి శ్రీనికారెడ్డి, అశ్రిత వేముగంటి, మాథ్యూవర్గీస్, ఆదర్శ్ బాలకృష్ణ, రవి ప్రకాష్, నవీనా రెడ్డి, లికిత్ నాయుడు, తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. గుణ హ్యాండ్‌మేడ్ ఫిల్మ్స్ పతాకంపై నీలిమ గుణ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రాగిణి గుణ సమర్పిస్తున్న ఈ చిత్రానికి ప్రవీణ్ కె పోతన్ సినిమాటోగ్రఫర్‌గా, ప్రవీణ్ పూడి ఎడిటర్‌గా పని చేస్తున్నారు.

మెగా సుప్రీం హీరో సాయి దుర్గ తేజ్ మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా ప్రాజెక్ట్ సంబరాల యేటిగట్టుతో తన కెరీర్‌ను న్యూ హైట్స్‌కి తీసుకెళ్లడానికి సిద్ధంగా ఉన్నారు. ఈ గ్రిట్టీ, ఎమోషనల్ యాక్షన్ డ్రామా ఎలక్ట్రిఫైయింగ్ గ్లింప్స్‌తో ఇప్పటికే భారీ బజ్‌ను క్రియేట్ చేసింది. నూతన దర్శకుడు రోహిత్ కెపి దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని, బ్లాక్‌బస్టర్ హనుమాన్ భారీ విజయం తర్వాత ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై కె. నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి నిర్మిస్తున్నారు. ఈ చిత్రం 120 షూటింగ్ రోజులను విజయవంతంగా పూర్తి చేసుకుంది, దాదాపు 75 షూట్ పూర్తయింది. ఈ సక్సెస్ ఫుల్ టీం ప్రతిష్టాత్మకంగా ప్రాజెక్ట్‌ని రూపొందిస్తోంది. ప్రస్తుతం, టీం మూడు భారీ సెట్‌లను నిర్మిస్తున్నారు, ఇవి నెక్స్ట్ షూటింగ్ షెడ్యూల్‌కు కీలకమైన బ్యాక్ డ్రాప్స్‌గా వుంటాయి. ఈ సెట్స్‌లో కొన్ని ముఖ్యమైన యాక్షన్

# 'సంబరాల యేటిగట్టు' 75% షూటింగ్ పూర్తి



సన్నివేశాలను చిత్రీకరించనున్నారు, ఇవి సినిమాలో విజువల్స్ పరంగా అద్భుతంగా, కథనం పరంగా మోస్ట్ ఎక్సయిటింగ్‌గా వుండబోతున్నాయి. ఈ చిత్రంలో అతని పాత్ర ఇప్పటివరకు అతని కెరీర్‌లో మోస్ట్ పవర్ ఫుల్, ఎమోషన్స్ పరంగా అద్భుతంగా వుండబోతోంది. ఇందులోక్యారెక్టర్ కోసం కంప్లీట్ గా మేకోవర్ అయ్యారు. నెక్స్ట్ షెడ్యూల్ త్వరలో ప్రారంభం కానుండటంతో ఈ పవర్ ఫుల్ గ్రిప్పింగ్ కథ కోసం అభిమానులు, సినీ ప్రేమికులు ఎంతో ఉత్సాహంగా ఎదురు చూస్తు న్నారు. ప్రతిష్టాత్మక తారాగణం ఈ చిత్రానికి పని చేస్తుండగా, రాబోయే రోజుల్లో అఫీషియల్‌గా నటీనటులని అనౌన్స్ చేయడానికి నిర్మాతలు సిద్ధమవుతున్నారు. ఈ అనౌన్స్ మెంట్ సినిమాపై ఉన్న ఆసక్తిని మరింతగా పెంచనున్నాయి. భారీ బడ్జెట్‌తో నిర్మించబడుతున్న ఈ సినిమా, సాయి దుర్గ తేజ్ కెరీర్‌లో, ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌లో మైల్ స్టోన్‌గా నిలవనుంది. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌లో టాప్ టెక్నికల్ టీం పని చేస్తోంది. సినిమాటోగ్రఫీకి వెట్రి పళనిసామి అందిస్తుండగా సంగీతం బి. అజనీష్ లోక్‌నాథ్ సమకూరుస్తున్నారు, నవీన్ విజయ కృష్ణ ఎడిటర్, ప్రొడక్షన్ డిజైన్ గాంధీ నడికుడికర్. ఈ చిత్రం 2025 సెప్టెంబర్ 25న పాన్ ఇండియా విడుదలకు సిద్ధమవుతోంది. తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషలలో ప్రేక్షకుల ముందుకు రానుంది. తారాగణం: సాయి దుర్గ తేజ్, ఐశ్వర్య లక్ష్మి

సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: రోహిత్ కె.పి, నిర్మాతలు: కె నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి, బ్యానర్: ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ దీవోపి: వెట్రి పళనిసామి సంగీతం: బి అజనీష్ లోక్‌నాథ్ ఎడిటర్: నవీన్ విజయ కృష్ణ ప్రొడక్షన్

# 'ఖలేజా' ప్రీసేల్ సక్సెస్ మీట్

సూపర్ స్టార్ కృష్ణ జన్మదినోత్సవం సందర్భంగా మే 30న ఖలేజా చిత్రం ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ రీరిలీజ్‌కు రంగం సిద్ధం అయింది. సూపర్ స్టార్ మహేష్ బాబు, త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్‌లో తెరకెక్కిన ఖలేజా రీ రిలీజ్ సందర్భంగా ప్రీ సేల్ వేడుక ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఖలేజా నిర్మాతలు శింగనమల రమేష్, సి.కళ్యాణ్, కృష్ణ సోదరులు ప్రముఖ నిర్మాత ఆదిశేషగిరి రావు, కమెడియన్ అలీ, సునీల్ నారాయణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆదిశేషగిరి రావు మాట్లాడుతూ, నిర్మాతలిద్దరితో చాలా మంచి అనుబంధం ఉందన్నారు. పోకిరి సినిమాతో రీ రిలీజ్ మొదలైందన్నారు. ఈ సినిమాను సుబ్బారావు రిలీజ్ చేయడం సంతోషంగా ఉందన్నారు. రీరిలీజ్ వలన నిర్మాతలు సంతోషంగా ఉంటున్నారు, ఖలేజాకు మంచి ఆదరణ లభిస్తుందని పేర్కొన్నారు. నిర్మాత సీ కళ్యాణ్ మాట్లాడుతూ, ఖలేజా సినిమా రీ రిలీజ్ అవుతున్న సందర్భంగా కనకరత్న మూవీస్ తరఫున శుభాకాంక్షలు తెలిపారు. సినిమా చాలా కష్టపడి తీసినట్లు చెప్పారు. సినిమాలో ప్రతీ సీన్ చాలా అద్భుతంగా ఉంటుందన్నారు. సినిమాలో త్రివిక్రమ్, మహేష్‌బాబు, నమ్రత అందరూ ఒక టీంలా పనిచేశారు అన్నారు. ఇప్పటికి 1500 సార్లు బుల్లి తెరమీద ప్రదర్శించి రికార్డ్ సృష్టించిన సినిమా ఖలేజా అని సీ కళ్యాణ్ చెప్పారు. ఇప్పటికి యూత్ ఈ సినిమాను చూడడానికి ఇష్టపడుతున్నారు. సినిమాలో ఉన్న సీతారాం పాత్ర మహేష్ బాబుకు చాలా దగ్గర ఉంటుందన్నారు. సినిమాను కచ్చితంగా ఎంజాయ్ చేస్తారు అన్నారు. మే 30 వ తేదీన థియేటర్‌లు బద్దలు అవుతాయి అన్నారు. రీ రిలీజ్ సినిమాల్లో ఈ సినిమా సరికొత్త రికార్డ్ క్రియేట్ చేస్తుంది అన్నారు. అలాగే నిర్మాత శింగనమల రమేష్ మాట్లాడుతూ, సినిమా అందరిని అలరిస్తుంది అని చెప్పారు. అలీ మాట్లాడుతూ, సినిమాను తీయడానికి నిర్మాతలు చాలా కష్టపడ్డారు అన్నారు. ఖలేజా సినిమా టీవీలలో రికార్డ్ క్రియేట్ చేసింది అన్నారు. ఏ దేశం వెళ్లిన ఖలేజా గురించి మాట్లాడుతారు అని అన్నారు. సినిమాను త్రివిక్రమ్, మహేష్ బాబు ప్రాణం



పెట్టి చేశారు అన్నారు. ఈ సినిమాను రీరిలీజ్ అనడంకన్నా డైరెక్ట్ రిలీజ్ అంటే బెటర్ అని అన్నారు. సినిమాకు ఇప్పటికి కల్ట్ ఫాన్స్ ఉన్నారు అని, మే 30 థియేటర్‌లో చూద్దాం అని అన్నారు. ఏసియన్ సునీల్ నారాయణ మాట్లాడుతూ, ఈ సినిమా ఫ్రెష్ రిలీజ్ లా ఉందన్నారు.

మల్టీ ట్యాలెంటెడ్ అర్జున్ సర్జా దర్శకత్వం వహిస్తున్న లేటెస్ట్ ప్రాజెక్ట్ సీతా పయనం. శ్రీ రామ్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో ఐశ్వర్య అర్జున్ ప్రధాన పాత్రలో నటించగా, నిరంజన్, సత్యరాజ్, ప్రకాష్ రాజ్, కోవై సరళ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. అర్జున్, ధ్రువ సర్జా పవర్ ఫుల్ పవర్ ఫుల్ పాత్రలు పోషించారు. ఇప్పటికే విడుదలైన పోస్టర్స్ మంచి బజ్ క్రియేట్ చేశాయి. మేకర్స్ ఈ రోజు టీజర్‌ని లాంచ్ చేశారు. సెన్సేషనల్ డైరెక్టర్ సుకుమార్, రియల్ స్టార్ ఉపేంద్ర టీజర్ లాంచ్ ఈవెంట్‌కి ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. టీజర్ లాంచ్ ఈవెంట్‌లో సెన్సేషనల్ డైరెక్టర్ సుకుమార్ మాట్లాడుతూ, అందరికి నమస్కారం. కొంచెం టెన్షన్‌గా ఉంది. ఇక్కడ ఇద్దరు లెజెండ్స్ ఉన్నారు. ఇద్దరు యాక్టర్స్ మాత్రమె కాదు డైరెక్టర్స్ కూడా. అసిస్టెంట్ డైరెక్టర్‌గా ఉన్నప్పుడు అర్జున్ గారిని చూశా.ను ఆయన చూస్తే ఎవరైనా ఎడ్మైర్ అయిపోతారు. అంత కూల్‌గా కంపోజ్‌గా ఉంటారు. ఇప్పటికీ అలానే ఉన్నారు. ఆయనతో పాటు ఈ స్టేజ్ పంచుకోవడం చాలా ఆనందంగా ఉంది. కూతురు కోసం సినిమా చేస్తున్నప్పుడు ఆ ఎమోషన్ నాకు తెలుసు. ఈ జర్నీనే ఒక సినిమాగా తీయవచ్చు. ఆయన కోసం ఈ సినిమా చాలా పెద్ద హిట్ కావాలని కోరుకుంటున్నాను. ఓం, ఏ. ఉపేంద్ర... ఇలాంటి కల్ట్ సినిమాలు తీసిన తర్వాత ఏ డైరెక్టర్ అయినా రిటైర్ అయిపోవచ్చు. నేను ఆ మూడు సినిమాలు తీసి ఉంటే రిటర్న్ అయిపోయే వాడిని. అంత కల్ట్ మూవీస్ మాకు ఇచ్చిన ఉపేంద్ర గారికి థాంక్యూ. ఈరోజు నా స్క్రీన్ ప్లే ఇలా ఉందంటే కారణం ఆ

# 'సీతా పయనం' టీజర్ లాంచ్

మూడు సినిమాలే. ఎప్పటికప్పుడు ఆడియన్స్ సర్ప్రైజ్ చేయడం ఉపేంద్రకి అలవాటు. ఆయన చాలా గ్రేట్ ఇన్స్పిరేషన్. ఇందులో ఒక పాట విన్నాను. చాలా నచ్చింది. ఆ పాట వినగానే అది చంద్రబోస్ గారు రాసిన పాటనే నాకు తెలిసిపోయింది. అనూప్ మ్యూజిక్ డైరెక్టర్ కాకముందే కీ బోర్డ్ ప్లేయర్‌గా పాపులర్. ఇందులో మంచి మ్యూజిక్ చేశారు. సాంగ్లో మూమెంట్స్ చాలా బాగున్నాయి. ఆ మూమెంట్స్ ఎవరు చేశారంటే సృష్టి అని చెప్పారు. సూసేకి సాంగ్‌లో 80 మూమెంట్స్ తనే కంపోజ్ చేసింది. నిరంజన్ ఐశ్వర్య టీజర్‌లో చాలా బ్యూటిఫుల్‌గా కనిపించారు. సాంగ్స్ ఫైట్స్ చాలా బాగున్నాయి. సీత పయనం చాలా పెద్ద హిట్ కావాలని కోరుకుంటున్నాను అన్నారు. రియల్ స్టార్ ఉపేంద్ర మాట్లాడుతూ, అందరికి నమస్కారం. యాక్షన్ కింగ్ అంటే అర్జున్. ఇండియాలో అర్జున్ ఒక బ్రూస్ లీ లాగా. కన్నడలో మామూలు క్రేజ్ కాదు. వెంటనే తమిళ్ లో సినిమాలు చేశారు. ఆయన అప్పుడే పాన్ ఇండియన్ స్టార్. నేను



కాలేజీ చదివిన రోజు ల్లోనే నాకు డైలాగ్ రైటర్‌గా అవకాశం ఇచ్చిన హీరో అర్జున్. ఆయనతో స్టేజ్ షేర్ చేసుకోవడం చాలా గర్వంగా ఉంది. అప్పుడు నాకు అవకాశం ఇచ్చారు. ఇప్పుడు మా అన్నయ్య కొడుకుకి అవకాశం ఇచ్చారు. టీజర్ చాలా బ్యూటిఫుల్‌గా ఉంది. సుకుమార్‌కి నేనే కాదు చాలామంది డైరెక్టర్ ఆయన ఫ్యాన్స్. ఒక డిఫరెంట్ సబ్జెక్ట్ నీ కమర్షియల్‌గా ఎలా చూపించాలి అని పంచ్ కొట్టిన డైరెక్టర్ సుకుమార్ గారు. ఆయన ఈ వేడుకకు రావడం చాలా ఆనందంగా ఉంది. అర్జున్ ఈ కథ చెప్పినప్పుడే ఈ సినిమా నేను చూసేసాను. టీజర్ చాలా బ్యూటిఫుల్‌గా ఉంది. చివర్లో అర్జున్ ధ్రువ రావడం గొప్ప థ్రిల్ ఇచ్చింది, తప్పకుండా ఈ సినిమా పెద్ద హిట్ అవుతుంది అని కోరుకుంటున్నాను. డైరెక్టర్ అర్జున్ సర్జా మాట్లాడుతూ, ఈ టీజర్ లాంచ్ ఈవెంట్‌కి వచ్చిన సుకుమార్‌కి మై ఫ్రెండ్ ఉపేంద్రకి మా టీమ్ అందరికీ మీడియాకి అభిమానులకి అందరికీ నా హృదయపూర్వక నమస్కారాలు.

# దేశం కోసం పసి బిడ్డను వదిలి..

మాతృదేశం కోసం తమ బిడ్డల్ని ఆర్మీకి పంపించే త్యాగ మూర్తులు కొందరైతే... పొత్తిళ్లలోని పసి బిడ్డను వదిలి దేశ సరిహద్దుల్లో విధులు నిర్వర్తించే అమ్మలు మరికొందరు. ఈ రెండో కోవకే చెందుతారు మేజర్ కెమెరా మీనాక్షి .




'ఆర్మీ అంటే ఉద్యోగం కాదు. దేశానికి సేవ చేసే అదృష్టం. ఇది అందరికీ రాదు' అని భావిస్తున్నారు. మీనాక్షి పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ మండలం సిగ్గిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కామెర మల్లయ్య దంపతులకు నలుగురు కుమార్తెలు. ఒక కుమారుడు. మీనాక్షి మూడో సంతానం. తండ్రి సింగరేణి కార్మికుడు. ఆయన నుంచే క్రమశిక్షణ అలవరచుకున్నారు.

2012లో హైదరాబాద్ యశోద ఆసుపత్రిలో బీఎస్సీ నర్సింగ్ పూర్తి చేశారు. 'స్టాఫ్ సెలక్షన్ కమీషన్' ద్వారా మిలిటరీ నర్సింగ్ సర్వీస్(ఎమ్ఎన్ఎస్)లో 2018లో మూడో ప్రయత్నంలో ఉద్యోగం సాధించారు. ఇప్పటికే జైపూర్ మండలం, కుందారం గ్రామానికి చెందిన ఆకుదారి నాగరాజుతో పెళ్లయ్యిందామెకు. ఉత్తరాఖండ్ లోని దేహ్రాదూన్ శిక్షణ పొంది అక్కడే లెఫ్టినెంట్‌గా విధుల్లో చేరారు. ఆ తరవాత కెప్టెన్‌గా పదోన్నతి పొంది, రాజస్థాన్ జోథ్‌పూర్‌లో బాధ్యతలు చేపట్టారు. ఈ కోరికనే తన రెండో బిడ్డకు జన్మనిచ్చింది మీనాక్షి అమ్మగానా.. ఆర్మీలోనా.. అని నిర్ణయించుకోవాల్సి వచ్చినప్పుడు దేశసేవకే మొగ్గు చూపారు. ఆ సమయంలో కొడుకు, పాలు తాగే 15నెలల వయసున్న కూతురు జెనీషాను భర్త, అత్తమామలకు అప్పగించి జమ్మూ కాశ్మీర్‌లో విధుల్లో చేరారు. పిల్లలకు దూరంగా ఉండటం కష్టమే. కానీ, తనపై ఉన్న బాధ్యత అధిగమించేలా చేసింది. కుటుంబ సభ్యుల సహకారంతో ముందుకెళ్లారు. ఈ ఫిబ్రవరి ఏడాదిలో మేజర్‌గా పదోన్నతి పొందారు. ప్రస్తుతం జమ్మూ కశ్మీర్‌లోని ఎల్‌వోసీకి సమీపంలో వైద్య విభాగంలో విధులు నిర్వర్తిస్తోన్న మీనాక్షి ఎందరో అమ్మలకు ఆదర్శమే కదూ ! □

# వెటర్నరీలో అమ్మాయిల హవా !

బల్లిని చూస్తే భయపడతారు. చిన్న జంటవొచ్చినా కంగారుపడతారు... అమ్మాయిల విషయంలో అనే మాటలే ఇవి. కానీ జంతువుల సమస్యలు, అనారోగ్యాలకు చికిత్స చేసే వైద్యులు... అదేనండీ వెటర్నరీ డాక్టర్లు ఎక్కువగా అమ్మాయిలేవని తెలుసా? అదీ దేశం ఏకంగా 70 శాతం! ఆశ్చర్యమే కదూ... కొందరైతే ప్రత్యేకతను చాటుకుని ఈ రంగంలో తమదైన ముద్ర వేస్తున్నారు.

మగవాళ్లంతా పొలాలకెళుతూ, బయట వ్యవహారాలు చూసుకుంటే వ్యవసాయానికి ఉపయోగి ఎద్దులు, పాలనిచ్చే గేదెలు, ఆవులు, మేకలు వగైరాల బాధ్యత ఎక్కువగా ఆడవాళ్లదే. వాటితో వాళ్లకి ప్రత్యేక అనుబంధం ఉండేది. తిండి పెడుతూనో, పూజల సమయంలోనో వాటితో మాట్లాడుతుంటారు. అలాంటి వారికి వీటిని సంభాళించడం రాదని ఎలా అనుకుంటారు. ఇదే ప్రశ్నించేవారు డాక్టర్




సక్కుబాయి రామచంద్రన్ దేశంలో తొలి మహిళా పశు వైద్యురాలు 1948లో... మద్రాస్ వెటర్నరీ కాలేజ్ తొలిసారిగా అమ్మాయిలకు అవకాశం ఇచ్చారు. అప్పటికి ఆ రంగంలో మహిళలెవరూ లేకపోయినా ధైర్యం చేసి చేరారు సక్కుబాయి. ఆమెతో పాటు మహిళా చదువు పూర్తి చేసింది... సక్కుబాయి ఈ రంగంలో ఉన్నత శిఖరాలు అధిరోహించి, ఐవీఆర్ఏ, మరో బెంగళూరులో సైంటిస్టుగా పదవీ విరమణ చేశారు. ఈవిడ స్ఫూర్తితో వెటర్నరీ రంగంలోకి వచ్చిన డాక్టర్ పుష్ప రాణాపరేఖ్, అమృత పటేల్ వంటివారు ఆ తరవాత ఎందరో అమ్మాయిలు దీన్ని ఎంచుకోవడానికి కారణమయ్యారు. కానీ కుటుంబ బాధ్యతలకు తోడు ఆలోచనలు పంచుకోవడం, కొత్త పోకడలను తెలుసుకునే వీలు లేక అవకాశాల విషయంలో చాలా మంది వెనకబడ్డారు. ఇది గమనించి అల్ ఇండియా అసోసియేషన్ ఆఫ్ లేడీ వెటర్నరీ ప్రారంభించి ఇవన్నీ పంచుకునే వీలు కల్పించారు డాక్టర్ పుష్ప రాణాపరేఖ్. దీని శాఖలు రాష్ట్రంలోనూ ఉండేలా చూశారామె. ఈ అడుగు సానుకూల మార్పుకు దారితీసింది. మరింతమంది ఈ రంగంలోకి రావడానికి కారణమైంది. అలా వచ్చి ఈ రంగంలో తమదైన ముద్రవేశారు సోసమ్మ. అనుజ్ దేశ్‌పాండే.

**ఆవులకు అమ్మ...** 'అమ్మలాంటిదే ఆవు కూడా' అని నమ్మారు సోసమ్మ ఐషే ఈమెది కేరళ. రుచికితోడు ఎన్నో అనారోగ్యాల నుంచి కాపాడే శక్తి వేచూరు ఆవుల పాలది. ఆవుల సంఖ్య తగ్గిపోవడం ఆమెను బాధించింది. సోసమ్మ వెటర్నరీ కాలేజీలో ప్రొఫెసర్. తన విద్యార్థులతో కలిసి, సమీప గ్రామాలన్నింటిలో వాటికోసం వేదికయ్యారు. ఆరు నెలలు కష్టపడితే దొరికింది పదిలోపే. వాటిపై పరిశోధన ప్రారంభించి ఆవుల సంఖ్య పెంచారు. దీనికోసం ఒక ట్రస్ట్ ఏర్పాటు చేసారామె. ఆమె ప్రయత్నానికి అంతర్జాతీయ గుర్తింపూ దక్కింది. అయితే ఈక్రమంలో ఎన్నో సవాళ్లు, వివాదాలు. అయినవాళ్లూ పక్కనపెట్టారు. అయినా ఆమె ప్రయత్నం ఆపలేదు. ఫలితంగానే దేశంలో వేచూర్, కాసర్డ్, చెరువల్లీ, అట్టపడీ వంటి సంప్రదాయ పశువుల పెరుగుదల సాధ్యమైంది. 'వేచూరు అమ్మ'గా గుర్తింపు తెచ్చుకున్నారు. 'పద్మశ్రీ'నీ అందుకున్నారు.

**ట్యాక్స్ బ్యాలెన్స్‌షీట్లతో కుస్తీ ....** వెటర్నరీలో పీజీ చేశాక అనుజ్ దేశ్పాండే పౌల్ట్రీ రంగంవైపు వెళతాన న్నప్పుడు అందరూ ఆశ్చర్యపోయారు. ఈవిడది పుణె. అమ్మానాన్నలు ప్రభుత్వోద్యోగులు. అలాంటామె మహిళలు తక్కువ, ఊరు చివర ఉంటే కోళ్ల ఫామ్‌లో పనిచేస్తుంటే ఆశ్చర్యమేగా మరి? అయినా ఆమె పట్టుబట్టి కొనసాగుతుంది. సిద్ధివినాయక పౌల్ట్రీ బ్రీడింగ్ ఫామ్ అండ్




హాచరీస్ కోసం. దీనికోసం ప్రభుత్వోద్యోగాన్ని వదిలేశారు. పౌల్ట్రీ లియాబొరేటరీ, రెడీ టూ కుక్ చికెన్ ఉత్పత్తుల తయారీ సంస్థలకీ డైరెక్టర్‌గా ఎదిగారు. ఆరోగ్యకరమైన బ్రీడ్ల ఉత్పత్తి, వాటి నిర్వహణకు సాఫ్ట్‌వేర్... వంటివెన్నో ప్రవేశపెట్టారు. వ్యాపారం కోసం ట్యాక్స్, బ్యాలెన్‌షీట్, అకౌంటింగ్ వంటివన్నీ నేర్చుకొని, పౌల్ట్రీ రంగంలో విజయవంతమైన వ్యాపారవేత్తగా ఎదిగారు అనుజ్.

**ఆ బాధతో...** నేహా షాది ముంబయి. తనుండే ప్రాంతంలో వీధికుక్కలు ఎక్కువ. ఎవరెవరో వచ్చి వాటికి ఆహారం పెట్టేవారు.



అది మూగ జీవులపై ప్రేమను పెంచుకోవడమే కాదు... కెరియర్‌గానూ ఎంచుకోవాలనుకున్నారు. ఆమె దగ్గర ఓ చేప ఉండేది. ప్రాణానికి ప్రాణంగా చూపెట్టుకుంటున్న అది జబ్బు పడింది. అప్పటికే వెటర్నరీ కోర్సు చదువుతున్నా దాన్ని బాగుచేయడం ఆమె వల్ల కాలేదు. అది చనిపోవడం నేహాని మరింత బాధించింది. భూమి మీద జీవులకు వైద్యం చేస్తున్నాం. సముద్రంలోని వాటి సంగతేంటన్న ప్రశ్న ఆమెను 'ఆక్వా వెటర్నరీ' వైపు నడిపింది. వరల్డ్ ఆక్వాటిక్ వెటర్నరీ మెడికల్ అసోసియేషన్ నుంచి సర్టిఫికేషన్ పొందిన తొలి భారతీయ ఆక్వా వెటర్నేరియన్ తను. చేపలు, సముద్ర జీవులతోపాటు పగడపు దిబ్బలు మొదలైన వాటి ఆరోగ్యంపైనా దృష్టి పెడతారీమె. వీళ్లే కాదు.. టైగర్ రిజర్వ్‌లు, సముద్ర జీవులు, ఎగ్జోటిక్ పక్షులకు వెటర్నరీ ఆఫీసర్లుగా ఎందరో మహిళలు పనిచేస్తున్నారు. నిజానికి దేశంలో 72వేల మంది వెటర్నరీ వైద్యులు అవసరం కాగా 43 వేలమందే అందుబాటులో ఉన్నారు. పైగా ఇప్పుడు పెంపుడు జంతువుల పెంపకం, వాట ఆరోగ్యంపై దృష్టి పెడుతున్నవారి సంఖ్య పెరుగుతోంది. అంటే ఇంకా అవకాశాలు మెరుగుపడుతున్నాయి. కాస్త భిన్న కెరియర్ కావాలనుకున్న అమ్మాయిలకూ ఇది మంచి అవకాశమున్నట్లే. □

# శాకాహారుల ప్రొటీన్లు !



శరీరంలో జీవక్రియలు సక్రమంగా జరగాలన్నా, కండరాలు బలోపేతం కావాలన్నా ప్రొటీన్లు ఎంతో అవసరం. ప్రత్యేకించి ఉదయాన్నే నిద్ర లేచింది మొదలు.. ఊపిరి సలపని పనులతో నిత్య బిజీగా ఉండే మహిళలు అలుపు లేకుండా ఉత్సాహంగా ఉండాలంటే ప్రొటీన్లు అధికంగా ఉండే ఆహార పదార్థాలను ఎక్కువగా తీసుకోవాలి. అయితే ఇవి ఎక్కువగా లభించే మాంసాహారం, కోడిగుడ్లను పక్కన పెట్టి శాకాహారానికే ప్రాధాన్యమిస్తుంటారు కొందరు. ఇలాంటి వారు ప్రొటీన్లు పొందాలంటే ఈ పదార్థాల్ని మెనూలో చేర్చుకోవాలంటూన్నారు నిపుణులు.

**పప్పుధాన్యాలు....** కందులు, పెసలు, మినుములు మొదలైన వాటిలో ఉండే పోషకాలతో ఎన్నో ఆరోగ్య



ప్రయోజనాలు ఉన్నాయి. పప్పుధాన్యాల్లో ప్రొటీన్లు అధికంగా ఉంటాయి. వీటిలోని పీచు పదార్థాలు కూడా శరీర బరువును క్రమబద్ధీకరిస్తాయి. అదేవిధంగా వీటిలో ఉండే ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు గుండె సంబంధిత వ్యాధులు, క్యాన్సర్ డయాబెటిస్ లాంటి దీర్ఘ కాలిక వ్యాధుల నుంచి రక్షణ కల్పిస్తాయి.

**చిక్కుళ్లు...** కిడ్నీ బీన్స్ (రాజ్మా), బ్లాక్ బీన్స్.. వంటి చిక్కుడు జాతికి చెందిన పదార్థాల్లో ప్రొటీన్లు అధికంగా ఉంటాయి. వీటిని ఆహారంలో భాగం చేసుకుంటే



ప్రొటీన్లతో పాటు బి-విటమిన్, ఫైబర్ శరీరానికి పుష్కలంగా అందుతాయి. అలాగే వీటిలోని యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు.. గుండె జబ్బులు, క్యాన్సర్ లాంటి వ్యాధుల నుంచి రక్షణనిస్తాయి.

**నట్స్...** ప్రొటీన్లతో నిండి ఉండే బాదం పప్పు, పిస్తా, అక్రోట్ వంటి గింజలను ప్రతిరోజూ తీసుకుంటే గుండెకు ఎంతో మేలు కలుగుతుంది. వీటితో పాటు కొన్ని రకాల విటమిన్లు ఫైబర్ శరీరానికి అందుతాయి. అయితే నట్స్‌లో క్యాలరీలు కూడా ఎక్కువగానే ఉంటాయి. కాబట్టి మితంగా తీసుకోవడం మంచిదని



ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.

**పచ్చి బఠాణీలు..**ఒక కప్పు పచ్చి బఠానీల్లో 8 గ్రాముల వరకు ప్రొటీన్ ఉంటుంది. వీటిలోని యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ ఆక్సిడెంట్ గుణాలు శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ స్థాయుల్ని తగ్గిస్తాయి. తద్వారా క్యాన్సర్, డయాబెటిస్ లాంటి దీర్ఘకాలిక వ్యాధుల నుంచి దూరంగా ఉండచ్చు. ఇక వీటిలో 'ఎ'. 'కె', 'సి'.. విటమిన్లు, ఫైబర్ వంటి పోష కాలు కూడా సమృద్ధిగా లభిస్తాయి.

**సోయా బీన్స్...** సోయా బీన్స్‌లో మాంసాహారానికి సరిసమానమైన స్థాయిలో ప్రొటీన్లు ఉంటాయి. ఇందులోని బి, డి, ఇ- విటమిన్లు, క్యాల్షియం, ఐరన్, జింక్, అన్‌శ్యాచురేటెడ్ ఫ్యాటీ ఆమ్లాలు శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ స్థాయులను తగ్గించి.. రక్తపోటును నివారిస్తాయి. సోయాలో ఉండే యాంటీ ఆక్సిడెంట్ సమ్మేళనాలు మహిళల్లో మెనోపాజ్ దుష్ప్రభావాల్ని తగ్గించడంతో పాటు రొమ్ము క్యాన్సర్ నుంచి కూడా రక్షణ కల్పిస్తాయి. □

# గోళ్ల రిమూవర్ లేదా?

ఒక్కోసారి గోళ్ల రంగును తొలగించడానికి రిమూవర్ అందుబాటులో లేకపోవచ్చు. ఇంకొన్నిసార్లు రసాయనాలతో దీన్ని వాడాలనుకోకపోవచ్చు. ఇలాంటప్పుడు మీకీ చిట్కాలు పనిచేస్తాయి.



**డియోడరెంట్ స్ప్రే..** గోళ్ల రంగుపై డియోడరెంట్ని స్ప్రే చేయండి. ఆ వెంటనే టిష్యూతో తుడిచేయండి. నిజానికి ఒకసారి అది పోకపోవచ్చు. ఇలా మరో రెండు సార్లు ఇలా చేస్తే వదిలిపోతుంది.

**లెమన్‌వినెగర్ మిశ్రమం:** రెండు టేబుల్ స్పూన్ల చొప్పున నిమ్మరసం వినెగర్లను తీసుకుని అందులో ముంచిన దూదితో గోళ్లపై రాయండి. కాసేపు అలానే వదిలేసి మరోసారి ఆ రసంతో తుడిచేయండి. సులువుగా రంగు పోతుంది.

**ఆల్కహాల్ లేదా పర్ఫ్యూమ్:** ఇవి రెండూ గోళ్ల రంగుని సులువుగా పోగొడతాయి. కాటన్ పై వీటిని స్ప్రే చేసి మృదువుగా రుద్దితే సరి.

**టూత్‌పేస్ట్:** జెల్కాం కాకుండా వైట్ టూత్‌పేస్టు తీసుకుని గోళ్లపై రాయండి. కాసేపాగి చిన్న బ్రేష్‌తో రుద్దితే పాలిష్ ఊడిపోతుంది. ఒకేసారి పోకపోతే రెండు మూడు సార్లు ప్రయత్నించండి. □

# మామిడి పండ్లతో ఇడ్లీలు

తియ్యటి మామిడి పండ్లంటే ఇష్ట పడని వారుండరు. వేసవిలో మాత్రమే లభించే వీటి కోసం ఏడాదంతా ఎదురు చూస్తుంటాం. అయితే వీటిని నేరుగా, జ్యూస్ చేసుకొని తీసుకోవడం కాకుండా.. వీటితో నోరూరించే ఇడ్లీలు కూడా తయారు చేస్తారు మీకు తెలుసా? మరి అదెలాగో చూద్దాం..

**కావాల్సినవి ..** మామిడి పండు గుజ్జు రెండు కప్పులు నెయ్యి రెండు టేబుస్పూన్లు ఇడ్లీరవ్వ రెండు కప్పులు చక్కెర పొడి తగినంత యాలకుల పొడి అర టీస్పూను మిరియాల పొడి పావు టీస్పూను పెరుగు అరకప్పు పాలు అర కప్పు ఉప్పు రుచికి తగినంత జీడిపప్పు గార్నిష్క సరిపడా.



**తయారీ ..** ✦ బాణలిలో రెండు స్పూన్ల నెయ్యి వేసి జీడిపప్పుని దొరగా వేయించి పక్కన పెట్టుకోవాలి. ఆ నేతిలోనే ఇడ్లీ రవ్వను సన్నని మంట మీద వేయించుకోవాలి. ✦ ఒక పెద్ద బౌల్లో మామిడి పండు గుజ్జు, చక్కెర పొడి, ఉప్పు, పెరుగు, యాలకుల పొడి, మిరియాల పొడి, వేయించిన ఇడ్లీ రవ్వ వేసి కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని రెండు గంటల పాటు నానబెట్టాలి. ✦ రెండు గంటల తర్వాత ఈ పిండిలో కొద్ది కొద్దిగా పాలు పోస్తూ ఇడ్లీ పిండిలా కలుపుకోవాలి. ✦ ఇడ్లీ పాత్రకు నెయ్యి రాసుకుని పిండి వేయాలి. దొరగా వేయించిన జీడిపప్పు పలుకులను ఇడ్లీ పిండి పైన గార్నిష్ చేసుకోవాలి. 5.20 నిమిషాల పాటు సాధారణ మంటపై ఇడ్లీలను ఉడకనిస్తే ఎంతో రుచిగా ఉండే మామిడి పండు ఇడ్లీ రడీ..! ఐదు నిమిషాల తర్వాత సర్వ్ చేసుకుంటే సరిపోతుంది. □

# కాఫీ ప్రేమికుల కోసం..

ఓ కప్పు వేడివేడి కాఫీ తాగితే.. వర్క్‌టెన్షన్ పరార్ కదా! ఇందుకు ప్రతిసారీ వంటగది, ప్యాంట్రీకి వెళ్లనక్కర్లేదు. ఈ మగ్ వార్మర్ ఒకటి మీ దగ్గర ఉంటే చాలు. క్షణాల్లో మీరున్నచోటు నుంచే కాఫీ చేసుకుని తాగేయొచ్చు మరి. ఒక్క కాఫీ మాత్రమే కాదు వేడివేడి సూప్‌లను సైతం తయారుచేసుకోవచ్చు. ఈ వాటర్ ప్రూఫ్ మగ్ ఛార్జింగ్‌తో పనిచేస్తుంది. □




# బాల్యం నుంచి నిజాయితీగా..

పిల్లలు ప్రతి చిన్న విషయానికి అబద్ధం చెప్పడం, తాము తప్పు చేయడంలేదని వాదించడం వంటివి చేస్తున్నారంటే అది తల్లిదండ్రులను చూసి నేర్చుకుంటూ ఉండొచ్చు. అబద్ధాలు చెప్పే అలవాటు పెద్దవాళ్లకు ఉంటే గనుక పిల్లలు గ్రహిస్తారు. అదే విధానాన్ని అనుసరిస్తారు. తాము నిజం మాట్లాడకుండా పిల్లలను మాత్రం పాటించాలని చెప్పడం మంచిది కాదు. వారిలో మార్పు తేవాలని అనుకోవడం కన్నా ముందుగా తల్లిదండ్రుల్లో మార్పు రావాలి. ఆ తరవాతే.. పిల్లలకు నేర్పించాలి. ఉన్నదున్నట్లుగా నిజాన్ని మాత్రమే మాట్లాడగలగడం, నిజాయితీగా ఉండటం వల్ల ఎటువంటి ప్రయోజనాలు ఉంటాయో కథల ద్వారానూ వినిపించాలి.

**అడిగి తెలుసుకోండి...** రోజూ కొంత సమయాన్ని పిల్లలతో గడపాలి. వారితో చర్చిస్తూనే వారి ఆలోచనలను పంచుకోవాలి. ఆ రోజు విశేషాలను అడిగి తెలుసుకుంటూనే ఆయా సందర్భాల్లో పిల్లలెలా ప్రవర్తించి ఉంటారో గుర్తిం



చాలి. చుట్టుపక్కలవారితో అనుబంధాన్నెలా కొనసాగిస్తున్నారో తెలుసుకోవాలి. స్నేహితుల ఆలోచనలను అర్థం చేసుకోవడంతోపాటు వారిపట్ల నిజాయితీగా ఉండటం వల్ల ఎటువంటి ప్రయోజనాలు ఉంటాయో కథల ద్వారానూ వినిపించాలి.

**అడిగి తెలుసుకోండి...** రోజూ కొంత సమయాన్ని పిల్లలతో గడపాలి. వారితో చర్చిస్తూనే వారి ఆలోచనలను పంచుకోవాలి. ఆ రోజు విశేషాలను అడిగి తెలుసుకుంటూనే ఆయా సందర్భాల్లో పిల్లలెలా ప్రవర్తించి ఉంటారో గుర్తించాలి. చుట్టుపక్కలవారితో అనుబంధాన్ని కొనసాగిస్తున్నారో తెలుసుకోవాలి. స్నేహితుల ఆలోచనలను అర్థం చేసుకవోడంతోపాటు వారిపట్ల నిజాయితీగా ఉంటే, ఆ బంధాలను కలకాలం నిలుపుకోగలమన్న అవగాహన కలిగించాలి.

**ప్రశంసిస్తేనే...** మార్కుల విషయంలో మాత్రమే కాకుండా పిల్లల ప్రవర్తన ప్రశంసాపూర్తకంగా కనిపిస్తే వెంటనే అభినందించాలి. దీంతో ఇతరులను ప్రశంసించగలిగే నిజాయితీ పిల్లలూ నేర్చుకుంటారు. అసూయ, ద్వేషం వంటివి ప్రదర్శించకుండా మనస్ఫూర్తిగా ఎదుటివారి గొప్పతనాన్ని గుర్తించి అభినందించడం తెలుసుకుంటారు. దీని ద్వారా ఎదుటివారి విశ్వాసాన్నీ, ప్రేమనూ పొందవచ్చని ప్రయోగాత్మకంగానూ పిల్లలకు అర్థమవుతుంది. అందరితో సత్సంబంధాలను ఏర్పరుచుకోగలుగుతారు. □

# ధైర్యమే ఆయుధం..

ఆధ్యాత్మికం

స్వామి వివేకానంద పరివ్రాజక సన్యాసిగా దేశమంతా పర్యటిస్తూ వారణాసి వెళ్లారు. అంజనేయ ఆలయం దర్శించుకొని తిరిగివస్తున్నారు. ఇంతలో కోతుల సమూహం కనిపించింది. అన్ని కోతులు ఒకేసారి ఎదురొచ్చే సరికి ఏం చేయాలో తోచక వెనుతిరిగారు. అవి వెంబడించసాగాయి. స్వామీజీ నడక వేగాన్ని పెంచారు. మర్కటాలూ అంతే వేగంగా తరమసాగాయి. నిస్సహాయస్థితిలో స్వామీజీ అటూ ఇటూ చూస్తున్నారు. ఇంతలో దగ్గర్లో చెట్టుకింద ఓ వృద్ధసాధువు 'అవేమీ చేయవు. భయపడకుండా ధైర్యంగా ఎదుర్కో అని హితవు పలికారు. దాంతో వివేకానంద పరుగు ఆపి నిర్భయంగా, స్థిమితంగా నిలబడ్డారు. తదేక దీక్షతో కోతుల వంక చూశారు. అంతే అవి తోకముడిచి పారిపోయాయి. కొన్ని సంవత్సరాల తర్వాత స్వామీజీ న్యూయార్క్‌లో ప్రసంగిస్తూ వారనాసి సంఘటన ప్రసావించారు. ఆ ఉదంతం నుంచి దేన్నయినా ధైర్యంగా ఎదుర్కోవాలనే పాఠం నేర్చుకున్నాను. సమస్యలను చూసి పారిపోకుండా నిర్భయంగా నిలిస్తే ఎంతటి భయానక పరిస్థితులైనా చక్కబడతాయి. జీవితంలో ఎదురయ్యే కష్టాలు ఆ కోతుల్లాంటివే! మనం భయపడితే, అవి భయపెడతాయి. ఎదురుతిరిగితే అవే పారిపోతాయి. పిరికివాళ్లకు పిల్లి కూడా పులిలాగే కనిపిస్తుంది. ధీశాలులు పులిని చూసినా భయపడరు. వాళ్లను ఏ అవాంతరాలూ అడ్డుకోలేవు. ధైర్యమే ఆయుధమౌతుంది అంటూ ఉద్ఘాటించారు. □



# చేతులు మండుతున్నాయా?

**వంటన్నాక ప్రతి దానిలో పచ్చి మిర్చిని తప్పక వడుతుంటాం. కొంతమందికి వీటిని కోస్తే చేతులు మండుతాయి. దీనికి కారణం మిర్చిలో ఉండే క్యాప్సైసిన్ అనే రసాయం. ఈచిట్కాలు పాటించడంతో ఉపశమన పొందవచ్చు.**

✦ పచ్చిమిరపకాయలు కోసిన వెంటనే టొమాటోలను కోయడమో లేదా ఆ గుజ్జుతో చేతులను శుభ్రం చేసుకుంటేనో మంట తగ్గుతుంది. మరీ ఎక్కువ మంట అనిపస్తే చపాతీపిండి లేదా పూరీపిండిని కలపడంతో ఉపశమనం కలుగుతుంది.

✦. నిమ్మరసంలో విటమిన్-సి, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు పుష్కలంగా ఉండి మంటను తగ్గిస్తాయి. పచ్చిమిర్చి కోస్తే సమస్య ఉన్నవారు నిమ్మచెక్క లేదా రసంతో చేతులను రుద్ది కడిగితే యాంటీసెప్టిక్ పనిచేసి మంటను తగ్గిస్తాయి. చేతులూ ఎర్రబడవు.

✦ పచ్చిమిర్చిని కోసిన తరవాత ఐస్‌క్యూబ్స్‌తో కాసేపు చేతులను రుద్దాలి. లేదా కలబంద గుజ్జు రాసినా, చక్కెరతో చేతులను కడిగినా ఉపశమనం లభిస్తుంది. □



## ఆసియా ఇండోర్ రెగట్టాలో భారత్‌కు
# పతకాల పంట
### 9 స్వర్ణాలతో సహా 15 పతకాలు



**న్యూఢిల్లీ:** ఆసియా ఇండోర్ రెగట్టాలో మొదటి రోజు భారత రోవర్లు అదరగొట్టారు. థాయ్‌లాండ్‌లోని పట్టాయాలో ప్రారంభమైన ఈ మెగా ఈవెంట్‌లో వివిధ విభాగాల్లో తొమ్మిది స్వర్ణాలతో సహా 15 పతకాలను గెలుచుకుని, ఆసియా ఇండోర్ రోయింగ్ ఛాంపియన్‌షిప్-2025లో భారతదేశం సంచలనాత్మక ఆరంభం చేసింది. హోరాహోరీగా జరిగిన తొలి రోజు పోటీలో భారత్ పతకాల జోరును పెంచింది. టీమ్ ఇండియా తొమ్మిది స్వర్ణాలు, ఐదు రజతాలు, 1 కాంస్య పతకంతో అద్వితీయ విజయాన్ని సాధించింది.

భారత్‌కు బంగారు పతకాలు బాలుర అండర్17లో మాస్టర్ సాక్షం, అండర్ 19 పురుషులలో గుర్సేవక్ సింగ్, మహిళల అండర్19లో గౌరీ నందా, పారా పిఆర్3 పురుషులలో కొంగనపల్లె నారాయణ, పారా పిఆర్3 మహిళలలో అనిత, పారా పిఆర్3 ఐడి పురుషులలో అన్యతం రాజ్ కుమార్, మాస్టర్స్ 30-39 వయస్సు విభాగంలో సిద్ధార్థ్ సునీల్ గెలుచుకున్నారు. మాస్టర్స్ 50-59 లైట్ వెయిట్ పురుషులలో పస్పుల కృష్ణారావు, మాస్టర్స్ 60+ పురుషులలో జేమ్స్ జోసెఫ్ కూడా స్వర్ణం సాధించారు. అలాగే అలాన్ జోషి, ఆదిత్య రవీంద్ర కేదారి, మాస్టర్స్ 30-39 లైట్ వెయిట్ పురుషుల్లో అమిత్ కుమార్, మాస్టర్స్ 40-49 పురుషుల్లో శాంటు గర్రై, మాస్టర్స్ 50-59 మహిళల్లో డాక్టర్ మృదుల కులకర్ణిలకు రజత పతకం, అలాగే మాస్టర్స్ 30-39 లైట్ వెయిట్ ఉమెన్ విభాగంలో హర్‌ప్రీత్ కౌర్‌కు కాంస్య దక్కింది. దీంతో ఛాంపియన్‌షిప్‌లో మొదటి రోజు భారత్ పట్టికలో అగ్రస్థానంలో నిలిచింది. కాగా దక్షిణ కొరియా, ఇరాన్, కువైట్, సౌదీ అరేబియా, మలేషియా, శ్రీలంక, సింగపూర్, పాకిస్తాన్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఆతిథ్య థాయిలాండ్ మరియు భారత్‌తో సహా మొత్తం 11 దేశాలు వారం రోజుల పాటు జరిగే క్రీడా మహోత్సవంలో పాల్గొంటున్నాయి.

## భారత్ జూనియర్
# మహిళల విక్టరీ
### అర్జెంటీనాపై 2-0తో గెలుపు



**న్యూఢిల్లీ:** ఫోర్ నేషన్స్ టోర్నమెంట్ షూటౌట్‌లో అర్జెంటీనాపై భారత జూనియర్ మహిళల హాకీ జట్టు 2-0 తేడాతో గెలుపొందింది. 1-1తో డ్రాగా ముగిసిన తర్వాత తమ మూడో మ్యాచ్‌లో ఈ విక్టరీని సాధించింది. అర్జెంటీనాలోని రోసారియోలో జరిగిన మొదటి క్వార్టర్‌లో మిలాగ్రోస్ డెల్ వల్లే (10వ నిముషంలో) ఆతిథ్య జట్టుకు ఆధిక్యాన్ని అందించడంతో అర్జెంటీనా బలమైన ఆరంభాన్ని ఇచ్చింది. మూడో క్వార్టర్‌లో కనికా 44వ నిమిషంలో గోల్ చేసి తన జట్టును తిరిగి పోటీలోకి తీసుకువచ్చింది. మరో గోల్స్ లేకపోవడంతో మ్యాచ్ పూర్తి సమయంలో టై అయి, పెనాల్టీ షూటౌట్‌కు వెళ్ళింది. గోల్ కీపర్, కెప్టెన్ నిధి వరుసగా నాలుగు సేవ్‌లు చేసి ఆతిథ్య జట్టును ఆదుకుంది. లాల్రిన్‌పుయి మరియు లాల్తాంట్లువాంగి తమ అవకాశాలను సద్వినియోగం చేసుకుని భారతదేశానికి మంచి విజయాన్ని అందించారు. కాగా ఈ నెల 25న అర్జెంటీనాలోని రోసారియోలో చిలీపై 2-1 తేడాతో విజయం సాధించి భారత జూనియర్ మహిళలు ఫోర్ నేషన్స్ టోర్నమెంట్‌ను సానుకూలంగా ప్రారంభించారు. భారత్ తరపున సుఖ్‌వీర్ కౌర్ (39వ నిముషం), కనికా సివాచ్ (58వ నిముషం) గోల్స్ సాధించారు. చిలీ తరపున జవేరియా సెంజ్ (20వ నిముషంలో) ఏకైక గోల్ చేసింది. రెండో అర్ధభాగంలోకి అడుగుపెట్టే సమయానికి తన జట్టుకు స్వల్ప ఆధిక్యాన్ని అందించింది. అయితే, భారత్ వెంటనే ప్రతిఘటించి 39వ నిమిషంలో సుఖ్‌వీర్ కౌర్ సౌజన్యంతో మూడవ క్వార్టర్‌లో గోల్‌ను సమం చేసింది.

మ్యాచ్ చివరి నిమిషాల్లో, కనికా సివాచ్ 58వ నిమిషంలో విజయ గోల్ చేసి భారత్ విజయాన్ని నిర్ధారించింది. ఇక ఈ నెల 26న జరిగిన రెండో మ్యాచ్‌లో ఉరుగ్వేపై 3-2 తేడాతో విజయం సాధించింది. మూడో క్వార్టర్ ముగిసే సమయానికి ఆట సమంగానే ఉంది, కానీ చివరి దశలో కనికా సివాచ్ కీలకమైన బ్రేస్ గోల్స్ చేసి భారత్ విజయం సాధించడంలో సహాయపడింది. ఆమె మొదట 46వ నిమిషంలో పెనాల్టీ కార్నర్ ద్వారా గోల్ చేసింది, ఆ తర్వాత 50వ నిమిషంలో నిర్ణయాత్మక ఫీల్డ్ గోల్ చేసి అర్థమైన విజయాన్ని నమోదు చేసింది.



# టి20లో పాకిస్థాన్ విజయం
### 37 పరుగుల తేడాతో బంగ్లాదేశ్ ఓటమి

**న్యూఢిల్లీ:** టీ20 సిరీస్ తొలి మ్యాచ్‌లో లో బంగ్లాదేశ్‌పై పాకిస్తాన్ గెలుపొందింది. నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లు నష్టానికి 37 పరుగుల తేడాతో విజయం సాధించింది. దీంతో ఈ సిరీస్‌లో పాక్ 1-0 ఆధిక్యతో నిలిచింది. పాకిస్తాన్ నిర్ధేశించిన 202 పరుగుల లక్ష్య ఛేదనలో బంగ్లాదేశ్ 164 పరుగులకే ఆలౌట్ అయింది. పాకిస్తాన్ కొత్త వైట్ బాల్ హెడ్ కోచ్ మైక్ హెస్సన్‌కు హసన్ అలీ విజయవంతమైన ఆరంభాన్ని అందించడంలో సహాయపడ్డాడు. పాకిస్తాన్ కెప్టెన్ సల్మాన్ అఘా 34 బంతుల్లో 56 పరుగులు చేసి తన కెరీర్‌లో అత్యుత్తమ స్కోరుతో విజయానికి పునాదులు వేశాడు, ఆ తర్వాత హసన్ బంతితో అద్భుతంగా రాణించాడు. హసన్ తన తొలి ఐదు వికెట్లు పడగొట్టాడు, 5-30 తో ముగించాడు, ఆతిథ్య జట్టు పేలవంగా ఆరంభించింది, ఓపెనర్లు సైమ్ అయూబ్ డకౌట్ గా, ఫఖర్ జమాన్ (ఒకటి) తొలి రెండు ఓవర్లలోనే వికెట్లు కోల్పోవడంతో వారు ప్రారంభంలోనే 5-2తో వెనుకబడ్డారు. ఆల్ రౌండర్ షాదాబ్ ఖాన్ 25 బంతుల్లో 48 పరుగులు చేసి పాకిస్తాన్ చివరి ఐదు ఓవర్లలో 58 పరుగులు జోడించడంలో సహాయపడ్డాడు, బంగ్లాదేశ్ విజయం కోసం మొత్తం 202 పరుగులు నిర్దేశించింది. ఇక లక్ష్య సాధనలో తంజిద్ హస్సాన్ భారీ సిక్స్‌తో బంగ్లాదేశ్ ఖాతాను తెరిచినప్పటికీ, అలీ బౌలింగ్‌లో అలీ బౌలింగ్‌లో అలీ ఔట్ అయ్యాడు.బంగ్లాదేశ్ తరపున లిట్టన్ దాస్ 48 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు మరియు జాకర్ 21 బంతుల్లో 36 పరుగులు చేశాడు, కానీ పాకిస్తాన్ సిరీస్ ఆధిక్యంలోకి వెళ్లకుండా ఆపడానికి అదిసరిపోలేదు. మిగిలినబ్యాటర్లు పేలవ ప్రదర్శన చేసి విఫలం చెందడంతో 19.2 ఓవర్లకు 164 పరుగులకే ఆలౌట్ అయ్యారు.

# సన్‌రైజర్స్ ప్రక్షాళన
### టీమ్ నుండి ఐదుగురు ఔట్.. ఫ్లాప్ అయిన ప్లేయర్లకు ఉద్వాసన



**న్యూఢిల్లీ:** ఐపీఎల్-2025, సీజను 18పై ఎన్నో ఆశలతో అడుగుపెట్టిన సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టు గ్రూప్ దశలోనే ఇంటిదారి పట్టింది. 6 విజయాలు, 7 ఓటములతో పాయింట్ల పట్టికలో 6వ స్థానంలో నిలిచింది. దీంతో జట్టును ప్రక్షాళన చేయాలని సన్‌రైజర్స్ ఫ్రాంచైజీ యాజమాన్యం నిర్ణయించింది. జట్టు కూర్పును బలోపేతం చేసుకోవడానికి, కొంతమంది ఆటగాళ్లను విడుదల చేయాలని జట్టు యాజమాన్యం భావిస్తోంది. ఈ ఐపీఎల్ సీజన్‌లో ఆశించిన స్థాయిలో రాణించని లేదా అధిక ధర పలికిన ఆటగాళ్లను రిలీజ్ చేసే అవకాశాన్ని పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. అటువంటి వారిలో మొహమ్మద్ షమీ ఒకడు. ఐపీఎల్ 2025 వేలంలో షమీని హైదరాబాద్ రూ.10 కోట్లకు కొనుగోలు చేసింది. అయితే, గాయాలు, ఫిట్‌నెస్ సమస్యలతో ఈ సీజన్‌లో పేలవమైన ప్రదర్శన చేసి ఆశించిన ప్రభావం చూపలేకపోయాడు. 9 మ్యాచ్‌లలో 6 వికెట్లు మాత్రమే తీసి, 11.23 ఎకానమీ రేటుతో పరుగులు సమర్పించుకున్నాడు. అతని అధిక ధర, ప్రస్తుత ఫామ్ దృష్ట్యా రాయల్ ఛాలెంజర్స్ అతనిని విడుదల చేసి, యువ భారతీయ పేసర్లపై పెట్టుబడి పెట్టాలని చూస్తోంది. అలాగే ఆస్ట్రేలియా స్పిన్నర్ ఆడమ్ జంపాను రూ.2.40 కోట్లకు కొనుగోలు చేసింది. స్పిన్ విభాగాన్ని బలోపేతం చేయాలనే లక్ష్యంతో జంపాను తీసుకున్నప్పటికీ, అతను ప్రభావం చూపలేకపోయాడు. ఈ సీజనులో కేవలం రెండు మ్యాచ్‌లు మాత్రమే ఆడి, 8 ఓవర్లలో 94 పరుగులు ఇచ్చి 2 వికెట్లు మాత్రమే తీశాడు. ఇక నితీష్ కుమార్‌ను హైదరాబాద్ రూ.8 కోట్లకు అట్టిపెట్టుకుంది. అతను గత సీజన్‌లో అద్భుతమైన ప్రదర్శన చేసినప్పటికీ, ఈ సారి రాణించలేకపోయాడు. బ్యాటింగ్‌లో 11 మ్యాచ్‌లలో 178 పరుగులు మాత్రమే చేసి, బంతితో పెద్దగా ప్రభావం చూపలేకపోయాడు. ఇక వికెట్ కీపర్, బ్యాటర్ ఇషాన్ కిషన్‌ను సన్‌రైజర్స్ రూ.11.25 కోట్లకు కొనుగోలు చేసింది. అయితే, ఈ సీజన్‌లో అతని ప్రదర్శన ఆశించిన స్థాయిలో లేదు. రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన ఒక మ్యాచ్‌లో సెంచరీ మినహా, మిగిలిన మ్యాచ్‌లలో చెప్పుకోదగ్గ ప్రదర్శన చేయలేదు. అతని అధిక ధర, అస్థిరమైన ఫామ్ కారణంగా, అతనిని విడుదల చేసి, కొత్త ఓపెనింగ్ లేదా వికెట్ కీపింగ్ ఆప్షన్ కోసం వెతికే అవకాశం ఉంది. కాగా బ్యాట్స్‌మెన్ అభినవ్ మనోహర్‌ను రూ.3.2 కోట్లకు కొనుగోలు చేసింది. అతను ఈ ఐపీఎల్ 7 మ్యాచ్‌లలో కేవలం 61 పరుగులు మాత్రమే చేశాడు. ఈ మధ్యకాలంలో అతని ప్రదర్శన అంతగా ఆకట్టుకోలేదు. ఈ ఆటగాళ్లను విడుదల చేయడం ద్వారా తమ పర్స్‌ను పెంచుకొని, 2026 మెగా వేలంలో జట్టును మరింత బలోపేతం చేసుకోవాలని చూస్తోంది. ముఖ్యంగా భారతీయ బౌలర్లు, ఆల్‌రౌండర్లపై దృష్టి సారించే అవకాశం ఉనట్లు తెలుస్తోంది.



## క్వార్టర్ ఫైనల్స్‌కు సాత్విక్ జోడీ
### సింధు, ప్రణయ్, ట్రీసా-గాయత్రి నిష్క్రమణ

**న్యూఢిల్లీ:** బిడబ్ల్యూఎఫ్ వరల్డ్ టూర్ సూపర్ 750 ఈవెంట్ అయిన సింగపూర్ ఓపెన్-2025, పురుషుల డబుల్స్ విభాగంలో భారత్‌కు చెందిన సాత్విక్ సాయిరాజ్ రాంకిరెడ్డి-చిరాగ్ శెట్టి క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్నారు. దక్షిణ కొరియాలోని గుమిలో గురువారం జరిగిన ఈ మ్యాచ్‌లో ఇండోనేషియాకు చెందిన సబర్ కార్యమాన్ గుటామా-ముహమ్మద్ రెజా పహ్లేవి ఇస్ఫహానీ జోడీని సాత్విక్, చిరాగ్ ద్వయం ఓడించింది. పురుషుల సింగిల్స్ విభాగంలో హెచ్ఎస్ ప్రణయ్‌కు అపజయం ఎదురైంది. ఫ్రాన్స్‌కు చెందిన క్రిస్టో పోపోవ్ చేతిలో అతడు ఓడిపోయాడు. కాగా మహిళల సింగిల్స్ విభాగంలో పివి సింధు చైనాకు చెందిన చెన్ యు ఫీపై ఓడిపోయింది. కాగా మహిళల డబుల్స్ జట్టు ట్రీసా జాలీ-గాయత్రి గోపీచంద్ తమ ప్రీక్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో చైనాకు చెందిన జియా యిఫాన్, జాంగ్ షుక్సియన్ చేతిలో ఓడిపోయారు. మిక్స్‌డ్ డబుల్స్‌లో భారత జోడీ రోహన్ కపూర్-గద్దె రుత్విక శివాని హాంకాంగ్‌కు చెందిన టాంగ్ చున్ మాన్, త్సే యింగ్ సూట్ చేతిలో ఓడిపోయారు.మహిళల డబుల్స్‌లో అమృత ప్రముతేష్-సోనాలిసింగ్ 21-23,7-21 స్కోరుతో ఆస్ట్రేలియాకు చెందిన గ్రోన్యా సోమర్‌విల్లే, ఏంజెలాయు చేతిలో ఓడిపోయారు.

## వాణిజ్యం

# టాటా కెమికల్స్ చైర్మన్‌గా 'ఎస్ పద్మనాభన్'



**ముంబై, మే 29:** దిగ్గజ వ్యాపార సంస్థ టాటా గ్రూప్‌లో కీలక పరిణామం చోటు చేసుకుంది. టాటా సన్స్ చైర్మన్ 'ఎన్ చంద్రశేఖరన్' టాటా కెమికల్స్ డైరెక్టర్ అండ్ చైర్మన్ పదవి నుంచి తప్పుకున్నారు. ఈ విషయాన్ని ఎక్స్ఛేంజ్ ఫైలింగ్స్‌లో కంపెనీ వెల్లడించింది. నా ప్రస్తుత భవిష్యత్తు నిబద్ధతలను జాగ్రత్తగా పరిశీలించిన తర్వాత, నేను బోర్డు నుంచి వైదొలగాలని నిర్ణయించుకున్నాను. టాటా కెమికల్స్ బోర్డుకు అధ్యక్షత వహించడం గౌరవంగా ఉంది. అంతేకాకుండా నా పదవీకాలంలో నాకు మద్దతు, సహకారాన్ని అందించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు' అంటూ టాటా సన్స్ చైర్మన్ కంపెనీ డైరెక్టర్ల బోర్డును ఉద్దేశించి ప్రసంగించారు. ఎన్ చంద్రశేఖరన్ పదవి నుంచి వైదొలిగిన తర్వాత, 2025 మే 30 నుంచి 'ఎస్.పద్మనాభన్' కొత్త చైర్మన్ బాధ్యతలను తీసుకుంటున్నట్లు కంపెనీ వెల్లడించింది. తమిళనాడులోని నామక్కల్‌లోని మోహనూర్‌లోని ఒక వ్యవసాయ కుటుంబంలో జన్మించిన ఎన్ చంద్రశేఖరన్, ప్రభుత్వ పాఠశాలలో ప్రాథమిక విద్యను పూర్తి చేసి, తర్వాత కోయంబత్తూరు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుంచి అప్లైడ్ సైన్సెస్‌లో బ్యాచిలర్ డిగ్రీని పొందారు. ఆ తర్వాత తిరుచిరాపల్లిలోని రీజినల్ ఇంజినీరింగ్ కళాశాలలో మాస్టర్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్స్ డిగ్రీని పూర్తిచేశారు. టాటాగ్రూప్‌తో ఆయన ప్రయాణం 1987లో టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్‌లో ఇంటర్న్‌గా చేరడంతో ప్రారంభమైంది. సెప్టెంబర్ 2007లో చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ స్థాయికి త్వరగా ఎదిగారు. అక్టోబరు 2009లో, కేవలం 46 సంవత్సరాల వయసులో టిసిఎస్ సిఇఒగా నియమితులయ్యారు.

# లాభాల్లో ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీ



**ముంబై, మే 29:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లలో సానుకూల సంకేతాల నడుమ ఉదయం లాభాల్లో ప్రారంభమైన సూచీలు కాసేపు లాభ నష్టాల మధ్య చలించాయి. ప్రధాన షేర్లలో కొనుగోళ్ల అండతో తిరిగి పుంజుకున్నా యి. దీంతో మార్కెట్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 320 పాయింట్లు లాభపడగా.. నిఫ్టీ 24,800 పైన ముగిసింది. సెన్సెక్స్ ఉదయం 81,591.03 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 81,312.32) లాభాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 81,106.98 81,816.89 పాయింట్ల మధ్య కదలాడింది. చివరికి 320 పాయింట్ల లాభంతో 81,633 వద్ద స్థిరపడింది. నిఫ్టీ ఇంట్రాడేలో 24,892.60 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరకు 81 పాయింట్ల లాభంతో 24,833.60 వద్ద ముగిసింది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకపు 85.50 వద్ద ముగిసింది. ఇండస్ ఇండ్ బ్యాంక్, సన్‌ఫార్మా, అదానీ పోర్ట్స్, ఎటర్నల్, టాటా స్టీల్, టెక్ మహీంద్రా, యాక్సిస్ బ్యాంక్, కోటక్ మహీంద్రా బ్యాంక్, టాటా మోటార్స్, ఇన్ఫోసిస్, ఎంఅండ్ఎం, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, మారుతీ సుజుకీ షేర్లు లాభపడ్డాయి. బజాజ్ ఫైనాన్స్, ఐటీసీ, బజాజ్ ఫిన్‌సర్వ్, ఏషియన్ పెయిం ట్స్, టీసీఎస్, ఎన్టీపీసీ షేర్లు నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 65.84 డాలర్ల వద్ద ట్రేడవగా, బంగారం ఔన్సు 3,282 డాలర్ల వద్ద కొనసాగింది.

# మైక్రోసాఫ్ట్, యోటా టైఅప్




**న్యూఢిల్లీ, మే 29:** భారత్‌లో కృత్రిమ మేధని మరింతగా వినియోగంలోకి తెచ్చే దిశగా మైక్రోసాఫ్ట్, యోటా డేటా సర్వీ సెస్ చేతులు కలిపాయి. ఈ ఒప్పందం ప్రకారం యోటా ఎఐ క్లౌడ్ ప్లాట్‌ఫాం అయిన శక్తి క్లౌడ్‌లో మైక్రోసాఫ్ట్ తమ అజూర్ ఎఐ సర్వీసు లను అందుబాటులోకి తెస్తుంది. దీంతో డెవలపర్లు, స్టార్టప్‌లు, కంపెనీలు, ప్రభుత్వ రంగ సంస్థలు, ఇండియాఎఐ మిషన్‌లో భాగమైన సంస్థలకు అధునాతన సేవలు అందుబాటులోకి వస్తాయి. దేశీయంగా కృత్రిమ మేధ సామర్థ్యాలను పెంపొం దించడం, నవకల్పనలను ప్రోత్స హించడం, మౌలిక సదుపాయాలను పటిష్ట పర్చడం ద్వారా ఇండియాఎఐ మిషన్ లక్ష్యాల సాధనకు కూడా మైక్రోసాఫ్ట్-యోటా భాగస్వామ్యం తోడ్పడనుంది. ఇండియాఎఐ మిషన్ అనేది దేశంలోని కృత్రిమ మేధ వ్యవస్థ ను బలోపేతం చేయడానికి భారత ప్రభుత్వం ప్రారంభించిన జాతీయ చొరవ. ఎఐ ఇన్నోవేషన్‌ను ప్రోత్స హిం చడం, స్వదేశీ ఎఐమోడళ్లను అభివృద్ధిచేయడం, పటిష్టమైన ఎఐ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను సృష్టించడం ఈ మిషన్ లక్ష్యం. దేశీయ ఎఐ మోడల్స్‌ను రూపొందించడానికి సంబంధించి 2025 మే నాటికి ఇండియాఎఐ మిషన్‌కు 500పైగా ప్రతిపాదనలు వచ్చాయి.

# ఐఫోన్ల ఎగుమతుల్లో భారత్ రికార్డ్

**ముంబై, మే 29:** ఐఫోన్ ఎగుమతుల్లో భారతదేశం చైనాను అధిగమించింది. ముఖ్యంగా అమెరికాలో భారతదేశంలో ఉత్పత్తి చేసిన ఐఫోన్ ప్రొడెక్ట్స్‌కు డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో కొన్ని నివేదికల్లో ఈ విషయం వెల్లడైంది. భారతదేశంలో ఐఫోన్ ప్రొడెక్ట్స్ ఎగుమతులు సంవత్సరానికి 76 శాతం వృద్ధిని సాధించాయి. ఈ అభివృద్ధికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చైనా ఉత్పత్తులపై విధించిన 30 శాతం పరస్పర సుంకం కారణమని నిపుణులు స్పష్టం చేస్తుంది. ట్రంప్ నిర్ణయంతో భారతదేశం నుంచి అమెరికన్ మార్కెట్‌కు ఐఫోన్ ఎగుమతులు భారీగా పెరిగాయి. భారతదేశం ఏప్రిల్‌లో దాదాపు 3 మిలియన్ ఐఫోన్‌లను (లేదా 30 లక్షల యూనిట్లు) అమెరికాకు ఎగుమతి చేసింది అయితే చైనా నుంచి ఈ షిప్‌మెంట్‌లు కేవలం 9,00,000 యూనిట్లు మాత్రమే ఉన్నాయి.



2020లో కోవిడ్ మహమ్మారి కారణంగా ఎక్స్‌పోర్ట్ చెయిన్‌లో ఏర్పడిన అంతరాయాల దృష్ట్యా ఆపిల్ చైనా బయటి దేశాల్లో తయారీ కార్యకలాపాలను స్థాపించాలని నిర్ణయం తీసుకుంది. ఈ అవకాశాన్ని అందిపుచ్చుకున్న భారత్ దేశంలో ఐఫోన్ ఉత్పత్తుల తయారీకు ప్రత్యేక సౌకర్యాలను ఏర్పాటు చేసింది. దీంతో చైనా తర్వాత ఐఫోన్ ఉత్పత్తికి దేశాన్ని రెండవ అతిపెద్ద కేంద్రంగా నిలిపింది. అలాగే ఏప్రిల్ 2 నుంచి అమెరికాలో చైనా నుంచి ఐఫోన్‌లపై అమలు చేసిన 30 శాతం సుంకం భారతదేశంతో పాటు ఇతర దేశాల నుండి దిగుమతులపై మరింత అనుకూలమైన 10 శాతం సుంకానికి భిన్నంగా ఉంటుందని నిపునులు చెబుతున్నారు. జూన్ త్రైమాసికం నుంచి భారతదేశంలో తయారైన ఐఫోన్‌లు యూఎస్ మార్కెట్లో అందుబాటులో ఉంటాయని ఆపిల్ సీఈఓ టిమ్ కుక్ ఇటీవల ధ్రువీకరించారు. అయితే ఆశాజనకమైన వృద్ధి ఉన్నప్పటికీ ప్రస్తుత పెరుగుదల స్వల్పకాలికం కావచ్చని పరిశోధన సంస్థలు హెచ్చరిస్తున్నాయి. యూఎస్ ఐఫోన్‌ల డిమాండ్ ప్రతి త్రైమాసికంలో 20 మిలియన్ యూనిట్ల వరకు ఉంది. కానీ భారతదేశం 2026 వరకు ఈ లక్ష్యాన్ని చేరుకోకపోవచ్చని చెబుతున్నారు. ఆపిల్ భారతదేశంలో దాని తయారీ సామర్థ్యాన్ని విస్తరించడానికి కృషి చేస్తుండగా ఉత్పత్తి ఎంత పెరగవచ్చనే దానిపై పలు పరిమితులు ఉండడం గమనార్హం.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.